

'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 141

SUNDAY Special

ఆదివారం 11-8-2024

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

హీరోయిన్‌గా పొందిన ప్రేమను హ్యూమన్‌గా తిరిగి ఇస్తున్నా..


రీల్‌పై హీరోయిన్... రియల్‌గానూ అంతే... ఆపన్న హస్తం అందించడానికి వెనకాడరామె. తెలుగులో స్టార్ హీరోయిన్‌గా దూసుకెళుతున్న ఈ మలయాళ బ్యూటీ 'సాక్షి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ...




10లో

మేల్ ఇన్‌ఫెర్టిలిటీ నాన్నా అనే పిలుపు దూరం?

ప్రస్తుత సమాజంలో సంతానలేమి సమస్య ఎక్కువగా ఉంది. ఇందుకు మహిళలతో పాటు పురుషులు కూడా కారణమయ్యే అవకాశాలూ ఎక్కువే. సంతానలేమికి కారణం పురుషుడా మహిళా అన్న విషయం పక్కనబెడితే... తొలి పరీక్షలు పురుషులు చేయించుకోవడమే మంచిది. దీనికి అనేక కారణాలు ఉంటాయి.



10లో



చీఫ్ జస్టిస్‌నూ సాగనంపారు

బంగ్లాదేశ్‌లో విద్యార్థి సంఘాల అల్టిమేటంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఒబైదుల్ హసన్ రాజీనామా చేశారు.

- వివరాలు 6లో



సెబీ చీఫ్‌కు భాగస్వామ్యం

అదానీ గ్రూప్ అవకతవకలతో సెబీ చైర్‌పర్సన్ మాధబి పురీ బోచ్‌కు, ఆమె భర్త ధవళ్ బోచ్‌కు సంబంధముందని హిండెన్‌బర్గ్ చెప్పింది.


- వివరాలు 6లో



విద్యుత్ విమానం వచ్చేస్తోంది..

ప్రపంచమంతటా విద్యుత్ వాహనాల హవా పెరిగిపోతోంది. అదే బాటలో త్వరలో పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ విమానం కూడా రానుంది.

- వివరాలు 6లో



ఆరుతో సరి...

పారిస్ ఒలింపిక్స్‌లో భారత పోరాటం ముగిసింది. ఈసారి భారత క్రీడాకారులు ఆరు పతకాలు సాధించారు.

- వివరాలు 11లో

న్యూస్‌రీల్

ఇంత సోమరితనమా?



'జలవిద్యుత్ కేంద్రాలకు మరమ్మతుల నిర్వహణలో ఎందుకంత కాలయాపన చేశారు? ఇంత సోమరిగా ఉంటే.. మిమ్మల్ని కొనసాగించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

- వివరాలు 2లో ▶

'న్యూయార్క్ సెంట్రల్ పార్క్' హైదరాబాద్‌లో...



భాగ్యనగరంలో 'రాజీవ్ పార్క్' ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. పట్టణ ఉద్యానవనంగా పిలిచే న్యూయార్క్ సెంట్రల్ పార్క్ తరహాలో రాజీవ్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ఆయన సంకల్పించారు. దీంతో అనువైన ప్రాంతం, స్థల సమీకరణ కోసం అధికారులు కసరత్తు మొదలుపెట్టారు.

- వివరాలు 14లో ▶

బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం ప్రసక్తే లేదు



'బీఆర్‌ఎస్‌తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్. బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం అనే ప్రసక్తే లేదు' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. 'బీఆర్‌ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ. ఎమ్మెల్సీ కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం?' అని అన్నారు.

- వివరాలు 2లో ▶

'గోల్డెన్ అవర్'ను మరవద్దు



సైబర్ నేరం జరిగిన తర్వాత వెనువెంటనే పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం వల్ల బాధితులు పోగొట్టుకున్న సొమ్ము సైబర్ నేరగాళ్లకు చేరకుండా కాపాడవచ్చని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు చెబుతున్నారు.

- వివరాలు 14లో ▶

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venkob CHICKEN

సూచించిన నేటి గ్రుడ్డు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹ 56	ఫారం దగ్గర లైవ్ బర్డ్	80	డ్రెస్డ్ స్కిన్‌తో	148
	రిటైల్ లైవ్ బర్డ్	102	స్కిన్‌లెస్	168

ఇదండీ జగత్



లేక్‌లు లేఔట్లపాలు

ఉండాల్సిన చెరువులు **1,728**

ఇప్పుడు మిగిలినవి **700** లోపే..

గత 45 ఏళ్లలో నామరూపాలు లేకుండా పోయినవి **1,000** పైనే..



గ్రేటర్ చెరువులపై ఎన్‌ఆర్‌ఎస్‌సీ తేల్చిన పచ్చి నిజం





ఆక్రమణలతో కుచించుకుపోయిన సరూర్‌నగర్ చెరువు

మిగిలిన చెరువుల్లోనూ సగం దాకా కబ్జాలు, ఆక్రమణలే..

చాలా చోట్ల భారీ నిర్మాణాలు, గోదాములు.. కొత్తగా వెలుస్తున్న కాలనీలు

ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల కక్కుర్తితో కొనసాగుతున్న ఆక్రమణలు

చెరువుల భూముల్లో నిర్మాణాలపై కఠిన చర్యలు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

సాక్షి, హైదరాబాద్: ఒకనాడు నిండుగా చెరువులతో, వాటి పక్కన తోటలతో కళకళలాడిన నగరం హైదరాబాద్.. కానీ నాటి చెరువులు కుంటలు అయిపోతే.. కుంటలన్నీ బస్తీలుగా మారిపోయాయి. చెరువు కనిపిస్తే చెరపట్టడమే లక్ష్యంగా చెలరేగిపోయిన కబ్జాదారులతో ఎక్కడికక్కడ భారీ నిర్మాణాలు వెలిశాయి. దశాబ్దాలుగా ఈ తతంగం జరుగుతున్నా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల కమీషన్ల కక్కుర్తితో.. వందల కొద్దీ చెరువులు నామరూపాలు

మిగతా 2వ పేజీలో ▶

అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు

విధివిధానాల ప్రతిపాదనలపై చర్చించిన ఉత్తమ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం



సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ్. చిత్రంలో పొంగులేటి, రాజనర్సింహ

గ్రామాల్లో రూ. లక్షన్నర వార్షికాదాయం లేదా మాగాణి 3.5 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు

పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల వార్షికాదాయ పరిమితి విధించాలని ప్రతిపాదన

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వార్షికాదాయం ఆధారంగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. గ్రామాల్లో నివసించే కుటుంబాలకు వార్షికాదాయం రూ. లక్షన్నర లేదా మాగాణి (తరి) 3.5 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలలోపు ఉన్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రతిపాదనలు వచ్చినట్లు కొత్త రేషన్ కార్డుల జారీపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం స్పష్టం చేసింది. పట్టణ ప్రాంతాల్లో భూమితో సంబంధం లేకుండా వార్షికాదాయ పరిమితి రూ. 2 లక్షలుగా ప్రతిపాదించినట్లు తెలిపింది. శనివారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పౌర సరఫరాల కార్యదర్శి డి.ఎస్. చౌహాన్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

సక్సేనా కమిటీ సిఫార్సులు పరిగణనలోకి తీసుకుంటాం: ఉత్తమ్

సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల మంజూరులో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారెవరూ అవకాశం కోల్పోకుండా ఉండేలా లోతైన అధ్యయనం జరుపుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా అధికార, ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులందరి నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీ విషయంలో సలహాలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. తక్షణమే

మిగతా 5వ పేజీలో ▶

స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

తెలంగాణలో బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం

ప్రభుత్వ భాగస్వామ్యంతో శాటిలైట్ సెంటర్ ఏర్పాటు పరిశీలన

స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ బృందం భేటీ

హైదరాబాద్‌లో జోయిటిస్ కేపబిలిటీ సెంటర్ విస్తరణ



కాలిఫోర్నియాలో స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ ప్రతినిధులతో భేటీ అయిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వంతో కలసి పనిచేసేందుకు అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. బయోడిజైన్ రంగంలో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్‌ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగం సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా స్టాన్‌ఫోర్డ్ ఆధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను తెలంగాణలో విద్య, ఆరోగ్య రక్షణ విభాగాలకు అనుసంధానం చేయాలనే ఆలోచనను వర్సిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ పంచుకున్నారు.

కొత్త యూనివర్సిటీల్లో భాగస్వామ్యం

తెలంగాణలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని స్టాన్‌ఫోర్డ్ వర్సిటీని రాష్ట్ర బృందం ఆహ్వానించింది. అధునాతన పరిజ్ఞానం మార్పిడి, ఉమ్మడి పరిశోధనలపైనా చర్చించింది. ఈ సందర్భంగా స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ తెలంగాణతో కలిసి పనిచేస్తుందని బయోడిజైన్ విభాగం అధిపతులు అనురాగ్ మైరాల్, జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ సీఎం బృందానికి లేఖ ఇచ్చారు. వైద్య, విద్య పరికరాలు, కొత్త ఆవిష్కరణలకు

మిగతా 3వ పేజీలో ▶

ఐఐటీ హైదరాబాద్‌లో డ్రైవర్‌లెస్ టెక్నాలజీ రెడీ

'అటానమస్' సాంకేతికతను వాడుకోవాలంటూ స్టార్టప్ కంపెనీలకు ఆహ్వానం

నోటిఫికేషన్ జారీ చేసిన పరిశోధన విభాగం టిహాన్

ఇప్పటికే ఐఐటీ ప్రాంగణంలో డ్రైవర్ లెస్ వాహనాల వినియోగం

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: డ్రైవర్ అవసరం లేకుండా వాటంతట అవే వాహనాలు నడిచే సాంకేతికతను ఐఐటీ హైదరాబాద్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసింది. ఈ డ్రైవర్ లెస్ (అటానమస్ నావిగేషన్ డేటా అక్విజిషన్ సిస్టం) టెక్నాలజీని వినియోగించుకునేందుకు స్టార్టప్ కంపెనీలు ముందుకు రావాలంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఐఐటీలోని ప్రత్యేక పరిశోధన విభాగం 'టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్ నావిగేషన్ (టిహాన్)' ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసింది. ఇప్పటికే ఈ సాంకేతికతతో కూడిన డ్రైవర్ లెస్ వాహనాలను ఐఐటీహెచ్‌లో వినియోగిస్తున్నారు. ఈ వాహనాలు ప్రధాన గేటు నుంచి వర్సిటీలోని అన్నిచోట్లకు విద్యార్థులు, అధ్యాపకులను చేరవేస్తున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో టెస్లా వంటి డ్రైవర్ లెస్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ పౌరులు కూడా వాటిని వినియోగిస్తున్నారు. అయితే అక్కడి రోడ్లు, ప్రత్యేక ఫుట్‌పాత్‌లు, ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ నిబంధనలు, ఇతర అంశాలకు మన దేశానికి బాగా తేడా ఉంటుంది. ఈ క్రమంలో మన దేశంలో రోడ్లు, ట్రాఫిక్ వ్యవస్థ, పాదచారులకు అనుగుణంగా 'అటానమస్' వాహనాల సాంకేతికతను టిహాన్ అభివృద్ధి చేసింది. ఇందుకోసం ఆధునిక రాడార్లు, త్రీడీ టెక్నాలజీ, అల్గారిథమ్‌లను వినియోగించింది. వర్సిటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, మెకానికల్, ఏరోస్పేస్, సివిల్, మేథమెటిక్స్, డిజైన్స్ వంటి వివిధ విభాగాల పరిశోధక విద్యార్థులు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్నారు.

ఐఐటీహెచ్ ప్రాంగణంలో డ్రైవర్‌లెస్ వాహనంలో ప్రయాణిస్తున్న దృశ్యం ▼



వేతనాలు లేక పదోన్నతులు రాక

- అవస్థలు పడుతున్న వీఆర్వోలు
- ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేసి రెండేళ్లు
- జీతాల్లేవు.. పదోన్నతుల్లేవ్.. పీఎఫ్ వచ్చిందో లేదో తెలియదు
- కొత్త ప్రభుత్వం కొలువుదీరినా అదే పరిస్థితి

3లో

కన్ఫర్మ్ కాని టికెట్‌తో రైలెక్కితే దించేస్తారు

- రిజర్వేషన్ టికెట్ నిబంధనల అమలుపై రైల్వే బోర్డు కీలక ఆదేశాలు
- వెయిట్ లిస్టెడ్ టికెట్‌తో 'పెనాల్టీ' చెల్లించి ప్రయాణించే పద్ధతి ఇక బంద్
- అలా దొరికితే.. పెనాల్టీ వసూలు చేసి రైలు దించేలా నిబంధనలు కఠినతరం

2లో



వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో అధికారులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ. చిత్రంలో కేంద్ర మంత్రి సురేశ్ గోపి

6లో

అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం

భీకర వరదలతో అతలాకుతలమైన కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం పర్యటించారు. వరదల ధాటికి కొట్టుకుపోయిన గ్రామాలు, దెబ్బతిన్న వంతెనలు, ధ్వంసమైన రహదారులు, శిథిలమైన ఇళ్లను పరిశీలించారు. సహాయక శిబిరంలో బాధితులతో స్వయంగా మాట్లాడారు. వరదల్లో ఆప్తులను కోల్పోయిన కుటుంబాల ఆవేదన విని చలించిపోయారు. అధైర్యపడొద్దని భరోసా కల్పించారు.



శనివారం గాజా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో తమ బంధువును కోల్పోయి విలపిస్తున్న పాలస్తీనియన్

6లో

గాజా స్కూల్‌పై ఇజ్రాయెల్ దాడి 100 మందికి పైగా మృతి

గాజా నగరంపై ఇజ్రాయెల్ ఆర్మీ మరోసారి విరుచుకుపడింది. పాలస్తీనా శరణార్థులు తలదాచుకుంటున్న అల్-తబీన్ స్కూల్‌పై శనివారం ఉదయం జరిగిన క్షిపణి దాడిలో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా డజన్ల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. హమాస్‌తో ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంలో జరిగిన అత్యంత భీకర దాడుల్లో ఇదొకటని గాజా ఆరోగ్య శాఖ పేర్కొంది.

కన్ఫర్మ్ కాని టికెట్‌తో రైలెక్కితే దించేస్తారు

రిజర్వేషన్ టికెట్ నిబంధనల అమలుపై రైల్వే బోర్డు కీలక ఆదేశాలు



- వెయిటింగ్ లిస్ట్ టికెట్‌తో 'పెనాల్టీ' చెల్లించి ప్రయాణించే పద్ధతి ఇక బంద్
- అలా దొరికితే.. పెనాల్టీ వసూలు చేసి రైలు దించేలా నిబంధనలు కఠినతరం
- జనరల్ క్లాస్ రుసుము వసూలు చేసి వాటిల్లోకి తరలింపు
- వాటిల్లో ఖాళీలు లేకుంటే రైలు దిగిపోవాల్సిందే

సాక్షి, హైదరాబాద్: కన్ఫర్మ్ కాని వెయిటింగ్ జాబితాలో ఉన్న రైలు టికెట్‌తో రిజర్వ్‌డ్ కోచ్‌లలో ప్రయాణిస్తే టీసీలు ఇక రైలు నుంచి దింపేస్తారు. వారు జనరల్ క్లాస్ టికెట్ ధర చెల్లించి అప్పటికప్పుడు ఆ కోచ్‌లోకి మారాల్సి ఉంటుంది. లేని పక్షంలో రైలు దిగిపోవాల్సిందే. ఈమేరకు రైల్వే బోర్డు నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటివరకు.. రిజర్వేషన్ క్లాస్‌కు సంబంధించిన వెయిటింగ్ లిస్ట్ టికెట్‌తో అదే క్లాసులో పెనాల్టీ చెల్లించి ప్రయాణించేందుకు కొనసాగుతున్న 'అనధికార' వెసులుబాటుకు అవకాశం లేకుండా రైల్వే బోర్డు ఈ నిర్ణయాన్ని తీసుకుంది.

ఇక ఆ టికెట్‌తో వెళ్లడం కుదరదు..

రిజర్వ్‌డ్ కోచ్‌లలో ప్రయాణం చేసేందుకు ఆన్‌లైన్‌లో టికెట్ కొన్నప్పుడు.. కన్ఫర్మ్ అయితే సంబంధిత కోచ్‌లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించొచ్చు. కానీ, ప్రయాణ సమయం నాటికి కన్ఫర్మ్ కాని పక్షంలో ఆ టికెట్ రద్దయి, టికెట్ రుసుము మొత్తం సంబంధీకుల బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. టికెట్ రద్దయినందున, ఆ టికెట్ ప్రయాణానికి వీలుండదు. కానీ, రైల్వే స్టేషన్లలోని టికెట్ కౌంటర్‌లో కొనుగోలు చేసిన రిజర్వ్‌డ్ క్లాస్ టికెట్ కన్ఫర్మ్ కాని పక్షంలో ఆ టికెట్ రుసుము కోసం మళ్లీ స్టేషన్‌లోని కౌంటర్‌కు వెళ్లి రద్దు ఫామ్ పూరించి టికెట్‌తో కలిపి అందజేస్తే గానీ ఆ డబ్బులు తిరిగి చెల్లిస్తారు. కానీ, చాలామంది ఆ కన్ఫర్మ్ కాని టికెట్‌ను రద్దు చేసుకోకుండా, సంబంధిత కోచ్‌లో ప్రయాణిస్తారు. టీసీ వచ్చినప్పుడు ఫైన్ చెల్లించటం లేదా, ఎంతో కొంత ముట్టచెప్పటం ద్వారానో ప్రయాణాన్ని కొనసాగిస్తారు. ఇద్దరు ముగ్గురు కలిసి ప్రయాణిస్తున్నప్పుడు, కొన్ని టికెట్లు కన్ఫర్మ్ అయి, కొన్ని వెయిటింగ్ జాబితాలోనే ఉండిపోతే, అలాగే సర్దుకుని వెళ్తుంటారు. కానీ, ఇక నుంచి అలాంటి అవకాశం లేకుండా రైల్వే బోర్డు కఠినతరం చేసింది.

అలా పట్టుబడితే పెనాల్టీనే

టికెట్ కన్ఫర్మ్ కాని పక్షంలో దాన్ని రద్దు చేసుకోవాల్సిందే. ఒక వేళ ఆ టికెట్‌తో రిజర్వ్‌డ్ కోచ్‌లో ప్రయాణిస్తూ పట్టుబడితే, వారి నుంచి రూ.250 నుంచి రూ.440 వరకు పెనాల్టీ వసూలు చేసి, వారిని తదుపరి స్టేషన్‌లో దింపి, జనరల్ క్లాస్ టికెట్ రుసుము తీసుకుని అందులోకి మార్పిస్తారు. జనరల్ క్లాస్‌లో అవకాశం లేనప్పుడు స్టేషన్‌లో దించేస్తారు. ఈమేరకు జోన్లకు రైల్వేబోర్డు నుంచి ఆదేశాలు వెలువడ్డాయి.

కన్ఫర్మ్ కాని టికెట్‌తో ప్రయాణించటం నిబంధనలకు విరుద్ధం. అయినా కూడా వాటితో రిజర్వ్‌డ్ కోచ్‌లలో.. టీసీల సహకారంతో ప్రయాణించే పద్ధతి అనధికారికంగా అమలులో ఉంది. ఇలా క్రమంగా రిజర్వ్‌డ్ కోచ్‌లలో ఇలాంటి వారి సంఖ్య పెరుగుతూండటంతో.. రిజర్వేషన్ టికెట్‌తో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. కొంతమంది వారిని దబాయించి మరీ సీటులో జాగా కల్పించుకుని ప్రయాణిస్తున్నారు. మరికొందరు సీట్లలో ఏదో ఓ వైపు కూర్చుని వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

వేలల్లో ఫిర్యాదులు.. అలా చేస్తే టీసీలపైనా చర్యలు

ఇలాంటి వాటిపై ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు రైల్వే బోర్డుకు 8 వేల వరకు ఫిర్యాదులందినట్టు తెలిసింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన రైల్వే బోర్డు, నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని, రిజర్వ్‌డ్ కన్ఫర్మ్ టికెట్ లేని వారు ఎట్టి పరిస్థితిలో రిజర్వ్‌డ్ కోచ్‌లలో ప్రయాణించకుండా చూడాలని, ఒకవేళ టీసీలు వారికి వీలు కల్పించినట్టు తేలితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరికలు జారీ అయ్యాయి. కాగా, కన్ఫర్మ్ కాని టికెట్ ఉన్న వారిని జనరల్ కోచ్‌లకు తరలిస్తే, వాటిపై మరింత భారం పెరుగుతుందనీ,. ఈ నేపథ్యంలో రైళ్లలో జనరల్ కోచ్‌ల సంఖ్య పెంచాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది.


క్లుప్తంగా...

సుంకిశాలను చిన్నదిగా చూపే ప్రయత్నం: కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: కోట్లాది రూపాయల నష్టం జరిగిన తర్వాత కూడా సుంకిశాల పంప్ హౌస్ ప్రమాదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు 'ఎక్స్'లో పేర్కొన్నారు. లోపభూయిష్టంగా పనులు చేసిన కాంట్రాక్టింగ్ ఏజెన్సీని బ్లాక్ లిస్ట్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరు, ఎందుకు ఆపుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.75 కోట్ల నష్టం జరిగినా మొత్తం ప్రమాదాన్ని తక్కువగా చూపే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని, దీనికి బాధ్యులు ఎవరో తెలపాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కేటీఆర్ డిమాండ్ చేశారు.

'తెలంగాణలో టీడీపీని అధికారంలోకి తెద్దాం'



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయనున్నట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు శనివారం వచ్చిన ఆయన తెలంగాణ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సభ్యత్వాల నమోదుపై చర్చించారు. నాలుగు దశాబ్దాల్లో పార్టీ ఎత్తుపల్లాలు, విజయాలను ప్రస్తావించిన ఆయన అన్నింటినీ తట్టుకొని నిలబడ్డామని గుర్తు చేశారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు త్వరలోనే పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడిని నియమించనున్నట్లు చెప్పారు. కాగా ఈ సమావేశంలోనే టీటీడీపీ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు ఎం.అరవింద్ కుమార్ గౌడ్‌ను నియమిస్తారని ప్రచారం జరిగినా, మళ్లీ వాయిదా వేయడం గమనార్హం. గత ఎన్నికల ముందు ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో అప్పటి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బీఆర్ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే.

'భారీ పరిశ్రమలకు మోదీ పది పైసలైనా ఇచ్చారా?'

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని భారీ పరిశ్రమలకు ప్రధాని నరేంద్రమోదీ పది పైసలైనా ఇచ్చారా? అని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ప్రశ్నించారు. శనివారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్సీలు శ్రీనివాస్, దిండిగాల రాజేందర్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్కరూపాయి కూడా తీసుకురాలేదని ధ్వజమెత్తారు. పదేళ్లుగా బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్నా.. రాష్ట్రానికి అరకొర నిధులే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విభజన చట్టంలో ఉన్న హామీలు నెరవేర్చేందుకు కృషి చేయాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు.

పాలన గాలికొదిలేశారు

బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ హరీశ్‌బాబు



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం గ్రామ పరిపాలన గాలికొదిలేసి, ఆకాశంలో మేడలు కడుతోందని బీజేపీ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు మండిపడ్డారు. రాష్ట్ర మంత్రులు సంపాదించుకోవడంలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసిందన్నారు. గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయించక, అభివృద్ధి జరగక వాటిని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 9 నెలల్లో మంత్రి సీతక్క గ్రామాలకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు మాత్రమే ముఖ్యమంత్రి కాదు, మొత్తం రాష్ట్రానికి అని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆదివాసీల గ్రామాలకు నేటికీ రహదారులు లేవని విమర్శించారు.



గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని ఫాక్స్ సాగర్ చెరువు ఇది. 2000లో 472 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు.. ఇప్పుడు 350 ఎకరాల వరకే మిగిలింది. మిగతా 120 ఎకరాలకుపైగా ఆక్రమణల పాలైంది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో రసాయన గోదాములు, భారీ నిర్మాణాలు, కాలనీలు వెలిశాయి.

లేక్‌లు లేఔట్లపాలు

▶ మొదటి పేజీ తరువాయి

లేకుండా పోయాయి. పెద్ద పెద్ద కాలనీలను చూపించి.. ఒకప్పుడు ఇక్కడ పెద్ద చెరువు ఉండేదని చెప్పుకునే రోజులు వచ్చాయి. గత 45 ఏళ్లలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 61శాతం (వెయ్యికి పైనే) చెరువులు మాయమైపోయినట్టు 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ)' తేల్చింది. దీనికి సంబంధించి ఇటీవల 'హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (హైడ్రా)'కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల పరిధిలో ఉన్న నిర్మాణాల తొలగింపుపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు.

అనేక ప్రాంతాలకు అవే గుర్తింపు

హైదరాబాద్ నగరంలోని అనేక ప్రాంతాల పేర్లలో బాగ్, తలాబ్, కుంట, కట్ట వంటి పదాలు ఉంటాయి. అవన్నీ నగరంలో చెరువులు, కుంటలు, తోటలు ఉన్న ప్రాంతాలే. దానికితోడు పెద్ద పెద్ద చెరువులూ ఎన్నో ఉండేవి. రియల్‌ఎస్టేట్ బూమ్‌తో కబ్జాలు, ఆక్రమణలతో పరిస్థితులు మారిపోయాయి. చెరువుల శిఖం భూములతోపాటు తూములు, అలుగులు, నాలాలపై అడ్డగోలుగా నిర్మాణాలు వచ్చి చేరాయి. ఈ క్రమంలో 1979, 2024 మధ్య హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో చెరువుల పరిస్థితిపై అధ్యయనం చేసిన ఎన్ఆర్ఎస్‌సీ.. పెద్ద సంఖ్యలో చెరువులు మాయమైనట్టు తేల్చింది. బుధవారం ఎన్ఆర్ఎస్‌సీలో జరిగిన సమావేశంలో ఈ వివరాలను వెల్లడించింది. ఉదాహరణకు శాతం చెరువు విస్తీర్ణం గతంలో 70 ఎకరాలుకాగా.. ఇప్పుడు మిగిలింది పదెకరాలే. ఎల్బీనగర్ కప్రాయి చెరువు 71 ఎకరాలకుగాను 18 ఎకరాలే మిగిలింది.

హెచ్ఎండీఏ యంత్రాంగం నిర్లక్ష్యంతో..

ఇటీవలి వరకు గ్రేటర్‌లో చెరువుల బాధ్యతలను హైదరాబాద్ మహా నగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పర్యవేక్షించింది. దీని పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని 1,728 చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల పూర్తి నీటి మట్టం (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ హద్దులను నిర్ధారించడంలో దశాబ్దాలుగా నిర్లక్ష్యం చూపారు. కేవలం 200 చెరువుల హద్దులను మాత్రమే నోటిఫై చేశారు. ఈ కారణంగానే కబ్జాల పర్వం యథేచ్ఛగా కొనసాగింది. 472 ఎకరాల విస్తీర్ణంలో ఉండే ఫాక్స్‌సాగర్‌లో.. ఇప్పటివరకు 120 ఎకరాలు ఆక్రమణల పాలయ్యాయి. ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే రసాయన గోదాములు, భారీ నిర్మాణాలు వెలిశాయి. 2003లో అప్పటి ప్రభుత్వం చెరువు భూముల్లోనే 11 ఎకరాల్లో పేదలకు పట్టాలివ్వడం గమనార్హం. ఇక మూసాపేట మైసమ్మ చెరువు భూముల్లో ఏకంగా ఆకాశ హర్మ్యాలే వెలిశాయి. శేరిలింగంపల్లిలోని దేవునికుంట, సున్నం చెరువు, మంగలి కుంటలు దాదాపు కనుమరుగయ్యాయి. ఒకప్పుడు గోల్కొండ రాజులకు మంచినీరు అందించిన దుర్గం చెరువు చిక్కిపోయింది. దీని 125 ఎకరాల విస్తీర్ణంలో 25 ఎకరాల మేర గార్డెన్స్ వెలిశాయి.

నేతలు, రియల్టర్లు, అధికారులు కుమ్మక్కై

చెరువులు, కుంటలు కబ్జా చేసి నిర్మించిన, నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు, లేఔట్ల వెనుక రాజకీయ నాయకులు, రియల్టర్లు ఉంటున్నారు. కొందరు రాజకీయ నాయకులు బినామీ పేర్లతో చెరువుల్లో వెంచర్లు, లేఔట్లు వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దానికి కొందరు అధికారుల కక్కుర్తి తోడుకావడంతో అక్రమాలు విచ్చలవిడిగా కొనసాగాయి. కొన్ని సందర్భాల్లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి, హడావుడి చేయడం పరిపాటిగా మారిపోయింది. వాటిని పూర్తిగా కూల్చివేయడానికి బదులు నిర్మాణాల పైకప్పు, గోడలకు పెద్ద పెద్ద రంధ్రాలు చేసి వదిలేస్తూ వచ్చారు. నేతలు, రియల్టర్లు తమ పలుకుబడి వినియోగించి తర్వాతి చర్యలు లేకుండా చూసుకుంటున్నారు. భవనాలకు పెట్టిన రంధ్రాలను పూడ్చేసి తమ దందా కొనసాగించేస్తున్నారు. తాజాగా ఎన్ఆర్ఎస్‌సీ ప్రజెంటేషన్ నేపథ్యంలో 'హైడ్రా' డైరెక్టర్ ఏవీ రంగనాథ్ వేగంగా స్పందించారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలను పూర్తిగా కూల్చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో నిర్మాణంలో ఉన్నవాటిని కూల్చాలని, తర్వాత పాత నిర్మాణాలపై ఫోకస్ చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో.. ఎనిమిది భవనాలను (ఐదు అంతస్తులు, అంతకంటే ఎక్కువ ఎత్తయినవి) అధికారులు కూల్చేశారు. రెండు లేఔట్లను ధ్వంసం చేశారు.

స్థిరాస్తి కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోండి



చెరువులకు సంబంధించిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఆ భవనాలను కూల్చేయడంతోపాటు వారికి సహకరించిన ప్రభుత్వ అధికారులపైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. శనివారం రెండు ప్రాంతాల్లో నిర్మాణాలను కూల్చివేసి 15 ఎకరాలు స్వాధీనం చేసుకున్నాం. చెరువుల పరిసరాల్లో ఇళ్లు, ప్లాట్లు వంటి స్థిరాస్తులు కొనుగోలు చేసే ముందు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సి వచ్చినా హైడ్రా కార్యాలయాన్ని సంప్రదించాలి. అక్రమ నిర్మాణాలు, కబ్జాలపై సమాచారం ఇవ్వాలి.

- ఏవీ రంగనాథ్, హైడ్రా కమిషనర్

'గ్రేటర్'లోని కొన్ని చెరువుల పరిస్థితి ఇదీ..

ప్రాంతం/చెరువు	మొత్తం విస్తీర్ణం	కబ్జా అయినది
మీర్‌పేట మంత్రాల చెరువు	59.30 ఎకరాలు	33 ఎకరాలు (సుమారు)
బడంగ్‌పేట కుర్లోనికుంట	14.15 ఎకరాలు	10 ఎకరాలు
బాలాపూర్ గుర్రం చెరువు	39 ఎకరాలు	24 ఎకరాలు
బాలాపూర్ పెద్ద చెరువు	16.16 ఎకరాలు	15 ఎకరాలు
బాలాపూర్ బుర్హాన్‌ఖాన్ చెరువు	70 ఎకరాలు	50 ఎకరాలు
బాలాపూర్ ఎర్రకుంట	40.9 ఎకరాలు	32 ఎకరాలు
జిల్లెలగూడ సంజ చెరువు	30 ఎకరాలు	18 ఎకరాలు
మీర్‌పేట పెద్ద చెరువు	70 ఎకరాలు	42 ఎకరాలు (సుమారు)
మీర్‌పేట తాళ్ల చెరువు	35 ఎకరాలు	35 ఎకరాలు
జల్‌పల్లి చెరువు	267 ఎకరాలు	100 ఎకరాలు
ఉప్పల్ నల్ల చెరువు	110 ఎకరాలు	48 ఎకరాలకుపైగా
రామంతాపూర్ పెద్ద చెరువు	26 ఎకరాలు	10 ఎకరాలు
రామంతాపూర్ చిన్న చెరువు	19.9 ఎకరాలు	8.9 ఎకరాలు
నాచారం హెచ్ఎంటీ నగర్ చెరువు	108 ఎకరాలు	27 ఎకరాలు
నాచారం పటేల్ కుంట చెరువు	24.7 ఎకరాలు	5.7 ఎకరాలు
కాప్రా చెరువు	112 ఎకరాలు	42 ఎకరాలు

హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో చెరువుల లెక్క ఇదీ..

హైదరాబాద్	28
రంగారెడ్డి	1,078
మేడ్చల్	622

సుంకిశాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలి

'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలడంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాల్సి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. వాల్ ధ్వంసం కావడానికి కారణమేంటో తెలియాలన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' పిలుపు మేరకు శనివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో తన తల్లిపేరుతో మొక్కను నాటారు. అనంతరం కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అమ్మ గౌరవానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కను నాటాలని ప్రముఖులకు, సెలబ్రిటీలకు, పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ విలీనంపై చర్చలు జరగలేదు

బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై అటు కేంద్ర ఇటు రాష్ట్ర స్థాయిలోనూ చర్చలు జరగలేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం వార్తలను మీడియాలోనే చూశానన్నారు.

దానిపై ఏ నిర్ణయమూ తీసుకోలేదు

ఎస్సీ, ఎస్టీల క్రీమీలేయర్‌పై కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు. దీనిపై ఆలోచించాలని మాత్రమే సుప్రీంకోర్టు చెప్పిందని, ఆదేశాలు ఇవ్వలేదని గుర్తుచేశారు. ఈ విషయంలో ఇప్పుడు కొనసాగుతున్న పద్ధతే కొనసాగుతుందన్నారు.



ఢిల్లీలోని తన నివాసంలో తల్లి పేరు మీద మొక్కను నాటి నీళ్లు పోస్తున్న కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లపై సమాచారం ఇవ్వలేదు

తెలంగాణలోని గత ప్రభుత్వం కేంద్రం ఇళ్లు ఇచ్చినా తీసుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తున్నా సమాచారం ఇవ్వలేదని కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలే రాలేదని అధికారుల ద్వారా తనకు తెలిసిందన్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లానన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల తర్వాత ఏర్పడేది బీజేపీ ప్రభుత్వమే అని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం–మల్కాన్‌గిరి నూతన రైల్వేలైన్‌కు ఆమోదం తెలపడం పట్ల ప్రధానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సుంకిశాల ఘటనపై న్యాయవిచారణ జరపాలి

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

సాక్షి, హైదరాబాద్: సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన జరిగినా గోప్యంగా ఉంచిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రమాదం ఈ నెల 2న జరిగినపుడు అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నా దానిని ప్రభుత్వం అప్పుడే ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు. ఈ ఘటన జరిగినట్లు ప్రభుత్వానికి సమాచారం ఉందా లేదా అని నిలదీశారు.

ఇంత సోమరితనమా?

ఇలా అయితే మిమ్మల్ని కొనసాగించాల్సిన అవసరం లేదు

- జెన్‌కో డైరెక్టర్లు, సీఈలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం
- జలవిద్యుత్ కేంద్రాలకు మరమ్మతుల్లో జాప్యంపై తీవ్ర అసంతృప్తి
- రాష్ట్రంలో జలవిద్యుత్ కేంద్రాలపై భట్టి సమీక్ష.. 'సాక్షి' కథనంపై స్పందన



సాక్షి, హైదరాబాద్: 'జలవిద్యుత్ కేంద్రాలకు మరమ్మతుల నిర్వహణలో ఎందుకంత కాలయాపన చేశారు? ఇంత సోమరిగా ఉంటే.. మిమ్మల్ని కొనసాగించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు' అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి పరీవాహకంలోని జలాశయాలకు ఉధృతంగా వరదలు కొనసాగుతున్నా, జలవిద్యుత్ కేంద్రాల్లో పూర్తి సామర్థ్యం మేరకు విద్యుదుత్పత్తి చేసుకోలేకపోతున్నామని మండిపడ్డారు. జలవిద్యుత్ కేంద్రాలకు సత్వరం మరమ్మతులు నిర్వహించి, వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని ఆదేశించారు. 'జలకళ ఉన్నా హై'డల్'' అనే శీర్షికతో ఈ నెల 7న సాక్షిలో ప్రచురించిన కథనంపై స్పందిస్తూ శనివారం ఆయన ప్రజాభవన్‌లో జెన్‌కో డైరెక్టర్లు, సీఈలతో సమీక్ష నిర్వహించారు. ఎగువ జూరాల, దిగువ జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ తదితర జలవిద్యుత్ కేంద్రాలకు మరమ్మతులు నిర్వహించకపోవడంతో.. వరదల సమయంలో పూర్తి స్థాపిత సామర్థ్యం మేరకు విద్యుదుత్పత్తి చేసుకొనే అవకాశం చేజారిపోయిందనే అంశాన్ని ఈ కథనం ఎత్తిచూపింది.

మనసుపెట్టి పనిచేయండి..

ఈ నేపథ్యంలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని సమీక్షలో ప్రస్తావిస్తూ.. జెన్‌కో ఉన్నతాధికారుల పనితీరుపై ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలని, నిర్లక్ష్యానికి, అలసత్వానికి తావు ఉండరాదని హెచ్చరించారు. శ్రీశైలం, జూరాల తదితర జలవిద్యుత్ కేంద్రాలకు మరమ్మతుల విషయంలో గతంలో సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో, వరదలు వస్తున్నా పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి చేసుకోలేక పోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో ఇలాంటి జాప్యం పునరావృతం కారాదని ఆదేశించారు. విద్యుదుత్పత్తి కేంద్రాల పనితీరు, ఉత్పాదకతపై వారానికోసారి తనకు నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. విద్యుత్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఏర్పడినా తక్షణమే ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు. విద్యుత్ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే చీఫ్ ఇంజనీర్ల నుంచి రాతపూర్వకంగా వివరణ తీసుకుని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

'విద్యుత్' అంటే నిరంతరం పనిచేయాల్సిన శాఖ..

విద్యుత్ శాఖలో ఉద్యోగమంటే నిరంతరం పనిచేయాల్సిన అత్యవసర శాఖలో విధులు నిర్వర్తిస్తున్నామనే అంశాన్ని అన్ని స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు గుర్తు పెట్టుకోవాలని భట్టి అన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కనీసం 17 రోజుల విద్యుదుత్పత్తికి సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంధన శాఖ ఇన్‌చార్జి ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు, జెన్‌కో డైరెక్టర్లు అజయ్, వెంకటరాజం, లక్ష్మయ్య తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సీఎంను కలుస్తా


చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని లోక్‌సభలో బీజేపీ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. లక్ష కోట్లతో మూసీ ప్రాజెక్టు కట్టడం కంటే ముందు ఎస్టీపీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని సూచించారు. జంట జలాశయాలకు సంబంధించి ఇప్పుడు 111 జీవో అమలులో ఉందా? లేక 69 జీవో అమలు చేస్తున్నారో తెలియడం లేదన్నారు. శనివారం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సీఎంను కలిసిన సందర్భంగా 111 జీవోపై నివేదిక ఇస్తానని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పేరు ప్రస్తావించలేదన్న విపక్షాల ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇచ్చామంటున్న విపక్షాలు, తెలంగాణకు గత ఆరు నెలల్లో రూ. 40 వేల కోట్లు ఇప్పటికే ఇచ్చిందనే విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా ప్రస్తావించారన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు ముస్లింలకు వ్యతిరేకమంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, వచ్చే పార్లమెంటు సమావేశంలో వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం పొందుతుందని, దీని వల్ల ముస్లింలకు లాభం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 9,400 కోట్ల సర్వశిక్షా అభియాన్ నిధులు మురిగిపోయాయన్నారు.

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ప్రసక్తే లేదు

- కేటీఆర్‌ను రేవంత్ జైల్లో వేస్తారనే నమ్మకముంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



సాక్షి, హైదరాబాద్: 'బీఆర్ఎస్‌తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనే ప్రసక్తే లేదు'' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో సంజయ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ..''బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ. ఎమ్మెల్సీ కవిత బెయిల్‌కు, బీజేపీకి సంబంధం ఏమిటి? ఢిల్లీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ వస్తే... బీజేపీకి ఏమైనా సంబంధముందా? ఇప్పుడున్న పరిస్థితుల్లో కవితకు బెయిల్ వస్తే బీజేపీయే ఇప్పించిందనే ప్రచారం చేసినా ఆశ్చర్యపోవడానికి లేదు'' అని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం తనకుందని సంచలన వ్యాఖ్య చేశారు. ''కేసీఆర్ పాలనలో పోలీసులను ప్రయోగించి బయట మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించి, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదు'' అని పేర్కొన్నారు

కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలైనయ్..


'కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలైనయ్. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదు. కాంగ్రెస్‌కు ప్రజలు ఐదేళ్ల అధికారం ఇచ్చారు. ఆ అధికారాన్ని నిలుపుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉంది' అని బండి సంజయ్ అన్నారు. తమ్ముడి కోసమే రేవంత్‌రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదు.. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలి. అయితే సొంత వ్యవహారాల కోసమే విదేశాలకు అప్పుడు బీఆర్ఎస్ పెద్దలు వెళ్లారు.. ఇప్పుడు రేవంత్ వెళ్లారు. ఏమీ తేడా లేదు' అని వ్యాఖ్యానించారు. 'అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలి. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే వాస్తవా లు వెల్లడవుతాయి' అని సంజయ్ చెప్పారు. ముచ్చర్ల చుట్టూ ఎన్ని భూములు కొట్టేశారో గానీ ప్రభుత్వం అక్కడ ఫోర్త్ సిటీ నిర్మిస్తామని చెబుతోందన్నారు. అమరావతి చుట్టుపక్కల చంద్రబాబు భూముల సంగతేమిటి అని ఓ విలేకరి ప్రశ్నించగా.. నేను అమరావతి వెళ్ళలేదు.. అక్కడ చంద్రబాబు భూముల గురించి తెలియదు అని సంజయ్ బదులిచ్చారు.

అందుకే హరీశ్ మంచి లీడర్ అన్నాను

''పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామం. ఆ విషయం చెప్తున్నారు కాబట్టే.. హరీశ్ మంచి లీడర్ అన్నాను' అని సంజయ్ వ్యాఖ్యానించారు.

డెంగీ నివారణ ఎలా?

ఆన్‌లైన్‌లో పెరిగిన వెతుకులాట.. 'కన్జ్యూమర్ సెర్చ్ ట్రెండ్స్ డేటా'లో వివిధ అంశాల వెల్లడి



సాక్షి, హైదరాబాద్: ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో డెంగీ వ్యాప్తి అనేది దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఆందోళనకు కారణమవుతోంది. అనేక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో దోమల పెరుగుదల, పారిశుధ్య నిర్వహణ లోపాలతో డెంగీ వ్యాప్తికి అవకాశం ఏర్పడుతోంది. ఇప్పటికే ఢిల్లీలో ఈ కేసులు పెరగగా, మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ డెంగీ కేసుల్లో పెరుగుదల నమోదు కావడం ప్రజల్లో భయాన్ని రేకెత్తిస్తోంది. దీంతో డెంగీ టెస్టింగ్, దీని ట్రీట్మెంట్‌కు సంబంధించిన సర్వీసులు ఎక్కడెక్కడ అందుబాటులో ఉన్నాయనే దానిపై ఆన్‌లైన్‌లో ప్రజలు వెతకడం పెరిగిపోయింది. ఈ జనవరి–మార్చి నెలల మధ్యలో పోల్చితే ఏప్రిల్– జూన్‌ల మధ్య డెంగీకి చికిత్సలో నిపు ణులైన డాక్టర్లకు 20 శాతం మేర డిమాండ్ పెరిగినట్టు స్పష్టమైంది. భారత్‌లో స్థానిక సెర్చ్ ఇంజిన్ 'జస్ట్ డయల్' విడుదల చేసిన 'కన్జ్యూమర్ సెర్చ్ ట్రెండ్స్ డేటా'లో ఆయా అంశాలు వెల్లడయ్యాయి. అంతేకాదు.. దోమ కాటు నివారణ కోసం దోమ తెరలకు కూడా భారీగా డిమాండ్ పెరిగినట్టు వెల్లడైంది. జాతీయ స్థాయిలో వీటి అమ్మకాలు ఒక్క సారిగా 64 శాతం పెరగగా...ఢిల్లీలో 709 శాతం, పుణెలో 216 శాతం, అహ్మదాబాద్‌లో 160 శాతం, బెంగళూరులో 122 శాతం, కోల్‌కతాలో 96 శాతం, ముంబైలో 31 శాతం, హైదరాబాద్‌లో 27 శాతం పెరుగుదల నమోదైనట్టుగా తెలుస్తోంది. దోమల సమస్య నియంత్రణకు 'పెస్ట్‌కంట్రోల్ సర్వీసెస్'ను కూడా వివిధ ప్రాంతాల్లోని ప్రజలు ఆశ్రయిస్తున్నారు. మొత్తంగా చూస్తే... దేశవ్యాప్తంగా పెస్ట్ కంట్రోల్ కేటగిరీలో ఆన్‌లైన్‌లో సెర్చింగ్ 24 శాతం పెరగగా, మెట్రోనగరాల్లో 25 శాతం, నాన్ మెట్రోనగరాల్లో 24 శాతం వృద్ధి నమోదైంది.ఈ విషయంలో ఢిల్లీ 97 శాతం వృద్ధితో ప్రథమస్థానంలో నిలవగా, కోల్‌కతా 68శాతంతో, అహ్మదాబాద్ 45 శాతంతో, బెంగళూరు 19 శాతం, ముంబై 13 శాతం వృద్ధి సాధించింది.

బల్లులు, నల్లుల నివారణకూ ఆన్‌లైన్ సెర్చింగ్

దోమలతో పాటు బల్లులు, తేనెటీగలు, నల్లులు, పాములు వంటి వాటి నియంత్రణకు అవసరమైన సర్వీసుల గురించి కూడా ఆన్‌లైన్ సెర్చింగ్ పెరిగింది. డెంగీ కేసుల వృద్ధి నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రత, దోమలు రాకుండా రెపెల్లెంట్‌ల వినియోగం, వేగంగా వైద్యసహాయం తీసుకోవడం, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల్లో అవగాహన వంటి వాటికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది.

సీతారామకు వేగంగా అనుమతులు సాధించండి

- 15న సీఎం చేతుల మీదుగా మూడు పంపుహౌస్‌ల ప్రారంభం
- అదే రోజు వైరాలో బహిరంగ సభ
- ప్రాజెక్టుపై సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: సీతారామ ప్రాజెక్టు డీపీఆర్‌కు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులను సాధించే పనులను వేగిరం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 67 టీఎంసీల గోదావరి జలాలను తరలించడానికి అనుమతి కోరుతూ గతంలో సీడబ్ల్యూసీకి డీపీఆర్‌ను సమర్పించగా, ఇటీవల గోదావరి బోర్డు ఆమోదం కోసం ఆ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీ పంపించిందని గుర్తు చేశారు. ప్రాజెక్టుకు అనుమతుల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. పర్యావరణ అనుమతుల విషయంలో సుప్రీంకోర్టులో పెండింగ్ కేసును సత్వరంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పర్యావరణ అనుమతులు పొందడానికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టుపై శనివారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన మూడు పంప్‌హౌస్‌లను సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు పంప్‌హౌస్‌లకు ఆదివారం ట్రయల్ రన్ నిర్వహించనున్నామని వెల్లడించారు. అనంతరం ఖమ్మం జిల్లా వైరాలో భారీ బహింగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టు మిగులు పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. రైల్వే క్రాసింగ్‌ల వద్ద కాల్వల నిర్మాణం ఆగి పోకుండా రైల్వే శాఖతో చర్చించి అనుమతులు పొందాలని ఆదేశించారు. ప్యాకేజీ– 1,2 పనులకు అవసరమైన 3,000 ఎకరాల భూసేకరణను సత్వరంగా పూర్తి చేస్తే నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టు పనులు పూర్తి చేయవచ్చు అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2.60 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ (జనరల్) అనిల్‌కుమార్, డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

క్లుప్తంగా...



గవర్నర్ జిష్ణుదేవ్‌కు త్రిపురలో పౌర సన్మానం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మకు సొంత రాష్ట్రం త్రిపురలో అక్కడి ప్రభుత్వం శనివారం ఘనంగా పౌరసన్మానం నిర్వహించింది. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా, ఇతర ముఖ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

13 నుంచి ఓయూ దూరవిద్య పీజీ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య పీజీ పరీక్షలు ఈనెల 13 నుంచి ప్రారంభం కానున్నట్లు డైరెక్టర్ జీబీ రెడ్డి శనివారం తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. గత నెలలో జరగాల్సిన ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ పీజీ కోర్సుల పరీక్షలు డీఎస్సీ పరీక్ష కారణంగా వాయిదా వేసినట్లు చెప్పారు. వివరాలకు ఉస్మానియా వెబ్‌సైట్ సందర్శించాలన్నారు.

వ్యవసాయ కాలేజీల్లో బీఎస్సీ ఆనర్స్‌కు దరఖాస్తులు


సాక్షి, హైదరాబాద్: మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వనపర్తి, కరీంనగర్‌లో ఉన్న వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల్లో బీఎస్సీ (ఆనర్స్) మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సొసైటీ కార్యదర్శి బి.సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపీ సెట్–2024 ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కులు, ర్యాంకుల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. వివరాలకు 040-23328266 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మండిపాటు

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అనారోగ్యాలతో విద్యార్థులు చనిపోతున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంతకు ముందు మంచానపడిన మన్యం అని వార్తలు వచ్చేవని, ఇప్పుడు మంచాన పడిన రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలు అని వినాల్సి వస్తోందన్నారు. ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారని, 500 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని విరుచుకుపడ్డారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని, విద్యార్థులు జబ్బు పడితే కనీసం మందులు కూడా అందుబాటులో లేవని ధ్వజమెత్తారు. ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కు ఓ హెల్త్ సూపర్ వైజర్ ఉండాలని డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన పడకేసిందని, పాలన మొత్తం అమెరికా నుంచి నడుస్తోందని ఆరోపించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



జాటోత్ రమేశ్ మృతదేహం

కేసముద్రం: అప్పుల బాధతో ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోక్యాతండాలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై మురళీ ధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన జాటోత్ రమేశ్ (36), జ్యోతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్న రమేశ్.. అవసరాల నిమిత్తం తీసుకువచ్చిన రూ.3 లక్షల అప్పును తీర్చ లేక మనోవేదనకు గురయ్యాడు. భార్య శుక్రవారం పిల్లలతో కలిసి తన పుట్టింటికి వెళ్లింది. ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న రమేశ్ రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం తెల్లవారుజామున సమీప బంధువులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఇంటికో రోగి

నల్లగొండ జిల్లా ఎర్రబెల్లిలో జ్వరాలు, కీళ్లనొప్పులు ● వణుకుతున్న పల్లెలు... జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి

7 నెలల్లో 466 డెంగీ కేసులు ● ప్రభుత్వ లెక్కల్లో మాత్రం 157గానే నమోదు



నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ వార్డులో రోగులు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో ఇంటికో రోగి ఉన్నారు. కొన్ని ఇళ్లలో ఇంటికి ఇద్దరు ముగ్గురు జ్వరాల బారిన పడ్డారు. చలి జ్వరం, కీళ్ల, ఒంటి నొప్పులతో అల్లాడుతున్నారు. నీరసం ఆవహించి అడుగు తీసి అడుగు వేయలేకపోతున్నారు. గ్రామంలో 700 వరకు ఆవాసాలు ఉండగా 2 వేల వరకు జనాభా ఉంది. అక్కడ 20 రోజులుగా వైరల్ జ్వరాలతో గ్రామస్తులు అల్లాడుతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా జ్వరంతో బాధపడుతూ చేతికి సెలైన్ ఎక్కించుకొనేందుకు పెట్టుకున్న సూదులతో కనిపించడం గమనార్హం.

జిల్లావ్యాప్తంగా విషజ్వరాలు

ఆ గ్రామమే కాదు.. తిప్పర్తి మండలంలోని ఎస్సీ కాలనీలో 60 మంది, నూకలవారిగూడంలో 40 మంది, సైదిబాయి గూడంలో 20 వరకు విషజ్వరాల బారినపడ్డారు. నల్లగొండ పట్టణం, కనగల్, దామరచర్ల తదితర మండలాలతోపాటు జిల్లావ్యాప్తంగా విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణకు నిధుల్లేక మురికి కాలువలు శుభ్రం చేయడం, ఫాగింగ్ చేయడం వంటి పనులు చేపట్టకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. మరోవైపు జిల్లాలో జనవరి నుంచి ఇప్పటివరకు పీహెచ్‌సీలవారీ లెక్కల ప్రకారం 466 డెంగీ కేసులు నమోదవగా అందులో గత నెలలోనే 162 కేసులు నమోదయ్యాయి. కానీ వైద్య, ఆరోగ్యశాఖ మాత్రం జిల్లాలో 157 డెంగీ కేసులు, 7 చికున్‌గున్యా కేసులు, ఒక మలేరియా కేసు మాత్రమే నమోదైనట్లు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది. అనధికార లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 1500కు పైగా డెంగీ కేసులు నమోదైనట్లు ప్రైవేటు ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి.



ఈ దంపతులు దాసరి వెంకటయ్య, వెంకమ్మ. వెంకటమ్మ 10 రోజుల కిందట చలి జ్వరం, కీళ్ల నొప్పులు, ఒంటి నొప్పుల బారినపడటంతో తొలుత గ్రామంలో, ఆపై మిర్యాలగూడ వెళ్లి చికిత్స చేయించుకుంది. మందులు వాడితే జ్వరం తగ్గినా నొప్పులు తగ్గక ఇబ్బంది పడుతోంది. వెంకటయ్య వారం నుంచి జ్వరంతో బాధ పడుతున్నారు.



ఈమె రంగపురి ఇందిర. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామం. 20 రోజులుగా కీళ్ల, ఒంటి నొప్పులతో భాధపడుతోంది. రక్త పరీక్షలు చేయించుకోవడంతో డెంగీగా తేలింది. చికిత్స కోసం ఇప్పటికే రూ. 10 వేల వరకు ఖర్చు చేసింది. అయినా నేటికీ నడవలేకపోతోంది. ఇంట్లో గోడను పట్టుకొని నడవాల్సి వస్తోందని బాధ పడుతోంది.

నాన్నా.. నన్ను కాపాడు

తీవ్ర జ్వరం బారినపడిన ఓ టెన్త్ విద్యార్థిని వేడుకోలు

మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మృతి



పూజ (ఫైల్)

కౌటాల: 'నాన్నా.. నన్ను కాపాడు'.. తీవ్ర జ్వరంబారిన పడిన ఓ టెన్త్ విద్యార్థిని తన తండ్రితో పలికిన చివరి మాటలు ఇవి. దీంతో ఆ తండ్రి మెరుగైన వైద్యం కోసం శనివారం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆమె మృతిచెందింది. కుమార్తె మృతిని తట్టుకోలేకపోతున్న తండ్రి.. 'నిన్ను కాపాడుకోలేక పోయిన బిడ్డా'అంటూ గుండెలవిసేలా రోదిస్తున్నాడు. ఈ ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గుండాయిపేటలో విషాదం నింపింది. స్థానికుల కథనం ప్రకారం.. గుండాయిపేటకు చెందిన జాడె కిశోర్, సురేఖ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె పూజ (16) జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహంలో ఉంటూ టెన్త్ చదువుతోంది. జ్వరం రావడంతో గత శనివారం తండ్రికి ఫోన్ చేసింది. 'నాన్నా జ్వరమొచ్చింది.. చేతనైతలేదు.. కాళ్లు చేతులు గుంజుతున్నయ్.. ఇంటికి తీసుకుపో'అని చెప్పింది. దీంతో ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. స్థానిక ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించినా జ్వరం తగ్గకపోగా శుక్రవారం సాయంత్రానికి మరింత ఎక్కువైంది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా శనివారం మధ్యాహ్నం పరిస్థితి విషమించింది. దీంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యలో పూజ తన తండ్రి చేయి పట్టుకొని తనను కాపాడాలని కోరింది. దీంతో తండ్రి ఏమీ కాదని ధైర్యం చెప్పాడు. కానీ కాసేపటికే పూజ మరణించింది. కాగా, గుండాయిపేట గ్రామంలో కొద్ది రోజులుగా విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రతి ఇంట్లోనూ జ్వర బాధితులు ఉన్నారు. జ్వరాల నియంత్రణకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కుక్కలు పీక్కు తింటున్నా స్పందించరా?

- 8 నెలల్లో 343 కుక్కకాటు ఘటనలు: మాజీ మంత్రి హరీశ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరుగుతున్నా ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక సాధారణ అంశంగా భావిస్తుండటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. చిన్నారులపై కుక్కల దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు హరీశ్ రావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎనిమిది నెలల కాలంలో రాష్ట్రంలో 343 కుక్క కాటు ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 3,79,156 వీధి కుక్కలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైకోర్టుకు తెలిపినా వీటి సంఖ్య రెట్టింపు ఉంటుందని అభిప్రాయపడ్డారు. హైకోర్టు హెచ్చరికలను కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను నిలిపివేసిన దరిమిలా పారిశుధ్య నిర్వహణ పడకేయడంతో వీధి కుక్కల బెడద పెరిగిందని వివరించారు. కుక్క కాటు ఘటనలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని హరీశ్ డిమాండ్ చేశారు. కుక్కకాటు బాధితులకు వెంటనే వైద్యం అందేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాంటీ రేబిస్ మందులు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

ఏజెన్సీల్లో కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు

- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క వినతి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేంద్రం నుంచి అందుతున్న ఆర్థిక సహకారాన్ని మరింత పెంచాలన్నారు. శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి రాష్ట్ర మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ ఇక్కడి అవసరాలకు అనుగుణంగా నిధులు విడుదల చేయాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల స్థానంలో ట్యాబ్‌లు అందించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాల్లో 14,83,940 చిన్నారులకు, 3,45,458 మంది గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీల్లో అతిత్వరలో నర్సరీ తరగతులు ప్రారంభించనున్నట్లు సీతక్క చెప్పారు. మంత్రి సీతక్క వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి.. తప్పకుండా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు మలక్‌పేటలోని ప్రభుత్వ అంధ బాలికల హాస్టల్‌లో ఇటీవల ఓ బాలికపై జరిగిన లైంగికదాడి ఘటనపై మంత్రి సీతక్క సమీక్షించారు. ఈ ఘటనకు సంబంధించి జరుగుతున్న విచారణ తీరును త్రిసభ్య కమిటీని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని.. నిందితుడిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారని.. దర్యాప్తును వేగవంతం చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.

2 వారాల్లో రూ. 6 వేల కోట్లు

- ఆగస్టు నెలలో సెక్యూరిటీల వేలం ద్వారా అప్పులు తెచ్చుకున్న ప్రభుత్వం
- ఈనెల 6న రూ.3వేల కోట్లు... 13న మరో రూ.3వేల కోట్లు
- జూలైలో రూ.7 వేల కోట్లు..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల మొదటి రెండు వారాల్లో రూ.6వేల కోట్ల అప్పునకు వెళ్లింది. రిజర్వు బ్యాంకు ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేసి ఈ మొత్తాన్ని సమకూర్చుకుంటోంది. ఆర్‌బీఐ షెడ్యూల్ ప్రకారం ఈనెల 6న రూ.3వేల కోట్లను తీసుకున్న ప్రభుత్వ, ఈనెల 13న మరో రూ.3వేల కోట్ల విలువైన బాండ్లను వేలానికి పెట్టింది. జూలైలో కూడా రూ. 7వేల కోట్ల అప్పును రిజర్వు బ్యాంకు ద్వారా ప్రభుత్వం సమకూర్చుకుంది. జూలై 2న రూ.2వేల కోట్లు, 17న రూ.2వేల కోట్లు, 23న రూ.2వేల కోట్లు, 30వ తేదీన రూ.1000 కోట్లను తెచ్చుకుంది. దీంతో ఈ ఏడాది రెండో త్రైమాసికంలో ఇప్పటివరకు రూ.13 వేల కోట్లను అప్పుగా తెచ్చుకున్నట్టయింది. ఇక, మొదటి త్రైమాసికంలోనూ అప్పుల పద్దు భారీగానే నమోదైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.2246 కోట్లు, మేలో రూ.5133 కోట్లు, జూన్‌లో రూ.5790 కోట్లను బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా సేకరించినట్టు కాగ్ లెక్కలు వెల్లడించాయి. తొలి నాలుగున్నర నెలల కాలంలోనే నెలకు దాదాపు రూ.6వేల కోట్ల సగటున అప్పుల చిట్టా రూ.25వేల కోట్లు దాటింది. ఇక, ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ అప్పుల చిట్టా రూ.50వేల కోట్లు దాటే అవకాశముందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. రైతు రుణమాఫీతో పాటు అనివార్య ఖర్చులు, అప్పులకు వడ్డీలు, అసలు చెల్లింపు కోసం అప్పులు తప్పనిసరి అవుతున్నాయని, అప్పులు తీసుకున్నప్పటికీ చెల్లింపులు కూడా భారీగానే చేస్తున్నామని ఆ శాఖ అధికారులు చెబుతుండటం గమనార్హం.

పోచయ్య మృతితో 'అప్పీల్' నిలిపివేసిన హైకోర్టు


తీర్పులో ఇతర అంశాలు యథాతథంగా ఉంటాయని వెల్లడి



సాక్షి, హైదరాబాద్: క్రిమినల్ కేసు అప్పీల్‌లో అప్పీలుదారు పోచయ్య మృతిచెందడంతో హైకోర్టు తీర్పును సవరించింది. ఆ అప్పీల్‌ను నిలిపివేస్తున్నామని, అయితే తీర్పులో వెలువరించిన అంశాలు యథాతథంగా ఉంటాయని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టు తీర్పును రద్దు చేస్తూ, అప్పీలుదారు (పోచయ్య)ను నిర్దోషిగా పేర్కొంటూ విడుదల చేయాలన్న పేరాను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీపీ వి.జితేందర్‌రావు ఇచ్చిన సమాచారం మేరకు జస్టిస్ కె.సురేందర్, జస్టిస్ జె.శ్రీనివాస్ రావు ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ట్రయల్ కోర్టు సిద్దిపేట జిల్లాకు చెందిన పోచయ్యకు జీవిత ఖైదు విధించగా, ఆయనను నిర్దోషిగా పేర్కొంటూ.. వెంటనే విడుదల చేయాలని గత నెల 25న హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే ఆరేళ్ల కిందటే పోచయ్య మృతిచెందిన విషయాన్ని పత్రికలు ప్రచురించాయి. 'పైసలు పోయాయి.. నాన్న ప్రాణం పోయింది'అన్న శీర్షికన సాక్షి కథనం ప్రచురించిన విషయం తెలిసిందే.

వేతనాలు లేక.. పదోన్నతులు రాక

- అవస్థలు పడుతున్న వీఆర్వోలు
- ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేసి రెండేళ్లు..
- అయినా పరిష్కారం కాని సమస్యలు
- పీఎఫ్ వచ్చిందో లేదో తెలియదు
- కొత్త ప్రభుత్వం కొలువుదీరినా అదే పరిస్థితి



సాక్షి, హైదరాబాద్: రెవెన్యూ వ్యవస్థకు పట్టుకొమ్మలాంటి గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్వో)ను ఇతర శాఖల్లో సర్దుబాటు చేసి రెండేళ్లవుతోంది. నేటికీ సరిగ్గా వేతనాలు రాక, పీఎఫ్ నిబంధన అమలు కాక, పదోన్నతులకు అర్హత లేక, సీనియార్టీ కోల్పోయి సర్దుబాటు వీఆర్వోలు పడరాని పాట్లు పడుతున్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్) చట్టాన్ని అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తున్న నేపథ్యంలో తమ సమస్యలను కూడా పరిష్కరించాలని, వీలైనంత త్వరగా తమను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని వీఆర్వో సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

రెండేళ్లుగా అవస్థలు

రాష్ట్రంలో వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడం ద్వారా 5,400 మందికి పైగా వీఆర్వోలను ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేసే ప్రక్రియను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసింది. కనీసం తమతో మాట్లాడకుండా, లాటరీ పద్ధతిలో ఇతర శాఖల్లోకి బదలాయించడం పట్ల అప్పట్లోనే వీఆర్వోలు, రెవెన్యూ సంఘాలు అభ్యంతరం తెలిపినా ఖాతరు చేయకుండానే ప్రక్రియ ముగించింది. అప్పటి నుంచీ ఇతర శాఖల్లో సర్దుబాటయిన వీఆర్వోలు పడరాని పాట్లు పడాల్సి వస్తోందని వీఆర్వోల సంఘాలు చెపుతున్నాయి. తమకు 010 పద్దు కింద వేతనాలు రావడం లేదని, జీపీఎఫ్, సీపీఎస్, టీఎస్‌జీఎల్ఐలు చెల్లించడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసే ఐఆర్ పెంపుదల ఇవ్వలేదని, పాత డీఏలు, పీఆర్సీ బకాయిలు రావడం లేదని, కొన్ని సొసైటీలు, కార్పొరేషన్లలో మూడు నెలలకోసారి వేతనాలు ఇస్తున్నారని, గిరిజన సహకార కార్పొరేషన్‌లో పనిచేస్తున్న 16 మంది వీఆర్వోలకు గత 20 నెలలుగా వేతనాలు కూడా రావడం లేదని వాపోతున్నారు. ఇతర శాఖల్లో బలవంతంగా పంపిన తమకు అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలు ఇవ్వలేదని, సీనియార్టీని కూడా కలపకపోవడంతో పదోన్నతులు కోల్పోయామని, స్టోర్ కీపర్లుగా, హాస్టల్ వర్కర్లుగా, తోటమాలీలుగా పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలను పరిష్కరిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత కూడా ఒకట్రెండు సార్లు దీనిపై సానుకూల ప్రకటనలు కూడా చేసింది. కానీ, ఇప్పటివరకు రెవెన్యూశాఖలోకి సదరు వీఆర్వోలను తీసుకురాలేదు.

రెవెన్యూ మంత్రిని కలిసిన వీఆర్వో జేఏసీ

కొత్త ఆర్‌వోఆర్ చట్టం తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకుగాను వీఆర్వో జేఏసీ ఇటీవల రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసింది. జేఏసీ చైర్మన్ గోల్కొండ సతీశ్, సెక్రటరీ జనరల్ హరాలే సుధాకర్‌రావు, నేతలు పల్లెపాటి నరేశ్, చింతల మురళి తదితరులు సచివాలయంలో రెవెన్యూ మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని వీఆర్వోలను మళ్లీ రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చి కొత్త ఆర్‌వోఆర్ చట్టం అమలును సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వీఆర్వో జేఏసీ నేతలు మంత్రి పొంగులేటిని కోరారు.

జరిగిన అన్యాయాన్ని సరిదిద్దండి

> గత ప్రభుత్వ హయాంలో వీఆర్వోలకు పూర్తిగా అన్యాయం జరిగింది.. ఈ ప్రభుత్వమైనా మాకు న్యాయం చేయాలి. ఆప్షన్లు ఇచ్చి అందరినీ రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి.'
>
> –వింజమూరి ఈశ్వర్, తెలంగాణ రీడిప్లాయిడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు

స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

▶ మొదటి పేజీ తరువాయి

తమ మద్దతు ఉంటుందన్నారు. స్టాన్‌ఫోర్డ్ వర్సిటీతో భాగస్వామ్యం తెలంగాణ యువత భవిష్యత్తుకు కొత్త బాటలు వేస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

గూగుల్ కార్యాలయానికి రేవంత్ బృందం

వర్సిటీలో పర్యటన అనంతరం సీఎం రేవంత్ బృందం కాలిఫోర్నియాలోని మౌంటేన్ వ్యూలో ఉన్న గూగుల్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. తెలంగాణలో టెక్ సేవల విస్తృతి, ఏఐ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు తదితర ప్రాజెక్టుల్లో భాగం పంచుకునే విషయమై గూగుల్ సంస్థ ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది.

ప్రొఫెసర్ రామ్‌చరణ్‌తో భేటీ

సీఎం రేవంత్ కాలిఫోర్నియాలో ప్రముఖ బిజినెస్ కన్సల్టెంట్, రచయిత, వక్త ప్రొఫెసర్ రామ్‌చరణ్‌తో భేటీ అయ్యారు. తెలంగాణ, హైదరాబాద్ ప్రత్యేకతలకు అంతర్జాతీయంగా ప్రాచుర్యం కల్పించేందుకు రాష్ట్రాన్ని సందర్శించాలని ఆహ్వానించారు. వేగంగా మారుతున్న వాణిజ్య వాతావరణంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, పెట్టుబడుల సాధనకు అనుసరించాల్సిన మార్గాలపై వారు చర్చించారు. ప్రొఫెసర్ రామ్‌చరణ్ పలు అంతర్జాతీయ కంపెనీలు, సీఈవోలు, బోర్డులతో కలసి పనిచేశారు.

హైదరాబాద్‌లో జొయిటిస్ విస్తరణ

ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థ జొయిటిస్ హైదరాబాద్‌లో తమ కేపబులిటీ సెంటర్ (సామర్థ్య కేంద్రం)ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి విస్తరణ కార్యకలాపాలు ప్రారంభిస్తామని, వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొంది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు బృందంతో జొయిటిస్ ప్రతినిధులు భేటీ అయ్యారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్‌సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ఆలోచనలకు జొయిటిస్ విస్తరణ దోహదం చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ భేటీలో జొయిటిస్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్, ఇండియా కేపబులిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

విస్తరణకు మోనార్క్ ట్రాక్టర్స్ ప్రణాళిక

హైదరాబాద్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు మోనార్క్ ట్రాక్టర్స్ సంస్థ ముందుకొచ్చింది. అమెరికాలో సీఎం రేవంత్ నేతృత్వంలోని రాష్ట్ర బృందం మోనార్క్ ట్రాక్టర్స్ సంస్థ సీఈఓ ప్రవీణ్ పెన్మత్స, ఇతర ప్రతినిధులతో భేటీ అయింది. హైదరాబాద్‌లోని తమ పరిశోధన, అభివృద్ధి కేంద్రానికి అనుబంధంగా అటానమస్ ట్రాక్టర్ టెస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామని మోనార్క్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొదటిసారిగా డ్రైవర్ లెస్ స్మార్ట్ ఎలక్ట్రిక్ ట్రాక్టర్లను తమ సంస్థ రూపొందించిందని తెలిపారు.



"తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు.
గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించి యున్నాడు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం,
తిథి: శు.సప్తమి రా.3.34 వరకు, తదుపరి అష్టమి, **నక్షత్రం:** స్వాతి తె.5.42 వరకు (తెల్లవారితే సోమవారం),తదుపరి విశాఖ,
వర్జ్యం: ఉ.9.34 నుండి 11.18 వరకు,
దుర్ముహూర్తం: సా.4.47 నుండి 5.35 వరకు, **అమృతఘడియలు:** రా.7.54 నుండి 9.41 వరకు.

సూర్యోదయం : 5.45
సూర్యాస్తమయం : 6.26
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

జగదీప్ ధన్‌ఖడ్ (రాజ్యసభ ఛైర్మన్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఒకటేదైనా ఆఖరు అవటం కోసం మనం ఎదురుచూస్తూ ఉన్నామంటే అర్థం... అందులో మనం ఆరంభం నుంచి కూడా ఎంతగానో అలసిపోయి ఉన్నామని!

అసలైతే బడ్జెట్ సమావేశాలు రేపు సోమవారంతో ఆఖరు అవాలి! కానీ రెండు రోజుల ముందే శుక్రవారం నాడు ముగిం చేయటం వల్ల మనసుకు ఎంతో ప్రశాంతంగా ఉంది. సభలో ఖర్గే, జైరాం రమేశ్, డెరెక్ ఒబ్రియన్, జయా బచ్చన్... ఒక్కొక్కరూ ఒక్కో విధంగా నన్ను చిత్రవధ చేశారు.

రాజ్యసభ ఛైర్మన్‌గా ఈ ఇరవై రోజులూ నేను పడిన నరకంతో పోలిస్తే... పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా మూడేళ్లు నేను మమతా బెనర్జీతో పడిన నరకమే ఎంతో నయంగా ఉన్నట్లు నాకిప్పుడు అనిపిస్తోంది!

సభలో ఖర్గే ఎప్పుడేం డిమాండ్ చేస్తారో తెలియదు. జైరాం అనుమానం నా వైపు చూస్తూ ఎందుకు నవ్వుతుంటారో తెలియదు. ఒబ్రియన్ ఎందుకు అనవసరంగా గొంతు పెంచి మాట్లాడతారో తెలియదు. జయా బచ్చన్ తన పేరును ఎలా సంబోధిస్తే ఎలా రియాక్ట్ అవుతారో తెలియదు.



సభలో 87 మంది బీజేపీ సభ్యులు ఉన్నారు. సమానంగా అపోజిషన్ కూటమిలో 87 మంది ఉన్నారు. బలం సరి సమానంగా ఉందని చెప్పి, అకారణంగా ఎవరైనా బరిలోకి దిగుతారా?! ఇదేమీ రాజ్యసభలో జరుగుతున్న 87 కిలోల కేటగిరీలోని రెజ్లింగ్ కాదు కదా!!

సభలో జమ్మూ–కశ్మీర్ జమాఖర్చులపై సీరియస్‌గా చర్చ జరుగుతున్నప్పుడు ఖర్గే హఠాత్తుగా పైకి లేచి.. "ఛైర్మన్ సర్... ఎమర్జెంట్ ఇష్యూ సర్..." అన్నారు.

బడ్జెట్‌పై మాట్లాడుతున్న ఎంపీని ఆపి, "ఖర్గేజీ! ఏంటి అంత ఎమర్జెన్సీ?" అని అడిగాను.

"రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌ని డిస్‌క్వాలిఫై చెయ్యటం మీద మనం డిస్కస్ చెయ్యాలి ఛైర్మన్ సర్! వినేశ్‌కు ఒలింపిక్స్‌లో జరిగిన తీవ్రమైన అన్యాయానికి మా హృదయం ద్రవించిపోతోంది..." అన్నారు ఖర్గే. మా హృదయం అంటే... 'ఇండియా' కూటమి హృదయం అని అతని భావన కావచ్చు.

"మీరే కాదు ఖర్గేజీ! రాష్ట్రపతి, ప్రధాని, నేను... దేశం యావత్తూ ద్రవీభవన స్థితిలోనే ఉంది..." అన్నాను.

"అందుకే అంటున్నా ఛైర్మన్ సర్. బడ్జెట్‌ను పక్కన పెట్టి వినేశ్ మీద డిస్కషన్ పెట్టండని..." అన్నారు ఖర్గే. వెంటనే కూటమి ఎంపీలంతా అయనకు సపోర్టుగా బల్లలు చరిచారు!

"ఖర్గేజీ! సభను జరగనీయకుండా మీరిలా మీ కూటమి సభ్యులతో కలిసి పట్టు పట్టటం కూడా వినేశ్‌ను అగౌరవపరచటమే..." అన్నాను". ఆ మాటకు వ్యతిరేకంగా కూటమి ఎంపీలంతా మళ్లీ బల్లలు చరిచారు.

"అసలు దీని వెనుక ఎవరున్నారో తేల్చాలి ఛైర్మన్ సర్..." అన్నారు ఖర్గే!

వినేశ్‌ని డిస్‌క్వాలిఫై చెయ్యటం వెనుక బ్రిజ్‌భూషణ్ ఉండి ఉంటారని ఖర్గే అనుమానం. బ్రిజ్ భూషణ్ వెనుక 'ఎవరైనా' ఉండి ఉండాలని ఖర్గే ఆకాంక్ష. బ్రిజ్ భూషణ్‌పై వినేశ్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు కనుక అది మనసులో పెట్టుకుని బ్రిజ్ భూషణ్ 'ఎవరితోనో' చెప్పించి, వినేశ్‌ను డిస్‌క్వాలిఫై చేయించి ఉంటారని ఆయన ఊహ.

"ఎవరి అనుమానాలకూ, ఆకాంక్షలకు, ఊహలకు సభలో చోటు లేదు ఖర్గేజీ..." అన్నాను.

మళ్లీ కూటమి అరుపులు, కేకలు, జైరాం నవ్వులు, జయా బచ్చన్ ముక్కు విరుపులు.

ఛైర్మన్ అంటే గౌరవం లేదు. కనీసం ఛైర్మన్ కూర్చునే ఛైర్‌కు ఇవ్వాల్సిన రెస్పెక్ట్ కూడా లేదు. కుర్చీలో ఉన్న వ్యక్తిని బట్టే కుర్చీకి విలువ అన్నట్లు ఉంది వారి ప్రవర్తన. మరి కుర్చీకి దానికదిగా ఉండే విలువ ఏమైనట్లు? సభ్యులుగా వాళ్లకు ఉండాల్సిన బాధ్యత ఏమిటన్నట్లు?!

వీటిని బడ్జెట్ సమావేశాలు అనేకంటే, 'రాజ్యసభ ఛైర్మన్ అవమానపడిన సమావేశాలు' అనటమే బాగుంటుంది.

ఇది రాజ్యాంగంపై దాడే!



జనతంత్రం



వర్ధెల్లి మురళి

ఆకతాయిల పని కాదది. పథకం ప్రకారమే జరిగింది. ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతోనే జరిగింది. అదేదో చాటుమాటు ప్రాంతం కాదు. నిర్జన ప్రదేశం కాదు. విజయవాడ నడిగడ్డ. నగరంలోనే ఏక్ నంబర్ బిజినెస్ రాస్తా. బందర్ రోడ్. రాత్రి తొమ్మిది గంటల వేళ ఆ రోడ్డు మీద ప్రవహించే రణగొణ పీక్ స్థాయిలో ఉంటుంది. అటువంటి సమయంలో అంబేడ్కర్ స్మృతివనం లోకి కొందరు వ్యక్తులు 'పనిముట్ల'తో ప్రవేశించి, సందర్శకు లను వెళ్లగొట్టి, లైట్లార్పేసి దాడికి తెగబడ్డారంటే... ఈ దాడికి స్వయానా పోలీసు యంత్రాంగమే కాపు కాసిందంటే... అధికార పీఠం అండదండలు లేవని ఎలా అనుకోగలం? అందుకే ఈ దాడి రాజ్య ప్రేరేపితం.

మీడియా ప్రతినిధులతోపాటు పలువురు పురజనులు హుటాహుటిన అక్కడికి చేరుకోకపోతే ఆ దాడి ఎంతదూరం వెళ్లేదో? టాప్ ప్రయారిటీ టాస్క్‌గా అక్కడున్న మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరును తొలగించగలిగారు. ఇంకా ముందు కెళ్లడం జనం రాకతో కుదరలేదు. స్మృతి వనంలోకి దొంగల్లా ప్రవేశించి, లైట్లార్పేసి దాడికి తెగబడుతున్న వైనంపై సమా చారం అందించినా వెంటనే పోలీసులు స్పందించకపోవడం ఏమిటి? ప్రతిపక్ష నాయకుడి పేరునే కదా తొలగించింది... విగ్రహంపై దాడి జరగలేదు కదా అనే సన్నాయి నొక్కులు పాలక పార్టీ తైనాతీల నోటి వెంట వినబడుతున్నాయి. ఈ లెక్కన ప్రతిపక్షాలకు చెందిన వారి ఇళ్లల్లో అక్రమంగా ప్రవేశించి దొంగతనం చేసినా ఫరవాలేదన్న మాట. పోలీసులు రక్షణ కూడా కల్పిస్తారేమో! నంద్యాల జిలాల్లో ఒక వైసీపీ కార్యకర్తను పట్టపగ్గా తెగనరుకుతుంటే ఆ హంతకులకు రక్షణగా పోలీసులు నిలబడిన వైపరీత్యాన్ని కూడా ఈ వారమే చూడవలసి వచ్చింది. ఏపీలో కొత్త రాజ్యాంగం అమల్లోకి వచ్చిందా?

డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగ అంతస్సారం... సర్వమానవ సమతావాదం. ఈ సిద్ధాంతానికీ ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న ఎన్డీఏ కూటమి భావజాలానికీ అస్సలు పొసగదు. కూటమి పెద్దన్న భారతీయ జనతా పార్టీకి ఏ మాత్రం గిట్టదు. బీజేపీ తోలుబొమ్మను ఆడించే తెర వెనుక ఆరెస్సెస్‌కు అంబేడ్కర్ రాజ్యాంగాన్ని మార్చే యాలన్నది చిరకాల వాంఛ. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించింది. నాలుగు రోజుల్లోనే (నవంబర్ 30) ఆరెస్సెస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్' దాన్ని ఆడిపోసుకోవడం మొదలుపెట్టింది.

భారత రాజ్యాంగంలో భారతీయతే లేదని 'ఆర్గనైజర్' దుయ్యబట్టింది. ప్రాచీన గ్రీకు నగర రాజ్యాలైన స్పార్టాకు లైకర్గస్‌లాగా, ఏథెన్స్‌కు సోలాన్ లాగా భారత్‌కు మనువు ఉండగా, ఆయన రూపొందించిన మనుస్మృతి ఉండగా ఈ రాజ్యాంగమెందుకని 'ఆర్గనైజర్' ప్రశ్నించింది. ఈ మనుధర్మ శాస్త్రం ఎటువంటిదో తెలిసిందే కదా! అసమానతలతో కూడిన కుల వ్యవస్థను సమర్థించిన శాస్త్రం. దళితులనైతే వర్ణవ్యవస్థకు ఆవల బహిష్కృతులుగా, అస్పృశ్యులుగా పరిగణించిన న్యాయ సంహిత ఇది. స్త్రీలకు స్వాతంత్ర్యం అవసరం లేదని కూడా మనుస్మృతి అభిప్రాయపడింది. 'పితా రక్షతి కౌమారే, భర్తా రక్షతి యౌవనే, రక్షంతి స్థవిరే పుత్రా, న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి' (బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కుమా రుని రక్షణలో ఉండాలి. స్త్రీలకు స్వతంత్రత అవసరం లేదు)... ఇదీ మనుస్మృతి!

ఇటువంటి మనుధర్మ సంహిత భారత రాజ్యాంగంగా ఉండాలని ఒక్క 'ఆర్గనైజర్' మాత్రమే కోరుకోలేదు. ఆరెస్సెస్ సిద్ధాంతవేత్తగా ప్రసిద్ధుడైన గురు గోల్వాల్కర్ (బంచ్ ఆఫ్ థాట్స్), ఆరెస్సెస్‌కు ప్రాతఃస్మరణీయుడైన వినాయక్‌రావు దామోదర్ సావర్కర్‌లు కూడా వివిధ సందర్భాల్లో అభిలషిం చారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తొలి రోజుల్లోనే కాదు, ఆ తర్వాతి కాలంలో కూడా ఆరెస్సెస్ అభిప్రాయం మారలేదని ప్రముఖ కన్నడ రచయిత దేవనూర్ మహాదేవ ఆరెస్సెస్‌పై రాసిన ఒక చిన్న పుస్తకంలో నిరూపించారు. ఆ సంస్థ 1993 జనవరిలో విడుదల చేసిన శ్వేతపత్రంలో భారత రాజ్యాంగాన్ని 'విదేశీ భావాలతో కూడిన హిందూ వ్యతిరేక సంహిత'గా అభిశం సించారని మహాదేవ రాశారు.

ఆరెస్సెస్ అనే సంస్థ ప్రస్తుతం మూడు అంతర్లీన లక్ష్యాల కోసం పనిచేస్తున్నదని మహాదేవ వివరించారు. భారతదేశ ఫెడ రల్ స్వభావానికి విరుద్ధంగా కేంద్రీకృత అధికార స్థాపన మొదటి లక్ష్యం. ఇక రెండవది – మనుధర్మ శాస్త్రం ప్రబోధించిన

స్థూలంగా మనుషులంతా సమానం కాదని మనుధర్మ శాస్త్రం అభిప్రాయపడుతుంది. మనుషుల్లో కొందరు ఉత్తమ జాతులవారు, కొందరు నీచ జాతులవారు. ఈ నీచ జాతులవారు ఉత్తమ జాతులను సేవిస్తూ జీవిం చాలి. అన్ని జాతుల్లోనూ పురుషుల స్థాయి ఎక్కువ. స్త్రీల స్థాయి తక్కువ. పురుషుల అడుగుజాడల్లో వారి పాద ధూళిని తలదాల్చుతూ స్త్రీలు మనుగడ సాగించాలి. ఇటువంటి మనువాద తుప్పు భావాలను చీల్చి చెండా డుతూ మనుషులంతా ఒక్కటేనని చాటిచెప్పిన నవీన ధర్మశాస్త్రం అంబేడ్కర్ విరచిత భారత రాజ్యాంగం. ఇటువంటి రాజ్యాంగంతో మనువాదులు రాజీపడటం అంత సులభసాధ్యమేమీ కాదు. అందుకే గడిచిన డెబ్బయ్ ఐదేళ్లుగా ఈ రాజ్యాంగంపై, దాన్ని రచించిన బాబాసాహెబ్‌పై వివిధ రూపాల్లో దాడులు జరుగుతూనే ఉన్నాయి. రాజకీయ రంగంలో మనువాదుల ప్రాబల్యం కారణంగానే రాజ్యాంగాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయడం ఇప్పటి దాకా సాధ్యం కాలేదు.

ఎన్టీఆర్ స్థానంలో చంద్రబాబు నాయకత్వం మొదలైన దగ్గర నుంచీ తెలుగుదేశం పార్టీలో వచ్చిన భావజాల మార్పు దాన్ని బీజేపీకి సహజ మిత్రపక్షంగా మార్చింది. కాకుల్ని కొట్టి గద్దలకు వేయడం ఆ పార్టీ ఆర్థిక సిద్ధాంతంగా మారింది. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన కాలంలో నిజాం షుగర్స్, ఆంధ్ర పేపర్, ఆల్విన్, రిపబ్లిక్ ఫోర్జ్ తదితర 56 ప్రభుత్వరంగ సంస్థలను చంద్రబాబు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడమో, మూసివేయడమో చేశారు. ప్రైవేట్ వ్యక్తులు బాగా బలిస్తే... వారి దగ్గర నుంచి జారిపడే చిల్లరతో పేదలు బతికేస్తారనే ట్రికిల్‌డౌన్ ఆర్థిక సిద్ధాంతం చంద్రబాబుది. భారత రాజ్యాంగం కోరుకున్న పేదల సాధికారతతో ఈ ఆర్థిక సిద్ధాంతానికి సాపత్యం కుదరదు.

వర్ణాశ్రమ ధర్మం. అసమానతలతో కూడిన కుల వ్యవస్థను కాపాడటం – సమాజంపై ఆర్యుల ఆధిపత్యాన్ని రుద్దడం మూడవది. ఆర్యులంటే ఎవరు? వర్ణాశ్రమంలో వారి స్థానాలేమిటి? తదితర అంశాలపై వివరణలు అవసరం కాకపోవచ్చు. ఇదిగో ఈ మూడు లక్ష్యాల సాధనలో భాగంగానే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పాఠ్య పుస్తకాల సిలబస్ సవరణ, మతాంతీకరణ వ్యతిరేక బిల్లును తేవడం తదితర చర్యలు చేపట్టిందని మహాదేవ అభియోగం.

స్థూలంగా మనుషులంతా సమానం కాదని మనుధర్మ శాస్త్రం అభిప్రాయపడుతుంది. మనుషుల్లో కొందరు ఉత్తమ జాతులవారు, కొందరు నీచ జాతులవారు. ఈ నీచ జాతుల వారు ఉత్తమ జాతులను సేవిస్తూ జీవించాలి. అన్ని జాతుల్లోనూ పురుషుల స్థాయి ఎక్కువ. స్త్రీల స్థాయి తక్కువ. పురుషుల అడుగుజాడల్లో వారి పాదధూళిని తలదాల్చుతూ స్త్రీలు మనుగడ సాగించాలి. ఇటువంటి మనువాద తుప్పు భావాలను చీల్చి చెండాడుతూ మనుషులంతా ఒక్కటేనని చాటిచెప్పిన నవీన ధర్మ శాస్త్రం అంబేడ్కర్ విరచిత భారత రాజ్యాంగం. ఇటువంటి రాజ్యాంగంతో మనువాదులు రాజీపడటం అంత సులభసాధ్య మేమీ కాదు. అందుకే గడిచిన డెబ్బయ్ ఐదేళ్లుగా ఈ రాజ్యాంగంపై, దాన్ని రచించిన బాబాసాహెబ్‌పై వివిధ రూపాల్లో దాడులు జరుగుతూనే ఉన్నాయి. రాజకీయ రంగంలో మనువాదుల ప్రాబల్యం కారణంగానే రాజ్యాంగాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయడం ఇప్పటి దాకా సాధ్యం కాలేదు.

ఎన్టీఆర్ స్థానంలో చంద్రబాబు నాయకత్వం మొదలైన దగ్గర నుంచీ తెలుగుదేశం పార్టీలో వచ్చిన భావజాల మార్పు దాన్ని బీజేపీకి సహజ మిత్రపక్షంగా మార్చింది. కాకుల్ని కొట్టి గద్దలకు వేయడం ఆ పార్టీ ఆర్థిక సిద్ధాంతంగా మారింది. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిజాం షుగర్స్, ఆంధ్ర పేపర్, ఆల్విన్, రిపబ్లిక్ ఫోర్జ్ తదితర 56 ప్రభుత్వ రంగ సంస్థలను చంద్రబాబు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడమో, మూసివేయడమో చేశారు. ప్రైవేట్ వ్యక్తులు బాగా బలిస్తే... వారి దగ్గర నుంచి జారిపడే చిల్లరతో పేదలు బతి కేస్తారనే ట్రికిల్‌డౌన్ ఆర్థిక సిద్ధాంతం చంద్రబాబుది. భారత రాజ్యాంగం కోరుకున్న పేదల సాధికారతతో ఈ ఆర్థిక సిద్ధాంతా నికి సాపత్యం కుదరదు.

పేద వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యనూ, వైద్యాన్నీ ఆయన అందనీయలేదు. కనీస వైద్య సేవలు కూడా ఉచితంగా అందడానికి వీల్లేదని యూజర్ ఛార్జీలను ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదే! వరస కరువుకాటకాలతో, నకిలీ ఎరువులు, పురుగుల మందుల వాడకంతో చితికిపోయిన రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వడానికి వీల్లేదని ఆయన చెప్పిన పాఠాలు ఎప్పటికీ తెలుగు ప్రజలు మరిచిపోరు. విభజిత రాష్ట్ర ముఖ్య మంత్రిగా కూడా ఈ ఆర్థిక విధానాలకే ఆయన కట్టుబడి ఉన్నారు. ఆర్థిక రంగంలోనే కాదు, సామాజిక రంగంలోనూ ఆయన భావజాలానికీ, మనుస్మృతికీ మధ్యన పెద్దగా తేడాలుం డవు. తన కులతత్వ ఆలోచనలు, పురుషాహంకార అభిప్రాయా లను దాచుకోవడం కూడా ఆయనకు సాధ్యపడలేదు. విభజిత రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీల తోకలు కత్తిరిస్తానని ఆయన బహిరంగంగానే బెదిరించారు. 'ఎస్సీ కులాల్లో పుట్టా లని ఎవరు కోరుకుంటార'ని ప్రెస్‌మీట్‌లోనే ఈసడించు కున్నారు. 'న్యాయస్థానాల్లో జడ్జీ పదవులకు బీసీలు పనికిరా రం'టూ కేంద్రానికి లేఖలు రాశారు. 'కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా' అని తన మనువాద భావాలను బయటపెట్టుకున్నారు.

ఈ మనువాద రాజకీయాలకు పూర్తి భిన్నంగా గడిచిన ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగింది. భారత రాజ్యాంగ లక్ష్యాల సాధన ఆశయంగా, సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా సాగిన ఆయన ఐదేళ్ల పరిపాలన దేశం ముందు ఒక ఆదర్శ నమూనాను ఆవిష్కరించింది. ఈ నమూనాపై జరిగిన విద్వేషపూరిత విష ప్రచారం బహుశా ప్రపంచంలోని ఏ దేశంలో కూడా ఎప్పుడూ

ఈ మనువాద రాజకీయాలకు పూర్తి భిన్నంగా గడిచిన ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగింది. భారత రాజ్యాంగ లక్ష్యాల సాధన ఆశయంగా, సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా సాగిన ఆయన ఐదేళ్ల పరిపాలన దేశం ముం దు ఒక ఆదర్శ నమూనాను ఆవిష్కరించింది. ఈ నమూ నాపై జరిగిన విద్వేషపూరిత విష ప్రచారం బహుశా ప్రపంచంలోని ఏ దేశంలో కూడా ఎప్పుడూ జరిగి ఉండదు. సమాజంలోని పేదవర్గాల సంక్షేమానికీ, మధ్య తరగతి కలల సాకారానికీ, మహిళల సాధికారతకూ మనువాద సంపన్న వర్గాలు మనస్ఫూర్తిగా సహకరిం చవు. ఈ వర్గాలను చంద్రబాబు ఏకం చేసుకున్నారు. వారి వద్దనున్న సకల అస్త్రశస్త్రాలు, హంగు ఆర్భాటాలతో యుద్ధానికి దిగారు. విద్వేషపు విషవాయువులతో కార్పెట్ బాంబింగ్ చేశారు. ఒక్కో నియోజకవర్గం ఒక్కో భోపాల్ మాదిరిగా విషవాయువులతో ఉక్కిరి బిక్కిరైంది.

విష ప్రచారాన్ని కొంతమందైనా నమ్మి ఉండవచ్చు. అరచేతిలో చూపెట్టిన వైకుంఠానికి మరికొంతమంది మోసపోయి ఉండవచ్చు. వోట్ ఫర్ డెమోక్రసీ (వీఎఫ్‌డీ), అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) సంస్థలు బల్లగుద్ది చెబుతున్నట్టుగా ఈవీఎమ్‌లలో మాయాజాలం జరిగి ఉండవచ్చు. ఈ మాయాజాలంలో దేశంలోనే అత్యధికంగా యాభై లక్షల ఓట్లు ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నట్టు వీఎఫ్‌డీ వాదిస్తున్నది. కారణమేదైనా చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. అలవాటు ప్రకారం చేతిలోని వైకుంఠాన్ని చెట్టెక్కించారు. ముసుగు చీల్చుకొని మనువాదం బయటకొచ్చింది.

జరిగి ఉండదు. సమాజంలోని పేదవర్గాల సంక్షే మానికీ, మధ్య తరగతి కలల సాకారానికీ, మహిళల సాధికా రతకూ మనువాద సంపన్న వర్గాలు మనస్ఫూర్తిగా సహకరిం చవు. ఈ వర్గాలను చంద్రబాబు ఏకం చేసుకున్నారు. వారి వద్ద నున్న సకల అస్త్ర శస్త్రాలు, హంగు ఆర్భాటాలతో యుద్ధానికి దిగారు. విద్వేషపు విషవాయువులతో కార్పెట్ బాంబింగ్ చేశారు. ఒక్కో నియోజకవర్గం ఒక్కో భోపాల్ మాదిరిగా విష వాయువులతో ఉక్కిరి బిక్కిరైంది.

విష ప్రచారాన్ని కొంతమందైనా నమ్మి ఉండవచ్చు. అరచేతిలో చూపెట్టిన వైకుంఠానికి మరికొంతమంది మోస పోయి ఉండవచ్చు. వోట్ ఫర్ డెమోక్రసీ (వీఎఫ్‌డీ), అసోసి యేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) సంస్థలు బల్లగుద్ది చెబుతున్నట్టుగా ఈవీఎమ్‌లలో మాయాజాలం జరిగి ఉండ వచ్చు. ఈ మాయాజాలంలో దేశంలోనే అత్యధికంగా యాభై లక్షల ఓట్లు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నట్టు వీఎఫ్‌డీ వాదిస్తున్నది. కారణమేదైనా చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. అలవాటు ప్రకారం చేతిలోని వైకుంఠాన్ని చెట్టెక్కించారు. ముసుగు చీల్చు కొని మనువాదం బయటకొచ్చింది.

మహిళా సాధికారతపై దాడి జరిగింది. 'అమ్మ ఒడి', 'చేయూత' వగైరా పథకాలు ఆగిపోయాయి. పేద విద్యార్థుల నాణ్యమైన చదువుపై దాడి జరిగింది. జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజనం, రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన తదితర కార్యక్రమాలు పట్టాలు తప్పాయి. 'ఫ్యామిలీ డాక్టర్' మాయ మయ్యాడు. 'ఆరోగ్యశ్రీ'నీ నీరుకార్చారు. పాలనా వికేంద్రీకర ణకు చాపచుట్టారు. వలంటీర్ వ్యవస్థ మాయమైంది. ఆర్బీకేల సేవలు ఆవిరయ్యాయి. విత్తనాల కోసం ఐదేళ్ల తర్వాత రైతులు మళ్లీ క్యూలైన్లలో రోజుల తరబడి నిలబడుతున్నారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ వైద్యశాలలపై ప్రైవేటీ కరణ కత్తి వేలాడుతున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర రహదారులపై సైతం టోల్ వసూలుకు రంగం సిద్ధమైంది. రాజ్యాంగ లక్ష్యాలపై వరసగా దాడులు జరుగుతున్నాయి. అంబే డ్కర్ స్మృతివనంపై జరిగిన దాడిని ఒక ప్రతీకాత్మక దాడిగానే పరిగణించాలి. విజయవాడ నడిబొడ్డున ఆకాశమెత్తు అంబేడ్క రుడి మహాశిల్పాన్ని జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారు. ఇది ఆంధ్రా మనువాదుల్లో కడుపు మంటకు కారణమైంది. నలభ య్యేళ్ల నాటి కారంచేడు కండకావరం తిమ్మిరి ఇంకా వదల్లేదు. జగన్‌మోహన్‌రెడ్డి పేరును తొలగించి కొంత ఆనందాన్ని పొంది ఉండవచ్చు. ముందు ముందు మరిన్ని దాడులు జరగవచ్చు. ఆ దాడుల అసలు లక్ష్యం – భారత రాజ్యాంగం మాత్రమే!

vardhelli1959@gmail.com

అరుణాశయ బుద్ధమూర్తి




తెలకపల్లి రవి

బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం అగ్రనాయకుడు బుద్ధదేవ్ భట్టాచార్య మృతి ప్రగతిశీల రాజకీయాలు, ప్రజా స్వామిక విలువలు కోరుకునేవారందరికీ విచారం కలిగించింది. రాజకీయ విభేదా లకు అతీతంగా ఆయనకు నేతలు నివాళు లర్పించారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన నిబద్ధత, నిజాయితీ, నిరాడం బరత్వం, నిష్కపటత్వం వంటి విశిష్టతలను వారు గుర్తు చేసు కుంటున్నారు. దేశంలో కీలకమైన బెంగాల్ వంటి పెద్ద రాష్ట్రానికి పదకొండేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా సాదాసీదా అపార్ట్‌మెం ట్‌లోనే ఆఖరి దాకా జీవితం గడిపిన ఆదర్శం ఆయనది. కమ్యూ నిస్టు ఉద్యమం సృష్టించిన త్యాగధనులలో మూడవ తరానికి చెందిన బుద్ధదేవ్ ప్రెసిడెన్సీ కాలేజీలో సాహిత్యం చదువుకుని విద్యార్థి సంఘాల ద్వారా 1966లో వామపక్ష ఉద్యమంలో ప్రవే శించారు.

1977లో తొలి వామపక్ష ప్రభుత్వంలో సమాచార, సాంస్కృ తిక మంత్రిగా చేరిన ఆయన 1982లో ఓడిపోయినా 1987లో మళ్లీ గెలిచి బాధ్యతలు చేపట్టారు. 1996లో జ్యోతిబాసు అనా రోగ్యం తర్వాత కీలకమైన హోంశాఖ బాధ్యతలు నిర్వహించారు. 23 ఏళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగి దేశంలోనే కొత్తరికార్డు నెలకొల్పిన మహానాయకుడు జ్యోతిబాసు తర్వాత వామపక్ష కూటమి భవిష్యత్తు ఏమవుతుందనే సవాళ్లకు సమర్థమైన సమాధానంగా బుద్ధదేవ్ నిలిచారు. 2000 నుంచి పదకొండేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1985 నుంచి కేంద్ర కమిటీ, తర్వాత పొలిట్‌బ్యూరో సభ్యుడుగా సీపీఎంలో ముఖ్యపాత్ర పోషించారు. యువమంత్రిగా, డివైఎఫ్ఐ నాయకుడుగా 1979లో ఆయన వరంగల్‌లో ఉమ్మడి రాష్ట్ర తొలి మహాసభలకు రావడం ఈ రచయితకు గుర్తుంది. పాతికేళ్ల తర్వాత 2005లో అదే వరం గల్‌లో సీపీఎం మహాసభలలో బుద్ధదేవ్ చేసిన కీలక ప్రసంగంలో అప్పటికి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ మత తత్వ రాజకీయాలపై నిశిత విమర్శలు అనువదించాను కూడా! ''గుజరాత్‌లో జరిగిన దారుణాలకు సాటి ముఖ్యమంత్రిగా నేను సిగ్గుపడుతున్నాను'' అని అప్పుడాయన అన్నారు. మృదుభాషిగా పేరొందిన బుద్ధదేవ్ రాజకీయ విషయాల్లో అంత నిక్కచ్చిగా ఉండేవారు.

నివాళి



బుద్ధదేవ్ భట్టాచార్య (1944-2024)

బుద్ధదేవ్ భట్టాచార్య హయాంలో తొలి రెండు ఎన్నికల్లోనూ ఫ్రంట్ విజయాలు కొత్త చరిత్ర సృష్టించాయి. 2006 ఎన్నికలలో వామపక్షాలకు 294కు 235 స్థానాలు వచ్చాయి. దానికన్నా ముందు 2004 లోక్‌సభ ఎన్నికలలోనూ 35 స్థానాలు వచ్చాయి. పార్లమెంటులో మొత్తం 60 స్థానాలతో వామపక్షాలు, అందులో 42 సీట్లతో సీపీఎం పాత్ర, ప్రభావాలు శిఖరాగ్రానికి చేరాయి. ఆ మద్దతే లేకపోతే కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వమే ఉండేది కాదు. కాంగ్రెస్ ఆ రాజకీయ సందేశాన్ని సవ్యంగా అర్థం చేసుకుని ఉంటే... అణు ఒప్పందం చిచ్చు పెట్టకపోతే చరిత్ర మరోలా ఉండేది.

బుద్ధదేవ్ సైద్ధాంతికంగా కొత్తపుంతలు తొక్కుతున్నారనీ, దార్శనికతతో పిడివాదాన్ని వదిలేశారనీ ఒక వైపున లేనిపోని పొగడ్తలు... మరోవైపున భూములు లాక్కొంటున్నారనే ప్రచారా లకు బడా మీడియా వేదికైంది. సరళీకరణ విధానాలను, భూ దోపిడీని వ్యతిరేకించినవే వామపక్షాలు కాగా ఆ ముద్రతో వాటిపైనే దాడి చేయడం బూర్జువా వర్గాల వ్యూహమైంది. వామపక్ష ఫ్రంట్ టార్గెట్‌గా సింగూరు, నందిగ్రామ్ ఘటన లపై అదేపనిగా ప్రచారాలు జరిగాయి. సింగూర్‌లో టాటా కార్ల ఫ్యాక్టరీ దాదాపు పూర్తవుతుంటే దాన్ని అడ్డుకోవడానికి ఆ రోజుల్లో మమతా బెనర్జీ చేసిన హడావిడి మర్చిపోరానిది. కాంగ్రెస్, మమతా బెనర్జీ బుద్ధదేవ్ ప్రభుత్వాన్ని ఓడించడమే పరమార్థంగా వ్యవహరించాయి. మావోయిస్టు పార్టీ కూడా గొంతు కలిపింది. వాటిలో కొన్ని తప్పొప్పులు లేవని కాదు గాని ప్రజలకు ఉపాధి పెంచాలన్నదే బుద్ధదేవ్ సంకల్పంగా ఉండేది. ఆ పరిణామాలపై చాలా సమీక్షలే జరిగాయి. అనేక అధికారిక నివేదికలు కూడా వచ్చాయి. ఇప్పుడు వాటిని సాకల్యంగా చూస్తే ఎవరికైనా పూర్తి నిజాలు తెలుస్తాయి. ''టాటాలే బెంగాల్ నుంచి తరలిపోవడం వల్ల రాష్ట్రానికి చెప్ప లేని నష్టం జరిగింది. నేను ఎక్కడ తప్పు చేశానా అని కొన్నిసార్లు ఆశ్చర్యం కలుగుతుంటుంది. భూ సేకరణే తప్పా లేక భూ సేకరణ జరిగిన విధానమా? నేను ప్రతిపక్షాలపై మరీ మెతగ్గా వ్యవహరించానా? ఆ అనుభవాల నుంచి మనం పాఠాలు తీసు కోవాలి'' అని ఆయన చెప్పారు.

బుద్ధదేవ్, జ్యోతిబాసు వంటివారు భద్రలోక్ అనీ, మమతా దీదీ ప్రజల మనిషని ప్రచారం చేసిన వారే ఇప్పుడు ఆమె నిరం కుశ పోకడలపై విరుచుకుపడుతున్నారు. మోదీ ఏకపక్షపాలన ముదిరాక ఆమె కూడా అనేక రాజకీయ విన్యాసాలతో ఉనికి కాపాడుకుంటున్నారు. బుద్ధదేవ్ మాత్రం 'మోదీ హటావో, మమతా హటావో' నినాదంతోనే రాజకీయ జీవితం ముగించారు. 34 ఏళ్ల పాటు పాలించిన వామపక్ష ప్రభుత్వం 2011లో ఓడి పోయాక నిర్బంధాలు తట్టుకుని బుద్ధదేవ్ గట్టిగా నిలబడ్డారు. ఆరోగ్యం సహకరించినంతవరకూ సమావేశాలలో, సభలలో పాల్గొంటూ, ఉద్యమాన్ని నిలబెట్టడంలో తన పాత్ర నిర్వహిసూ వచ్చారు. 2011లో ఓడిపోయిన తన నియోజకవర్గమైన జాదవ్ పూర్‌లో 2017లో పెద్ద మెజార్టీతో సీపీఎం అభ్యర్థినే గెలిపించు కోగలిగారు. ఆయన భార్య మీరా భట్టాచార్య, కుమారుడు సుచేతన్ కూడా ఆశయాల బాటలో తోడుగా నిలిచారు. ఎవరు ఎంత చెప్పినా పామ్ అవెన్యూలోని తన నిరాడంబర 'టు బెడ్ రూమ్ ఫ్లాట్' నివాసాన్ని మార్చుకోవడానికి బుద్ధదేవ్ ఒప్పు కోలేదు. ప్రభుత్వంలో ఉన్నప్పటికీ పాత అంబాసిడర్ కారునే ఆఖరు వరకూ ఆయన వాడారు.

2023లో మోదీ ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటిస్తే తీసుకోవడానికి నిరాకరించారు. అనారోగ్యంలో పరా మర్శించే పేరిట మమతా బెనర్జీ లేదా అప్పటి గవర్నర్ జగదీప్ ధన్‌ఖడ్ వంటివారు రాజకీయాలు చేయబోతే సాగనివ్వలేదు. ఇవన్నీ ఆయన వ్యక్తిత్వ ఒరవడికి అద్దం పడతాయి. ఆయన మరణానంతరం అధికారిక గన్ సెల్యూట్‌ను కూడా కుటుంబ సభ్యులు నిరాకరించారు.

కళా, సాహిత్య రంగాల్లో బుద్ధదేవ్ భట్టాచార్య కృషిని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆయన రచయిత, కవి, నాటకకర్త కూడా! ఇన్ని రాజకీయాల సిద్ధాంత ఘర్షణల మధ్యనా టాగోర్ కవితలను 500 దాకా కంఠోపాఠంగా చెప్పేవారట! సంక్లిష్టమైన ఆధునిక రచయితలు కాఫ్కా, మార్క్వెజ్ వంటి వారి రచనలను ఆయన బెంగాలీలోకి అనువదించారు. సమాంతర చిత్రాలకు పేరెన్నికగన్న కొల్‌కతాలో నందన్ కానన్ కళాభవన్ పేరిట ఒక శాశ్వత వేదికను ఏర్పాటు చేయడానికి మంత్రిగా చొరవ తీసుకున్నారు. ప్రసిద్ధ బెంగాలీ రచయిత సుకాంత భట్టాచార్య ఆయన బాబాయి. తన ఆత్మకథను రెండు భాగాలుగా వెలువ రించారు బుద్ధదేవ్. 'ఫిర్‌దేఖా', 'ఫిర్‌దేఖా 2' అనే ఆ రెండు సంపుటాల్లో జీవితాన్ని రాజకీయ పాలనానుభవాలను నెమరు వేసుకున్నారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా బెంగాలీలు ఆయనను ఎంత ప్రేమించారు, దేశం ఎంత గౌరవిం చింది అనడానికి అంతిమఘట్టంలో ప్రదర్శితమైన గౌరవాభిమా నాలే నిదర్శనం.

వ్యాసకర్త సీనియర్ సంపాదకులు, విశ్లేషకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

ఎక్స్‌పైరీ సెలైన్ ఎక్కించిన ఇద్దరిపై వేటు

మరో ఐదుగురికి మెమోలు జారీ



ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ రోగికి ఎక్స్‌పైర్ అయిన సెలైన్ ఎక్కించిన ఘటనలో ఇద్దరు ఉద్యోగులపై వేటు పడింది. వారిని సస్పెండ్ చేస్తూ శనివారం కలెక్టర్ అభిలాష అభినవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఖానాపూర్ ఆస్పత్రిలో శుక్రవారం జరిగిన ఘటనపై కలెక్టర్ ఆదేశం మేరకు జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ రాజేందర్, డీసీహెచ్‌ఎస్ సురేశ్ ఆధ్వర్యంలో అదే రోజురాత్రి విచారణ జరిపారు. వారి నివేదిక ఆధారంగా ఫార్మసిస్ట్ సునీత, స్టాఫ్‌నర్స్ చంద్రకళను కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఇదే ఘటనకు సంబంధించి ఆస్పత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వంశీ మాధవ్, ఫార్మసిస్ట్‌లు శ్రీనివాసచారి, విజయ్‌కుమార్, వెంకటేశ్, కల్యాణ్‌కు మెమో జారీ చేశారు. వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణ, వైద్యసేవలను మెరుగు పరిచేందుకు అంతర్గత కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రెచ్చిపోయిన పిచ్చి కుక్కలు

ముగ్గురు చిన్నారులు, 4 జీవాలకు తీవ్ర గాయాలు



గాయాలతో ప్రావీణ్య, మేకల జై

దుబ్బాక టౌన్: పిచ్చికుక్కలు రెచ్చిపోయిన ఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఈదారపు ప్రావీణ్య (8), మేకల జై (8) పిట్ల మనుశ్రీ (3) వారి ఇళ్ల వద్ద ఆడుకుంటుండగా, ఒక్కసారిగా పిచ్చి కుక్కల గుంపు వారిపై దాడి చేసి పిల్లల పిక్కలు, వీపు, చేతులను తీవ్రంగా గాయపరిచాయి. అలాగే అదే గ్రామానికి చెందిన పెనుకుల నర్సింలు, మంగలి రాజు, నందగారి రాజేశ్వరి, మంగళి భిక్షపతికి చెందిన గేదెలు, దూడలపై సైతం దాడి చేశాయి.

రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా గణపతిరెడ్డి



గణపతిరెడ్డి

హసన్‌పర్తి: తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన పాడి గణపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో శనివారం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. తనఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులకు గణపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నెలాఖరుకల్లా భారీగా వరి సాగు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నీటినిల్వలతో కళకళలాడుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో ఈ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టులో వరి సాగు భారీగా పెరుగుతుందని, రైతులు కూడా పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించింది. నెలాఖరు కల్లా ఆయకట్టు ప్రాంతంలోని సాగు పనులు వేగవంతమవుతాయని పేర్కొంది. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటి విడుదల కూడా పెరుగుతుందని, దీంతో ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో పంటల సాగు మరింత పెరుగుతుందని ప్రకటనలో వెల్లడించింది.

నాటక రచయిత 'పల్లేటి' కన్నుమూత



కడప కల్చరల్: తెలుగునాట సుప్రసిద్ధ నాటకకర్త.. ఉమ్మడి వైఎస్సార్ జిల్లాకు చెందిన పల్లేటి లక్ష్మీ కులశేఖర్ (70) శుక్రవారం రాత్రి కన్ను మూశారు. రైల్వేకోడూరులో నివాసముంటున్న ఆయన గుంటూరు నుంచి వస్తూ మార్గమధ్యంలో గుండెపోటుతో కన్ను మూసినట్లు సమాచారం. తెలుగునాట పల్లేటి లక్ష్మీకులశేఖర్ దాదాపు అన్ని ప్రక్రియల్లో రచనలు చేశారు. రేడియో నాటకాలు, రూపకాలు, టీవీలు, సినిమాలకు కథలు, పాటలు, సీరియళ్లు ఇలా దాదాపు 250కి పైగా రచనలు చేశారు. 88 నంది అవార్డులు సాధించిన ఆయన వ్యక్తిగతంగా పది నందులు పొందారు. ప్రతిష్టాత్మక హంస (కళారత్న) అవార్డు, ఎన్టీఆర్ అవార్డు, గురజాడ, పైడి లక్ష్మయ్య, గరుడ అవార్డులు సాధించారు. పలువురు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శనివారం ఆయన భౌతికకాయాన్ని కడప రిమ్స్ వద్దగల కొత్తసమాధుల తోటలో ఖననం చేశారు. కాగా పల్లేటి లక్ష్మీకులశేఖర్ మృతి చెందడం పట్ల మాజీమంత్రి ఆర్కే రోజా సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు నాటక రంగానికి తీరని లోటని, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చింతమడకలో ఇళ్లను పూర్తిచేయండి

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

సాక్షి ఎఫెక్ట్



సాక్షి, హైదరాబాద్: తక్షణమే చింతమడకలో పర్యటించి ఆగిపోయిన రెండు పడక గదుల ఇళ్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత గ్రామం చింతమడకలో డబుల్ బెడ్రూం ఇళ్లు పూర్తికాక పలువురు బావుల వద్ద గుడిసెలు వేసుకుని బతుకుతున్న తీరును వివరిస్తూ రెండు రోజుల క్రితం సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఆ గ్రామంలో అవసరమైన వారికి ఇళ్లను నిర్మించి ఇస్తామని ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉన్న ఇల్లు పీకి పందిరి వేసినట్టుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహారం సాగిందని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తానని పేదోళ్ల ఇళ్లను కూల్చి ఇప్పటివరకు నిర్మించలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో దాదాపు 60 నుంచి 70 కుటుంబాలు ఉన్న ఇంటిని, గుడిసెలను కోల్పోయి రోడ్డున పడ్డాయి. పలువురు పేదలు పొలంగట్ల దగ్గర గుడిసెలు వేసుకున్నారు. మరి కొంతమంది ఇతర ప్రాంతాలకు వలసపోయారు. ఇళ్ల కోసం ఐదేళ్లుగా కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసినా వారికి ఇల్లు మంజూరు కాలేదు. దీంతో 'కొత్త ఇల్లు రాలేదు.. ఉన్న గుడిసె పోయింది' అంటూ వారు ఆవేదన చెందారు.

అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు

▶ మొదటి పేజీ తరువాయి

రాజ్యసభ, లోక్‌సభ, శాసనసభ, శాసనమండలి సభ్యులందరికీ లేఖలు రాసి విధివిధానాల రూపకల్పనలో వారి నుంచి సూచనలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే డాక్టర్ ఎన్.సి.సక్సేనా కమిషనర్‌గా, సుప్రీంకోర్టు స్పెషల్ కమిషనర్ హర్ష మందర్ సభ్యుడిగా ఉన్న సక్సేనా కమిటీ సిఫారసులను కొత్త రేషన్ కార్డుల మంజూరీలో పరిగణనలోకి తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీలో అధికారుల బృందం ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డుల జారీలో అవలంబిస్తున్న విధివిధానాలను అధ్యయనం చేసిందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వచ్చిన వారికి రెండు చోట్లా తెల్లకార్డులు ఉన్నట్లు తేలిందని, అటువంటి వారికి ఒకేచోట కార్డు ఉండేలా ఆప్షన్ ఇవ్వాలనే ప్రతిపాదనపై ఉపసంఘం చర్చించినట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త తెల్ల రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు ఇవ్వడంతో 10 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు ఉత్తమ్ చెప్పారు.

పురపాలికలకు అందని రూ. 2,500 కోట్లు

- మ్యుటేషన్ ఫీజు, ట్రాన్స్‌ఫర్ డ్యూటీలో వాటా విడుదల చేయని ప్రభుత్వం
- నిధుల్లేక ప్రజలకు కనీస సేవలు అందించలేకపోతున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు



సాక్షి, హైదరాబాద్: నిధుల్లేక ప్రజలకు కనీస సేవలు కూడా చేయలేకపోతున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు ప్రభుత్వం నుంచి దక్కాల్సిన సాయం అందడం లేదు. పట్టణాలు, నగరాల్లో ఇళ్లు, స్థలాల క్రయవిక్రయాలతోపాటు కుటుంబ వారసత్వ పంపకాల సమయంలో రిజిస్ట్రార్లు మ్యుటేషన్ ఫీజుల రూపంలో ఫీజు వసూలు చేస్తారు. అలాగే భూ హక్కుల బదిలీ కింద ట్రాన్స్‌ఫర్ డ్యూటీలు, సేవా పన్నులు సైతం కట్టించుకుంటారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేసినప్పటికీ, ఇందులో మ్యుటేషన్ ఫీజు, ట్రాన్స్‌ఫర్ డ్యూటీలకు సంబంధించి ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఏటా వాటా ఇవ్వాలి. అయితే 2021 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు పురపాలికలకు రావాల్సిన రూ. 2,500 కోట్ల విలువైన మ్యుటేషన్ ఫీజు, ట్రాన్స్‌ఫర్ డ్యూటీలు విడుదల కాలేదు. దీంతో పట్టణాల్లో ఎన్ని భూ లావాదేవీలు జరుగుతున్నా ఆయా మున్సిపాలిటీలకు పైసా లాభం ఉండట్లేదు. కొన్ని పురపాలికల్లో కాలువల్లోని పూడిక తీయడానికి, చెత్త ఎత్తే ట్రాక్టర్లకు డీజిల్ పోయించడానికి కూడా డబ్బుల్లేని పరిస్థితి నెలకొంది.

మ్యాచింగ్ గ్రాంట్ రూ. 800 కోట్లు

స్థానిక సంస్థలను పరిపుష్టం చేసేందుకు కేంద్రం ఏటా ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తూ వస్తోంది. 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం ఆయా పట్టణ పాలకమండళ్లకు రూ. 800 కోట్లు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ రూ. 800 కోట్లు ఇంకా విడుదల కాలేదు. ఈ మొత్తం విడుదలై యుటిలైజేషన్ సర్టిఫికెట్ (యూసీ) పంపిస్తేనే తిరిగి మున్సిపాలిటీలకు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పట్టణ ప్రగతి కింద ప్రతి మున్సిపాలిటీలో దోబీఘాట్ల నిర్మాణానికి గత ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ మేరకు చాలా మున్సిపాలిటీల్లో పనులు పూర్తయ్యాయి. కొన్ని చోట్ల మధ్యలోనే నిలిచిపోయాయి. అయితే దోబీఘాట్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టణాలకు రూ. 282 కోట్లు రావలసి ఉంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పాలక మండళ్లు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

ఆ కాలేజీల్లో కేటాయింపులపై రగడ!

- ఎస్సీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ల కేటాయింపులపై విమర్శలు
- మూకుమ్మడిగా 'డిస్ లొకేషన్'పై వివాదం
- మల్టీ జోన్–1 నుంచి మల్టీ జోన్–2కు పెద్ద సంఖ్యలో డిగ్రీ లెక్చరర్ల కేటాయింపు
- డిప్యుటేషన్ రద్దయినా సొసైటీ కార్యాలయాన్ని వదలని కొందరు ఉద్యోగులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ(టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్) పరిధిలో ఇటీవల జరిగిన డిగ్రీ లెక్చరర్ల కేటాయింపులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద సంఖ్యలో డిగ్రీ లెక్చరర్లను రాత్రికి రాత్రే మల్టీజోన్–1 నుంచి డిస్‌లొకేట్ చేస్తూ మల్టీజోన్–2కు కేటాయించడం వివాదాస్పదమవుతోంది. కేవలం ఐదు కాలేజీల నుంచి దాదాపు నలభై మంది డిగ్రీ లెక్చరర్లు మల్టీజోన్–1 నుంచి మల్టీజోన్–2కు కేటాయిస్తూ టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ గత నెల జూలై 19, 24, 29 తేదీల్లో ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వీరంతా మల్టీ జోన్–2లో వారికి కేటాయించిన చోట విధుల్లోకి చేరుతున్న నేపథ్యంలో అసలు వీరంతా ఏయే కారణాలతో డిస్‌లొకేట్ అయ్యారనే అంశం ఇప్పుడు గురుకుల ఉద్యోగ సంఘాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఆన్‌లైన్‌లో కాకుండా మాన్యువల్‌లో ఎందుకు?

టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ పరిధిలో ఉద్యోగ కేటాయింపులన్నీ ఇదివరకు కార్యదర్శిగా పనిచేసిన రోనాల్డ్‌రోస్ సమయంలో జరిగాయి. అప్పట్లో ఉద్యోగ కేటాయింపులన్నీ గజిబిజిగా జరగడంతో వాటిని సరిదిద్దే క్రమంలో డిస్‌లొకేషన్ చేస్తున్నట్లు గురుకుల అధికారులు చెబుతున్నారు. అయితే ఈ ప్రక్రియను ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించకుండా మాన్యువల్ పద్ధతిలో చేయడంతో పెద్ద ఎత్తున తప్పులు జరిగినట్లు సొసైటీ ఉద్యోగులు మండిపడుతున్నారు.

ఓ సంఘం నేతలకే ప్రాధాన్యం?

సొసైటీ కార్యాలయంలో ఉద్యోగుల కేటాయింపులు చేసే విభాగంలోని అధికారుల్లో కొంతమంది.. ఓ ఉద్యోగ సంఘానికి చెందిన వారు కావడంతో కేటాయింపుల ప్రక్రియలో పారదర్శకత లోపించిందనే ఆరోపణలు ఉన్నాయి. భూపాలపల్లి, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్, కరీంనగర్, జగిత్యాల డిగ్రీ కాలేజీల నుంచి 40 మంది లెక్చరర్లను మల్టీజోన్–1 నుంచి మల్టీజోన్–2కు కేటాయించడం... వీరికి గ్రేటర్ హైదరాబాద్ చుట్టు పక్కలున్న కాలేజీల్లోనే పోస్టింగ్ ఇవ్వడంపైన ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఒక్కో లెక్చరర్ నుంచి భారీ మొత్తంలో దండుకున్న కొందరు అధికారులు ఈ ఘనకార్యం చేశారంటూ ఉద్యోగ సంఘాల నేతలు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఓ ఉద్యోగ సంఘం నేతలకే పోస్టింగ్ విషయంలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్న విమర్శలున్నాయి.

ఆ తొమ్మిది మందికి నచ్చిన చోట పోస్టింగ్

ఎస్సీ గురుకుల సొసైటీలో డిప్యుటేషన్లను సొసైటీ కార్యదర్శి ఇటీవల రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సొసైటీ కార్యాలయంలో పనిచేస్తున్న 12 మందిని వారి సొంత స్థానాలకు పంపుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ ఇందులో తొమ్మిది మంది ఉద్యోగులకు నచ్చినచోట పోస్టింగ్ ఇచ్చారన్న విమర్శలు వస్తున్నాయి. ఓ ఉద్యోగికి ఏకంగా మహిళా విద్యా సంస్థలో పోస్టింగ్ ఇవ్వడాన్ని ఉద్యోగులు తప్పుపడుతున్నారు. మహిళా విద్యా సంస్థలో కేవలం మహిళలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలి. తప్పని పరిస్థితుల్లో అయితే పదవీ విరమణకు దగ్గరగా ఉన్న వారికి అవకాశం కల్పించాలి. కానీ కనీస నిబంధనలు పట్టించుకోకుండా పోస్టింగ్ ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పసికందు ఘటన కలచివేసింది: కొండా సురేఖ



ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో కుక్కలను పట్టుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

ఎంజీఎం: ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో పసికందు మృతదేహాన్ని శునకాలు పీక్కుతిన్న ఘటన తీవ్రంగా కలచివేసిందని దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. పసికందు మృతదేహాన్ని కుక్కలు ఎక్కడినుంచి తీసుకొచ్చాయో విచారించాలని ఆమె ఆదేశించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా వైద్యులు నిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎంజీఎం ఆస్పత్రి చుట్టుపక్కల సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రులు, బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ యంత్రాంగానికి సూచించినట్టు మంత్రి తెలిపారు. కాగా, మంత్రి ఆదేశాలతో బల్దియా సీఎంహెచ్‌వో రాజేశ్ నేతృత్వంలో ఎంజీఎం ఆవరణలో 12 కుక్కలను పట్టుకుని తరలించారు.

డేటా గోప్యతకు కఠిన చట్టాలు అవసరం



మాట్లాడుతున్న డా. మోహన్‌రెడ్డి. చిత్రంలో రీతా వశిష్ట్, రమాదేవి లంక, కృష్ణదేవరావు

కృత్రిమ మేధస్సుపై చర్చలో వక్తలు

సాక్షి, హైదరాబాద్: డేటా గోప్యత, పరిరక్షణకు కఠిన చట్టాలు చేయాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధస్సు(ఏఐ) వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ రంగంలో రాణించాలంటే నిరంతర అభ్యాసం అవసరమన్నారు. ''దేశంలో కృత్రిమ మేధస్సు చట్టం, న్యాయం'' అనే అంశంపై నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, లా కమిషన్ ఆఫ్ ఇండియా సహకారంతో శనివారం వర్సిటీలోని ఝున్‌ఝున్‌వాలా కాన్ఫరెన్స్ హాల్‌లో సదస్సును నిర్వహించారు. కృత్రిమ మేధస్సులో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిణామం.. చట్టానికి, న్యాయ వ్యవస్థకి మధ్య ఎలాంటి సంబంధం ఉండనుందనే అంశంపై ప్రభుత్వ విభాగాలు, విద్యా సంస్థలు, న్యాయ సాంకేతిక రంగం, పరిశ్రమలకు చెందిన పలువురు నిపుణులు చర్చించారు. ఈ చర్చకు నల్సార్ వేదిక కావడంపై వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కృష్ణదేవరావు హర్షం వ్యక్తం చేశారు. నాస్కామ్ మాజీ డైరెక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగంలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ రమాదేవి లంక, లా కమిషన్ ఆఫ్ ఇండియా సభ్యకార్యదర్శి డాక్టర్ రీతా వశిష్ఠ సహా పలువురు వక్తలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య

బీసీల సమగ్ర కులగణన వెంటనే చేపట్టాలి

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- బీసీ సత్యాగ్రహ దీక్షలో పలువురు వక్తల డిమాండ్

కవాడిగూడ: రాష్ట్రంలో సమగ్ర బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు.. తదితర డిమాండ్ల సాధనకు బీసీలు ఏకం కావాలని పలు పార్టీల నేతలు, బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీసీల సమగ్ర కులగణన చేపట్టాలనే డిమాండ్ తో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 'బీసీల సత్యాగ్రహ దీక్ష' నిర్వహించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకోసం అన్ని పార్టీలు ఐక్యంగా ముందుకు వచ్చి మద్దతు ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తామని హెచ్చరించారు.

ఆ పేరు కంటే ఎమ్మెల్సీ పదవి గొప్పది కాదు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తన దృష్టిలో బీసీ ఉద్యమమే ముఖ్యమని, ఆ తర్వాతనే సీఎం రేవంత్‌రెడ్డికి ప్రాధాన్యం ఇస్తానని వ్యాఖ్యానించారు. తీన్మార్ మల్లన్న పేరుకంటే ఎమ్మెల్సీ పదవి గొప్పది కాదనీ, బీసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అవసరమైతే తన ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేస్తానన్నారు. బీసీ జనసభ వ్యవస్థాపక అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడారు. అనంతరం సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నవారికి ఎంపీ ఆర్.కృష్ణయ్య నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.

తగ్గిన 'సాగు'పై అధికారుల ఆరా

'సాక్షి' కథనంపై స్పందించిన వ్యవసాయ శాఖ



మహబూబ్‌నగర్ రూరల్ మండలం మాచన్‌పల్లిలో రైతు వెంకటేశ్వర్‌రెడ్డి పొలంలో జీలుగ సాగును పరిశీలిస్తున్న ఏఈఓ హనీఫ్

మహబూబ్‌నగర్ (వ్యవసాయం): 'సాగు ఢమాల్.. రాష్ట్రంలో గణనీయంగా తగ్గిన సాగు విస్తీర్ణం' శీర్షికన 'సాక్షి' మెయిన్‌లో శనివారం ప్రచురితమైన కథనంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఈ కథనంలో వచ్చిన వివరాలను ఆరా తీయడంకోసం వ్యవసాయశాఖ.. మహబూబ్‌నగర్ జిల్లాలోని రైతు వద్దకు సంబంధిత అధికారులను పంపి వివరాలు సేకరించింది. 'సాక్షి'కి తన అభిప్రాయాన్ని తెలియజేసిన మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని మాచన్‌పల్లికి చెందిన రైతు మల్లు వెంకటేశ్వర్‌రెడ్డి వద్దకు ఏఈఓ ఎండీ హనీఫ్ వెళ్లి ఆయన పొలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. తనకు సొంతంగా నాలుగున్నర ఎకరాల పొలం ఉందని, దాంతోపాటు 20 ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుంటానని, ఇప్పటి వరకు వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో కేవలం మూడున్నర ఎకరాల్లో మాత్రమే వరి పంట సాగు చేశానని, మిగతా 17 ఎకరాల్లో పంట సాగు చేయడానికి భారీ వర్షాలు రాకపోవడమే కాకుండా బోర్లలో సరిపడా నీరు ఇంకా పెరగలేదని ఆ రైతు ఏఈఓకు వివరించారు. 17 ఎకరాలకు సరిపడా నారుమడి సిద్ధంగా ఉందని, భారీ వర్షం కోసం ఎదురు చూస్తున్నానని ఆయన తెలిపారు. కాగా మహబూబ్‌నగర్ జిల్లాలో పంటల సాగు ఇంత అధ్వానంగా ఉండటంపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెదవి విరిచినట్లు విశ్వసనీయ సమాచారం. అందుకే వాస్తవాలు తెలుసుకోవడానికి అధికారులను రైతుల వద్దకు పంపినట్లు తెలిసింది.

అనాథ మహిళ అంత్యక్రియలకు

ఊరంతా కదిలింది

25 ఏళ్ల క్రితం రాములమ్మను అక్కున చేర్చుకున్న రాంసానిపల్లి ● విరాళాలతో అంత్యక్రియలు పూర్తిచేసిన గ్రామస్తులు



రాములమ్మకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్తులు (ఇన్‌సెట్లో) రాములమ్మ(ఫైల్)

వట్‌పల్లి (అందోల్): కనిపెంచిన తల్లిదండ్రులనే వృద్ధాప్యంలో పోషణ భారమవుతుందని కన్న కొడుకులే రోడ్డున పడేయడం లాంటి ఘటనలు అనేకం చూస్తున్నాం. కానీ కేవలం గ్రామంలోని వారితో కలిసి బతికిన బంధానికే మృతి చెందిన ఓ అనాథ వృద్ధ మహిళకు గ్రామస్తులంతా కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా అందోలు మండల పరిధిలోని రాంసాన్‌పల్లిలో శనివారం చోటుచేసుకుంది. రాములమ్మ (80) 25 ఏళ్ల క్రితం నాందేడ్– అకోలా జాతీయ రహదారిపై వెళ్తూ అందోలు మండలం రాంసానిపల్లి గ్రామానికి చేరుకుంది. గ్రామచావిడిలో నివాసం ఉంటూ ఆ ఊరి బిడ్డలా మారిపోయింది. ఆమెకు ఆకలి వేసినప్పుడల్లా ఏ ఇంటికి వెళ్లినా లేదనకుండా కడుపునిండా భోజనం పెట్టి పంపించే వారు. పండుగలకు బట్టలు కూడా గ్రామస్తులే ఎవరో ఒకరు తీసుకువచ్చేవారు. రాములమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించింది. దీంతో ఆమెకు అనాథ శవంలా కాకుండా అందరూ ఉన్నవారిలా అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. గ్రామస్తులంతా విరాళాలు వేసుకొని ఎలాంటి లోటు కనిపించకుండా సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామానికి చెందిన హన్మంతు అనే వ్యక్తి తల కొరివి పెట్టాడు. ఈ అంత్యక్రియల్లో గ్రామస్తులంతా పాల్గొన్నారు.

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్

(విద్యా మంత్రిత్వశాఖ యొక్క స్వయంప్రతిపత్తి గల చట్టబద్ధమైన సంస్థ, భారత ప్రభుత్వం)
ఇండియా హాబిటాట్ సెంటర్, కోర్ 6A, 1వ అంతస్తు, లోధి రోడ్, న్యూఢిల్లీ -110003,
ఫోన్ 011-49412100, ఇమెయిల్: registrar-coa@gov.in, వెబ్‌సైట్: www.coa.gov.in

No.CA/15/2024/AE(PN)-1 తేది: 09-08-2024

బహిరంగ ప్రకటన

గమనిక: సాధారణ ప్రజానీకం, అన్ని మున్సిపాలిటీలు, అభివృద్ధి అధికారులు, విదేశీ ఆర్కిటెక్టులు, కన్సల్టెంట్లు, ప్రభుత్వ శాఖలు మరియు సంబంధితులు అందరూ.

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, ఆర్కిటెక్ట్స్ యాక్ట్, 1972 క్రింద ఏర్పాటు చేయబడిన భారత ప్రభుత్వ స్వయంప్రతిపత్తి గల చట్టబద్ధమైన సంస్థ. ఇది అర్హత కలిగిన నిపుణులను "ఆర్కిటెక్టులు"గా నమోదు చేయుటకు మరియు సమాజంలోని శ్రేయస్సును సంరక్షించే నిమిత్తం దేశంలో ఆర్కిటెక్చురల్ విద్య మరియు వృత్తి ప్రమాణాలను క్రమబద్ధం చేయుటకు ఆదేశించబడింది.

అర్హత కలిగిన వ్యక్తి మాత్రమే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌తో "ఆర్కిటెక్ట్"గా నమోదు చేసుకోవాలని మరియు ఇండియాలో ఆర్కిటెక్ట్ వృత్తిని చేపట్టుట కోసం అతను/ ఆమె మాత్రమే "ఆర్కిటెక్ట్" యొక్క శీర్షిక మరియు శైలిని ఉపయోగించాలని చట్టం ఆదేశిస్తోంది. స్థానిక అభివృద్ధి నియంత్రణ నిబంధనలు మరియు వివిధ ఇతర చట్టాలు & ప్రమాణాలను సక్రమంగా పాటిస్తూ, పౌరుల సౌకర్యం & జీవిత భద్రత కోసం భవనములను డిజైన్ చేయుటకు "ఆర్కిటెక్ట్" ప్రత్యేక పరిజ్ఞానం మరియు నైపుణ్యాలతో కఠినంగా శిక్షణకు ఇవ్వబడుతారు మరియు తీర్చిదిద్దబడుతారు. కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన ఆర్కిటెక్ట్స్ (ప్రొఫెషనల్ కండక్ట్) రెగ్యులేషన్స్, 1989 పరిధిలో "ఆర్కిటెక్ట్" ఉంటాడు మరియు అందువలన అతను/ఆమెచే నెరవేర్చబడిన వృత్తిపరమైన సేవల కొరకు తిరిగి జవాబుదారీగా ఉంటాడు

పైన తెలిపిన విషయాల దృష్ట్యా, భవనముల డిజైనింగ్ మరియు స్థానిక సంస్థల నుండి చట్టబద్ధమైన ఆమోదాలను పొందుటతో పాటు "ఆర్కిటెక్ట్" యొక్క వృత్తిపరమైన సేవలను వినియోగించుకోవాలని సాధారణ ప్రజలు మరియు సంబంధిత వ్యక్తులు/సమర్థ ప్రాధికారులందరికీ సూచించడమైనది.

ఆర్కిటెక్ట్‌లను నియమించడానికి ముందు "ఆర్కిటెక్ట్" యొక్క రిజిస్ట్రేషన్ స్టేటస్‌ను కౌన్సిల్ యొక్క వెబ్‌సైట్ **www.coa.gov.in** నుండి ధ్రువీకరించుకోవచ్చును.

ప్రజా ప్రయోజనార్థం జారీ చేయబడింది.

న్యూఢిల్లీ **రిజిస్ట్రార్**

విద్యుత్ విమానం వచ్చేస్తోంది...

ఏకధాటిగా 800 కి.మీ. ప్రయాణం ● 2030 నాటికి అందుబాటులోకి!

ప్రపంచమంతటా విద్యుత్ వాహనాల హవా పెరిగిపోతోంది. అదే బాటలో త్వరలో పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ విమానం కూడా రానుంది. ఒక్కసారి చార్జ్ చేస్తే 805 కిలోమీటర్ల దూరం వెళ్లగలిగేలా దీన్ని తయారు చేస్తున్నట్టు నెదర్లాండ్స్‌కు చెందిన ఎలిసియాన్ అనే స్టార్టప్ కంపెనీ ప్రకటించింది. ఈ9ఎక్స్‌గా పిలుస్తున్న ఈ విమానంలో 90 మంది ప్రయాణించవచ్చు. దీన్ని 2030 నాటికి వాణిజ్యపరంగా అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కంపెనీ చెబుతోంది. ''అప్పటికల్లా విద్యుత్ బ్యాటరీల సామర్థ్యం బాగా పెరుగుతుంది. కనుక మా విమానం ప్రయాణ రేంజ్, మోసుకెళ్లగలిగే ప్రయాణికుల సంఖ్య కూడా కచ్చితంగా పెరుగుతాయి'' అని కంపెనీ డిజైన్, ఇంజనీరింగ్ డైరెక్టర్ రేనార్డ్ డి వ్రైస్ వివరించారు. వీలైనంత తక్కువ బరువు, అదే సమయంలో పూర్తిస్థాయి భద్రత, గరిష్ట సామర్థ్యం ఉండేలా విమానాన్ని డిజైన్ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ''ఈ9ఎక్స్ చూసేందుకు 1960ల నాటి జెట్ మాదిరిగా ఉంటుంది. ఇందులో 8 ప్రొపెల్లర్ ఇంజన్లు, బోయింగ్ 737, ఎయిర్‌బస్ ఏ230లను కూడా తలదన్నేలా 42 మీటర్ల పొడవైన రెక్కలుంటాయి'' అని తెలిపారు. ఒక్కసారి మార్కెట్లోకి వచ్చిందంటే దేశీయంగా తక్కువ దూరాలకు తమ విమానమే బెస్ట్ ఆప్షన్‌గా మారుతుందని ధీమా వెలిబుచ్చారు. ''అంతేకాదు, వాయు, శబ్ద కాలుష్యం కారణంగా విమానాల రాకపోకలపై ఆంక్షలున్న ద్వితీయశ్రేణి నగరాలకు మా విమానం వరప్రసాదమే కాగలదు. పైగా ప్రయాణ సమయంలో విమానం లోపల ఎలాంటి శబ్దాలూ విన్పించవు. ఇది ప్రయాణికులకు చక్కని అనుభూతినిస్తుంది. ప్రస్తుత విమానాల్లో క్యాబిన్ లగేజీ పెద్ద సమస్య. మా విమానంలో క్యాబిన్ లగేజీ సామర్థ్యాన్ని బాగా పెంచడంపైనా డిజైనింగ్‌లో ప్రత్యేక దృష్టి పెట్టాం. అదనపు క్యాబిన్ లగేజ్ ప్రయాణికులకు బాగా ఆకట్టుకునే అంశంగా నిలుస్తుంది'' అని చెబుతున్నారు.

\- సాక్షి, నేషనల్ డెస్క్



అరగంటలో చార్జింగ్

ఎలక్ట్రిక్ వాహనం అనగానే ప్రధానంగా ఎదురయ్యే సమస్య చార్జింగ్. విపరీతమైన పోటీ నెలకొని ఉండే దేశీయ వైమానిక రంగంలో విమానం ఎంత త్వరగా తర్వాతి ప్రయాణానికి సిద్ధమవుతుందన్నది చాలా కీలకం. ముఖ్యంగా చౌక విమానయాన సంస్థలకు ప్రయాణికుల ఆదరణను నిర్ణయించడంలో దీనిదే కీలక పాత్ర. ''ఈ అంశంపైనా ఇప్పట్నుంచే దృష్టి సారించాం. అరగంటలోనే విమానం ఫుల్ చార్జింగ్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం'' అని వ్రైస్ చెప్పారు.

అదానీ అక్రమాల్లో సెబీ చీఫ్‌కు భాగస్వామ్యం

విదేశీ డొల్ల కంపెనీల్లో వాటాలు

● మరో బాంబు పేల్చిన హిండెన్‌బర్గ్



న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ కంపెనీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మరోసారి బాంబు పేల్చింది. పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ ఆర్థిక అవకతవకలతో సాక్షాత్తూ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ చైర్‌పర్సన్ మాధబీ పురీ బోచ్‌కు, ఆమె భర్త ధవళ్ బోచ్‌కు సంబంధముందని తీవ్ర ఆరోపణలు చేసింది! అందుకే అదానీ ఆర్థిక అవకతవకలపై లోతుగా విచారణ జరిపేందుకు సెబీ పెద్దగా ఆసక్తి చూపడం లేదని అభిప్రాయపడింది. బెర్ముడా, మారిషస్‌ల్లోని అదానీ గ్రూప్ డొల్ల కంపెనీల్లో మాధబీ దంపతులకు వాటాలున్నట్టు శనివారం రాత్రి విడుదల చేసిన తాజా నివేదికలో హిండెన్‌బర్గ్ వెల్లడించింది. ''ఆ కంపెనీల్లో వారిద్దరూ కోటి డాలర్ల మేరకు 'పెట్టుబడులు' పెట్టినట్టు చూపారు. పెట్టుబడులకు భారత్‌లో ఎన్నో మ్యూచువల్ ఫండ్లు తదితరాలుండగా ఏరి కోరి పన్ను ఎగవేతదారుల స్వర్గధామంగా పేరొందిన దేశాల్లో, అదీ అదానీలకు చెందిన డొల్ల కంపెనీల్లోనే పెట్టడం ఆశ్చర్యకరం. అదానీల ఆర్థిక అవకతవకల్లో ఏకంగా తమ చీఫే భాగస్వామి కావడంతో లోతుగా విచారణ జరిపేందుకు సెబీ వెనకడుగు వేసింది'' అని పేర్కొంది. అదానీల విదేశీ నిధుల మూలాలపై సెబీ విచారణ తేల్చిందేమీ లేదంటూ అప్పట్లో సుప్రీంకోర్టు కూడా ఆక్షేపించిందని హిండెన్‌బర్గ్ గుర్తు చేసింది. అంతకుముందు, 'సమ్‌థింగ్ బిగ్ సూన్ ఇండియా' అంటూ సంస్థ శనివారం ఉదయమే ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

నాటినుంచీ దుమారమే

అదానీ గ్రూప్ తన కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుకుందంటూ 2023 జనవరి 23న హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక దుమారం రేపడం తెలిసిందే. ధరలు పెంచిన షేర్లను తనఖా పెట్టి భారీ రుణాలు పొందిందని, అకౌంటింగ్ మోసాలకూ పాల్పడిందని నివేదిక పేర్కొంది. బెర్ముడా, మారిషస్ దేశాల్లో అదానీ కుటుంబం డొల్ల కంపెనీలు పెట్టి వాటి ద్వారా అవినీతికి, నగదు అక్రమ బదలాయింపుకు పాల్పడుతోందని ఆరోపించింది. చైర్మన్ గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ వీటిని నియంత్రిస్తున్నట్టు పేర్కొంది. ఈ నివేదిక దెబ్బకు అప్పట్లో అదానీ షేర్లు భారీగా పతనమయ్యాయి. దాని సంపద ఏకంగా 150 బిలియన్ డాలర్ల మేరకు హరించుకుపోయింది. ఈ ఉదంతం రాజకీయంగా కూడా ఇప్పటికీ జాతీయ స్థాయిలో పెను ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది. అధికార బీజేపీ, విపక్ష ఇండియా కూటమి మధ్య పరస్పర ఆరోపణలకు కారణమవుతూ వస్తోంది. అయితే హిండెన్‌బర్గ్ నివేదిక వెనక కుట్ర దాగుందన్న వాదనలూ ఉన్నాయి.

కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

నేలకొరిగిన ఇద్దరు జవాన్లు

మరో నలుగురికి తీవ్రగాయాలు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉగ్రవాదులతో జరిగిన ఎదురుకాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లు నేలకొరగ్గా మరో నలుగురు జవాన్లు సహా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదుల కదలికలపై నిఘా సమాచారం అందుకున్న భద్రతా బలగాలు కొకెర్‌నాగ్ ప్రాంతం అహ్లాన్ గగర్‌మండులో 10 వేలఅడుగుల ఎత్తులోని అటవీప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టాయి. తనిఖీలు జరుపుతున్న బలగాలపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు దిగారు. ఈ సందర్భంగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఘటనలో ఆరుగురు జవాన్లు, ఇద్దరు పౌరులు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ఇద్దరు జవాన్లు అమరులైనట్లు అధికారులు వెల్లడించారు. మిగతా వారు చికిత్స పొందుతున్నారన్నారు. తప్పించుకుపోయిన ఉగ్రమూకల కోసం గాలింపు కొనసాగుతోందని వివరించారు.

నలుగురు ఉగ్రవాదుల స్కెచ్ విడుదల

జూలై 8వ తేదీన కథువా జిల్లాలోని మచెడిలో భద్రతా బలగాలపై దాడికి పాల్పడిన నలుగురు ఉగ్రవాదుల ఊహాచిత్రాలను పోలీసులు విడుదల చేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఊహా చిత్రాలను రూపొందించారు. ఆచూకీ తెలిపిన వారికి రూ.20 లక్షల రివార్డు ప్రకటించారు. అప్పటి ఘటనలో ఒక జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ సహా ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.

చీఫ్ జస్టిస్‌నూ సాగనంపారు

సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌ను కూడా

● బంగ్లాలో బలవంతపు రాజీనామాలు
● గంటలోపు తప్పుకోవాలంటూ సీజేకు అల్టిమేటం
● లేదంటే జడ్జీల ఇళ్లను ముట్టడిస్తామని బెదిరింపు
● సుప్రీంకోర్టును భారీగా ముట్టడించిన విద్యార్థులు



సీజే ఒబైదుల్ హసన్

ఢాకా: బంగ్లాదేశ్‌లో విద్యార్థి సంఘాల హల్‌చల్ కొనసాగుతూనే ఉంది. బలవంతపు రాజీనామాల పర్వానికి ఇంకా తెర పడలేదు. షేక్ హసీనా హయాంలో ఉన్నత స్థాయి పదవుల్లో నియమితులైన వారంతా తప్పుకోవాల్సిందేనని సంఘాలు అల్టిమేటం జారీ చేశాయి. దాంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఒబైదుల్ హసన్ (65), సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రౌఫ్ తాలుక్‌దార్ శనివారం రాజీనామా చేశారు. సుప్రీం న్యాయమూర్తులందరితో కూడిన సీజే అత్యవసరంగా ఫుల్ కోర్టును సమావేశపరుస్తున్నారన్న వార్తలతో ఉదయం నుంచే కలకలం రేగింది. మహమ్మద్ యూనుస్ సారథ్యంలోని మధ్యంతర ప్రభుత్వాన్ని చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించి దేశ వ్యతిరేక శక్తులకు దన్నుగా నిలవడమే ఈ భేటీ ఆంతర్యమని విద్యార్థి సంఘాల నేతలతో పాటు పలువురు ప్రభుత్వ సలహాదారులు కూడా ఆరోపించారు. సీజే, ఇతర సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మాజీ ప్రధాని షేక్ హసీనా తాబేదార్లంటూ దుయ్యబట్టారు. దాంతో దేశవ్యాప్తంగా మరోసారి ఆందోళనలు, నిరసనలు తీవ్రతరమయ్యాయి. సీజే, ఇతర న్యాయమూర్తులు గంటలోపు తప్పుకోవాలని విద్యార్థి సంఘాలు అల్టిమేటమిచ్చాయి. విద్యార్థులు, యువత సుప్రీంకోర్టును భారీ సంఖ్యలో ముట్టడించారు. దాంతో ఫుల్ కోర్టు భేటీని సీజే రద్దు చేశారు. మధ్యాహ్నం మీడియా ముందుకొచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో పాటు దేశవ్యాప్తంగా జడ్జిలందరి క్షేమం దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆయన రాజీనామా లేఖను వెంటనే అధ్యక్షునికి పంపినట్టు న్యాయ సలహాదారు వెల్లడించారు. ఐదుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కూడా రాజీనామా చేశారు.



జడ్జీలంతా రాజీనామా చేయాలంటూ సుప్రీంకోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థులు

జస్టిస్ మహ్మద్ అష్ఫకుల్ ఇస్లాంను తాత్కాలిక సీజేగా నియమించారు. తాలుక్‌దార్ రాజీనామాను ఇంకా ఆమోదించలేదని సర్కారు పేర్కొంది. ఢాకా వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ మక్సూద్ కమాల్ తదితర ఉన్నతాధికారులెందరో రాజీనామా బాట పట్టారు. యువత, విద్యార్థుల ఆందోళనలతో హసీనా సోమవారం ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశం వీడటం తెలిసిందే.

మైనారిటీలపై అవే దాడులు...

బంగ్లావ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. హసీనా తప్పుకున్న నాటినుంచి గత ఆరు రోజుల్లో కనీసం 205కు పైగా మతపరమైన దాడుల ఉదంతాలు చోటుచేసుకున్నట్టు హిందూ సంఘాలు వెల్లడించాయి. దాంతో మైనారిటీలంతా భయాందోళనల నడుమ గడుపుతున్నట్టు వివరించాయి. ఇందుకు సంబంధించిన వివరాలతో మధ్యంతర ప్రభుత్వాధినేత యూనుస్‌కు బహిరంగ లేఖ రాశాయి. తమకు భద్రత కల్పించాలని కోరాయి. గత ఐదారు రోజుల్లో దేశవ్యాప్తంగా 230 మంది హింసాకాండకు బలయ్యారు. దాంతో గత జూలై నుంచి చనిపోయిన వారి సంఖ్య 560 దాటింది. తమపై, తమ కుటుంబాలపై దాడులకు నిరసనగా వేలాది మంది హిందువులు శనివారం వరుసగా రెండో రోజు కూడా ఢాకాలో నిరసనలకు దిగారు. 'హిందువులను కాపాడండి' అంటూ నినాదాలు చేశారు.

మైనారిటీలను కాపాడుకుందాం: యూనుస్

మైనారిటీలపై జరుగుతున్న దాడులను యూనుస్ తీవ్రంగా ఖండించారు. ''మైనారిటీలు మన దేశ పౌరులు కారా? ఇది చాలా నీచమైన చర్య'' అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. దేశంలోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులకు ఎలాంటి హానీ కలగకుండా కాపాడాల్సిందిగా యువతకు పిలుపునిచ్చారు. హసీ నా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలను ముందుండి నడిపిన పాతికేళ్ల విద్యార్థి అబూ సయీద్‌ను దేశ ప్రజలంతా ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జూలైలో తలెత్తిన ఈ ఆందోళనలకు తొలుత బలైన విద్యార్థుల్లో అబూ కూడా ఉన్నాడు.

క్రీమీలేయర్ పేరిట చిచ్చు పెట్టొద్దు: ఖర్గే



న్యూఢిల్లీ: ఎస్సీ, ఎస్టీల్లోని క్రీమీలేయర్‌కు రిజర్వేషన్లు వర్తింపజేయకూడదన్న ఆలోచనను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం చెప్పారు. ఈ అంశంపై ఇటీవల సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న భాగాన్ని తొలగించాలని, ఇందుకోసం పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. క్రీమీలేయర్ పేరిట ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేయొద్దని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రీమీలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు తీర్పులో న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. క్రీమీలేయర్‌కు రిజర్వేషన్లు నిరాకరించాలని ఆయన సూచించారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో అస్పృశ్యత ఉన్నంతకాలం రిజర్వేషన్లు ఉండాల్సిందేనని మల్లికార్జున ఖర్గే తేల్చిచెప్పారు. రిజర్వేషన్ల అమలు కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల విధానానికి ముగింపు పలికేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు.


కేబినెట్ కార్యదర్శిగా టి.వి.సోమనాథన్



న్యూఢిల్లీ: సీనియర్ ఐఏఎస్ అధికారి టి.వి.సోమనాథన్ శనివారం కేబినెట్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఐదేళ్ల కిందట కేబినెట్ కార్యదర్శిగా నియమితులైన రాజీవ్ గౌబా స్థానంలో సోమనాథన్‌ను నియమిస్తూ కేబినెట్ నియామకాల కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈనెల 30న సోమనాథన్ బాధ్యతలు స్వీకరించి రెండేళ్ల పాటు కేబినెట్ కార్యదర్శిగా కొనసాగుతారు. 1987 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ అయిన సోమనాథన్ తమిళనాడు కేడర్‌కు చెందినవారు. ప్రస్తుతం ఆయన కేంద్ర ఆర్థిక కార్యదర్శిగా ఉన్నారు. కేబినెట్ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టే వరకు సోమనాథన్‌ను కేబినెట్ సెక్రటేరియట్‌లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా కూడా నియమించారు. సోమనాథన్ సీఏ, కంపెనీ సెక్రటరీ (సీఎస్)లో ఉత్తీర్ణులయ్యారు. కలకత్తా యూనివర్సిటీ నుంచి ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. ఇంగ్లిష్, ఫ్రెంచ్, హౌసా (ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో మాట్లాడతారు), హిందీ, తమిళం.. మొత్తం ఐదు భాషలు వచ్చు. సోమనాథన్ ప్రధాని కార్యాలయం (పీఎంవో) అదనపు కార్యదర్శిగా 2015–2017 కాలంలో పనిచేశారు. వ్యయ కార్యదర్శిగా 2019లో నియమితులై.. 2021 ఏప్రిల్‌లో ఆర్థికశాఖ కార్యదర్శి అయ్యారు. కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శిగా, చెన్నై మెట్రో కార్పొరేషన్ ఎండీగా పనిచేశారు. వరల్డ్ బ్యాంక్‌లోనూ కొంతకాలం సేవలందించారు. ఇదిలా ఉండగా.. కేంద్ర హోంశాఖ కార్యదర్శి కుమార్ భల్లా ఐదేళ్ల పదవీకాలం ఈనెల 22తో ముగియనుంది. ఆయన స్థానంలో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే మరొకరిని నియమించే అవకాశం ఉంది.

అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం

● వయనాడ్ వరద బాధితులకు ప్రధాని నరేంద్ర మోదీ భరోసా
● వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన



హెలికాప్టర్ నుంచి బాధిత ప్రాంతాల్ని పరిశీలిస్తున్న ప్రధాని మోదీ

వయనాడ్: భీకర వరదలతో అతలాకుతలమైన కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. వరదల ధాటికి కొట్టుకుపోయిన గ్రామాలు, దెబ్బతిన్న వంతెనలు, ధ్వంసమైన రహదారులు, శిథిలమైన ఇళ్లను పరిశీలించారు. సహాయక శిబిరంలో బాధితులతో స్వయంగా మాట్లాడారు. వరదల్లో ఆప్తులను కోల్పోయిన కుటుంబాల ఆవేదన విని చలించిపోయారు. అధైర్యపడొద్దని, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వెంట కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ తదితరులు ఉన్నారు.

బురద దారుల్లో మోదీ నడక

ప్రధాని మోదీ తొలుత ఢిల్లీ నుంచి కేరళలోని కన్నూర్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వయనాడ్ జిల్లాలోని చూరమల, ముండక్కై, పుంచిరిమట్టామ్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేశారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించారు. తర్వాత కాల్పెట్టాలో దిగారు. రోడ్డు మార్గంలో చూరమలకు చేరుకున్నారు. బురద, రాళ్లతో నిండిపోయిన దారుల్లో కాలినడకన కలియదిరిగారు. వరద బీభత్సాన్ని స్వయంగా అంచనా వేశారు. ప్రభుత్వ అధికారులతో, సహాయక సిబ్బందితో మాట్లాడారు. సహాయక చర్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారులు వివరించారు. అనంతరం ప్రధానమంత్రి మెప్పడిలో సహాయక శిబిరానికి చేరుకొని, బాధితులతో సంభాషించారు. వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. సర్వం కోల్పోయామంటూ బోరుమని విలపించారు. ప్రధాని మోదీ వారిని ఓదార్చారు. భుజాలపై చేతులు వేసి మాట్లాడారు. గూడు లేని తమకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని బాధితులు కోరగా, తప్పకుండా ఇస్తామంటూ మోదీ చెప్పారు. పలువురు చిన్నారులతోనూ ఆయన సంభాషించారు. వరదల తర్వాత భారత సైన్యం నిర్మించిన 190 అడుగుల బెయిలీ వంతెనపై కాసేపు నడిచారు. మోదీ పర్యటన సందర్భంగా చూరమలలో రహదారికి ఇరువైపులా వందలాది మంది జనం గుమికూడారు. ప్రధానమంత్రి నుంచి సహాయం అర్థించడానికి వచ్చామని వారు చెప్పారు.



బాధిత కుటుంబానికి చెందిన చిన్నారితో మాట్లాడుతున్న మోదీ

న్యాయం, వైద్యం... అత్యంత ఖరీదు!

● ఆదాయంలో మూడొంతులు వైద్యానికే
● సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ఆవేదన



చండీగఢ్: ''వైద్య, న్యాయ వృత్తుల రెండింటి లక్ష్యమూ ఒక్కటే. అంకితభావంతో కూడిన సేవ ద్వారా వ్యక్తులకు, సమాజానికి హితం చేకూర్చడం. సంక్షేమమే వాటి మూలసూత్రం. కానీ, సమాజ హితానికి పాటుపడేందుకే పుట్టుకొచ్చిన అతి కీలకమైన ఆ రెండు రంగాలూ నేడు అదే సమాజానికి అందుబాటులో లేకుండా పోవడం ఆశ్చర్యకరం'' అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగం రాకతో 1980ల నుంచి భారత్‌లో వైద్యం బాగా వ్యాపారమయంగా మారిపోయిందన్నారు. ''పలు ఔషధాల ఖరీదు భరించలేనంతగా పెరిగిపోయింది. గ్రామీణుల ఆదాయంలో ఏకంగా 77 శాతం, పట్టణ ప్రాంతాల్లో 70 శాతం వైద్య ఖర్చులకే పోతోంది'' అని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య కళాశాలలు చూడాల్సిన అవసరముంది. ఇది వాటి సామాజిక బాధ్యత కూడా'' అని హితవు పలికారు. శనివారం చండీగఢ్‌లో పీజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 37వ స్నాతకోత్సవంలో సీజేఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువ వైద్యులను ఉద్దేశించి ప్రసంగించారు. రోగుల పట్ల దయ, సహానుభూతి ఉండాలని వారికి ఉద్బోధించారు. ''భారత్ ఇన్నొవేషన్ల కేంద్రంగా మారడం అభినందనీయం. కానీ వాటి ఫలాలు అతి కొద్దిమందికే పరిమితం అవుతుండటం బాధాకరం. కనుక వైద్య రంగంలో కీలక పరిశోధనలకు యువ డాక్టర్లు శ్రీకారం చుట్టాలి'' అని ఆకాంక్షించారు.

టెక్నాలజీ వాడకం పెరగాలి

టెక్నాలజీ ద్వారా కోర్టుల పనితీరులో జవాబుదారీతనం పెరగడమే గాక న్యాయప్రక్రియ ప్రజలకు మరింత చేరువవుతుందని సీజేఐ అభిప్రాయపడ్డారు. ''పారదర్శకత, ప్రజాస్వామ్యం, అందరికీ సమన్యాయం వంటి విలువల పరిరక్షణకు టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతోంది. కక్షిదారులు కూడా ఉన్నచోటి నుంచే వారి కేసుల విచారణను ప్రత్యక్షంగా వీక్షించే వీలు కల్పిస్తోంది'' అని చెప్పారు. గత నాలుగేళ్లలో సుప్రీంకోర్టు ఏకంగా 8 లక్షలకు పైగా కేసులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించిందని గుర్తు చేశారు. పెండింగ్ భారాన్ని తగ్గించేందుకు కోర్టుల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు.

ఇరాన్ అణు విభాగం చీఫ్‌గా ఎస్లామీ



టెహ్రాన్: ఇరాన్ అణు విభాగం అధిపతిగా మహ్మద్ ఎస్లామీ(67)ని అధ్యక్షుడు పెజెష్కియాన్ మరోసారి నియమించారు. 2021లో అప్పటి అధ్యక్షుడు ఎబ్రహీం రైసీ ఈయన్ను మొదటిసారిగా అణు విభాగానికి అధిపతిగా నియమించారు. ఎస్లామీ అంతకు ముందు 2018లో అధ్యక్షుడు రౌహానీ హయాంలో రవాణా, పట్టణాభివృద్ధి శాఖమంత్రిగానూ బాధ్యతలు నిర్వహించారు. అమెరికాలోని డెట్రాయిట్, టొలెడో యూనివర్సిటీల నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో పట్టాలు అందుకున్న ఎస్లామీకి దేశ సైనిక పరిశ్రమలకు సంబంధించి విస్తారమైన అనుభవముంది. ఇరాన్ అణు విధానానికి ప్రత్యక్షంగా తోడ్పాటునందిస్తున్నారంటూ 2008లో ఇరాన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చీఫ్‌గా ఉన్న ఎస్లామీపై ఐరాస ఆంక్షలు విధించింది.

50 గ్రాముల రాయి...

రూ.850 కోట్ల ఖరీదు!

స్మగ్లింగ్ చేస్తుండగా పట్టివేత

పట్నా: అత్యంత విలువైన రేడియో ధార్మిక పదార్థమైన కాలిఫోర్నియంను గుట్టుచప్పుడు కాకుండా స్మగ్లింగ్ చేస్తుండగా బిహార్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారినుంచి 50 గ్రాముల కాలిఫోర్నియంను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో ఏకంగా రూ.850 కోట్ల దాకా ఉంటుందని గోపాల్‌గంజ్ ఎస్పీ స్వర్ణ్ ప్రభాత్ వెల్లడించారు! గ్రాము ధర రూ.17 కోట్లు పలుకుతుందని ఆయన వివరించారు. ''పక్కా సమాచారం మేరకు జిల్లా ఇన్వెస్టిగేషన్ విభాగం, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, ఎస్టీఎఫ్ సంయుక్తంగా రంగంలోకి దిగాయి. యూపీ, బిహార్ సరిహద్దులో మోటార్‌బైక్ మీద వస్తున్న ఇద్దరిని తనిఖీ చేయగా కాలిఫోర్నియం దొరికింది'' అని తెలిపారు. దీనిపై అణు ఇంధన శాఖకు కూడా సమాచారం ఇచ్చామన్నారు.



ఎందుకింత ఖరీదు?

కాలిఫోర్నియం అత్యంత అరుదైన రేడియోధార్మిక పదార్థం. ఇది ప్రకృతిలో సహజంగా లభించదు. ప్రయోగశాలల్లో హెచ్చు పీడనంతో కూడిన ఐసోటోప్ రియాక్టర్లలో తయారు చేయాల్సి ఉంటుంది. ఎంతగానో శ్రమించిన మీదట అత్యంత స్వల్ప పరిమాణాల్లో మాత్రమే తయారవుతుంది! దీన్ని తయారు చేయగల సామర్థ్యమున్న అణు రియాక్టర్లు రెండే ఉన్నాయి! ఒకటి అమెరికాలో, రెండోది రష్యాలో. 1950లో భౌతిక శాస్త్ర పరిశోధకులు స్టాన్లీ గెరాల్డ్ థాంప్సన్, కెనెత్ స్ట్రీట్ జూనియర్, అల్బర్ట్ గిరోసో, గ్లెన్ టి.సీబోర్గ్ దీన్ని తొలిసారిగా తయారు చేశారు. ఈ రేడియో ధార్మిక పదార్థాన్ని భూగర్భంలో బంగారు, వెండి నిల్వల అన్వేషణతో పాటు ఇంధన క్షేత్రాల్లో చమురు, నీటి పొరలను గుర్తించేందుకు ఉపయోగిస్తారు.



ఇజ్రాయెల్ క్షిపణి దాడి అనంతరం గాజాలోని స్కూల్ భవనంలో పరిస్థితి

గాజా స్కూల్‌పై ఇజ్రాయెల్ దాడి

100 మందికి పైగా దుర్మరణం

డెయిర్–అల్–బలాహ్: గాజా నగరంపై ఇజ్రాయెల్ ఆర్మీ మరోసారి విరుచుకుపడింది. పాలస్తీనా శరణార్థులు తలదాచుకుంటున్న అల్–తబీన్ స్కూల్‌పై శనివారం ఉదయం జరిగిన క్షిపణి దాడిలో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా డజన్ల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. హమాస్‌తో 10 నెలలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంలో జరిగిన అత్యంత భీకర దాడుల్లో ఇదొకటని గాజా ఆరోగ్య శాఖ పేర్కొంది. స్కూల్లోని హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగానే దాడి జరిపినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ ప్రకటనను హమాస్ ఖండించింది. దాడి తీవ్రతకు విశాలమైన ఆ పాఠశాల భవనం శిథిలాల దిబ్బగా మారి, గ్రౌండ్ ఫ్లోర్‌లో మొండిగోడలు మాత్రమే మిగిలున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. 100కు మృతదేహాలను స్థానికులు తమ ఆస్పత్రికి తీసుకువచ్చారని అల్–అహ్లి ఆస్పత్రి డైరెక్టర్ ఫదెల్ నయీమ్ చెప్పారు. స్కూలు భవనంలోని మసీదులో ప్రార్థనలు చేస్తుండగా హెచ్చరికల్లేకుండా ఈ దాడి జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సుమారు 6 వేల మంది తలదాచుకుంటున్న ఈ భవనంపై 3 క్షిపణులు పడ్డాయని అధికారులు చెప్పారు. చాలా మృతదేహాలు గుర్తు పట్టేందుకు కూడా వీలులేనంతా ఛిద్రమయ్యాయన్నారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నందున, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు.

నియంతృత్వంపై పోరాడదాం: సిసోడియా

న్యూఢిల్లీ: దేశంలో నియంతృత్వం కొనసాగుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఆరోపించారు. నియంతృత్వ పరిపాలనకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. నియంతృత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రతిపక్షాలన్నీ ఒక్కటై బిగ్గరగా గర్జిస్తే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 24 గంటల్లో జైలు నుంచి బయటకు వస్తారని చెప్పారు. నిజాయతీకి ప్రతిరూపమైన కేజ్రీవాల్‌ను కుట్రపూరితంగా జైల్లో పెట్టారని మండిపడ్డారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తీహార్ జైలు నుంచి విడుదలైన సిసోడియా శనివారం 'ఆప్' కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు.

17 నెలల తర్వాత స్వతంత్రమైన సూర్యోదయం



తన భార్యతో కలిసి తేనీరు సేవిస్తున్న ఫొటోను మనీశ్ సిసోడియా శనివారం సోషల్ మీడియాలో పోస్టుచేశారు. 17 నెలల తర్వాత స్వతంత్రమైన సూర్యోదయాన మొదటి తేనీరు అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎంపీలపై అనర్హత వేటు వేయండి

● ఇంటింటికీ హామీ పథకం.. ఓటర్లకు లంచమే
● అలహాబాద్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం



ప్రయాగ్‌రాజ్: కాంగ్రెస్ పార్టీ తరఫున ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన 99 మంది ఎంపీలపై అనర్హత వేటు వేయాలని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ పార్టీ చేపట్టిన ఇంటింటికీ హామీ పథకం.. చట్టప్రకారం ఓటర్లకు లంచమివ్వడమే అవుతుందని అలహాబాద్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. కాంగ్రెస్ ప్రలోభపర్వాన్ని అడ్డుకోవడంలో విఫలమైన ఎన్నికల సంఘాన్ని (ఈసీ) బాధ్యులుగా చేయాలని కోరింది. రాజకీయ పార్టీలు ఇలా చేయడం తగదని మే 2న ఈసీ మార్గదర్శకాలు జారీచేసినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డుల పంపిణీని కొనసాగించిందని పేర్కొంది. తద్వారా ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాత విధానాన్ని ఉల్లంఘించిందన్నారు. ఈ పిల్ విచారణార్హతను అలహాబాద్ హైకోర్టు నిర్ణయించనుంది.

7

సాక్షి
కరీంనగర్

ఆదివారం, 11, ఆగస్టు, 2024

రైతుబజార్.. నిర్మాణం బేజార్!

- నత్తకు నడక నేర్పుతున్నారు
- అగమ్యగోచరంగా కశ్మీర్‌గడ్డ రైతుబజార్
- నిర్మాణంలో తీవ్ర జాప్యం
- రెండేళ్లు గడిచినా కొలిక్కిరాని పనులు
- నగరవాసులకు తప్పని ఇబ్బందులు
- డ్రాయింగ్ అందక ఆగిన నిర్మాణం
- కాంట్రాక్టర్‌కు వర్క్ ఎక్స్‌టెన్షన్‌పై అనుమానాలు?

తవ్వకాలకే పరిమితమైన నగరంలోని కశ్మీర్‌గడ్డ సమీకృత మార్కెట్ సముదాయం పనులు



సాక్షిప్రతినిధి, కరీంనగర్:

నగరంలోని కశ్మీర్‌గడ్డ సమీకృత వెజ్–నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం నత్తకు నడకలు నేర్పుతోంది. రూ.10 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన పనులపై ఇటు బల్దియా, అటు కాంట్రాక్టర్లు శ్రద్ధ చూపకపోవడంతో మార్కెట్ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. రెండేళ్లు దాటినా పనుల్లో పురోగతి కానరాకపోవడం బల్దియా కనబరుస్తున్న నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది.

వెనువెంటనే అనుమతులు..

- 12-02-2022న స్మార్ట్‌సిటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఇందులో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి ఆమోదం లభించింది. పరిపాలన అనుమతులు కూడా వెనువెంటనే మంజూరు చేశారు.
- 9-3-2022న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచారు.
- వరంగల్‌కు చెందిన సహ్యాద్రి కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ టెండర్లు దక్కించుకుంది. 22-06-2022న కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్‌తో అగ్రిమెంట్ చేసుకుంది.
- అయితే, ఒప్పందం జరిగి రెండేళ్లు గడిచినా కాంట్రాక్టు కంపెనీ పెద్దగా పనులేమీ చేసిందిలేదు.
- ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోవడంపై 2024లో వరుసగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు.
- అయితే, డిజైన్, డ్రాయింగ్స్ పనిని కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఎస్‌సీసీఎల్).. ధ్రువతారు కన్సల్టెన్సీకి అప్పగించింది. ఇది ఇప్పటివరకు డ్రాయింగ్స్ పూర్తిస్థాయిలో ఇవ్వలేదే. తద్వారా పనులు ముందుకు సాగడం లేదు.
- స్మార్ట్‌సిటీ పనుల సూపర్ విజన్, డ్రాయింగ్స్ కోసం వాస్తవానికి ఆర్వీ అసోసియేట్స్‌ను కేఎస్‌సీసీఎల్ నియమించుకుంది. కానీ, కేఎస్‌సీసీఎల్ ఆశించిన మేరకు స్మార్ట్‌సిటీకి ఆర్వీ సంస్థ సాంకేతిక సాయం అందించడంలేదని, తద్వారా స్మార్ట్‌సిటీపై పరోక్షంగా ఆర్థికభారం మోపుతోందనే విమర్శలు వస్తున్నాయి. అయినా.. సాధారణ డ్రాయింగ్స్ కోసం సైతం ఇతర కన్సల్టెన్సీలను ఆశ్రయించడం, వారి పేమెంట్లు స్మార్ట్‌సిటీ ఖజానా నుంచి చెల్లించడం విశేషం.
- ఇక్కడే బల్దియాపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అసలు కన్సల్టెన్సీ పూర్తిస్థాయిలో డ్రాయింగ్ ఇవ్వకముందే అంచనాలు ఎలా తయారు చేశారు? టెండరు ఎలా పిలిచారు? ఎలా అప్పగించారు? డిజైన్ లేకముందే మార్కెట్ నిర్మాణం కోసం కాంట్రాక్టర్‌కు సైట్ మార్కింగ్‌లు ఎవరు ఇచ్చారు? తవ్వకాలు ఎలా మొదలుపెట్టారు? తీరా ఇప్పుడు రీటెయినింగ్ వాల్స్ లెవల్స్ అందడం లేదని, తనవద్ద పూర్తిస్థాయి డిజైన్ లేనిదే పనిచేయలేనని కాంట్రాక్టర్– అధికారులు నిర్ధరణకు రావడంలో మర్మమేంటి? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.
- పూర్తిడిజైన్ లేక కాంట్రాక్టర్ పనులు చేయలేకపోతున్నాడని, ఇది ప్రాజెక్టుపై ప్రభావం చూపిస్తోందని, ఎన్నిసార్లు విన్నవించినా కన్సల్టెన్సీ డ్రాయింగ్స్ విషయంలో స్పందించడం లేదని, దీనిద్వారా ప్రాజెక్టు షెడ్యూల్‌లో మరింత జాప్యమవుతోందనే ఆందోళన వ్యక్తం చేస్తూ.. కరీంనగర్‌స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఎండీ, సీఈవోకు 22-07-2024న లేఖ రాయడం సంచలనం రేపుతోంది.
- ఈ నేపథ్యంలో ప్రాజెక్టు మనుగడపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. డిజైన్లు ఇవ్వకముందే రూ.10 కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచి, పని ప్రారంభించిన కేఎస్ సీసీఎల్.. ఇపుడు డిజైన్లు లేవన్న కారణంతో పనులు పక్కన పెట్టడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఒప్పందం జరిగి రెండేళ్లు పూర్తయి.. మూడేళ్లలోకి అడుగుపెట్టడంతో కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ ఎక్స్‌టెన్షన్ ఇచ్చారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రెండేళ్లలో సిమెంట్, స్టీలు, ఇతర నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో అంచనా వ్యయం రూ.10 కోట్లే ఉంటుందా? లేక మరింత పెంచుతారా? అన్నది ఆసక్తిగా మారింది.
- వాస్తవానికి ఈ ప్రాజెక్టు ప్రారంభించిన కొత్తలోనే స్క్రాప్ విషయంలో చెలరేగిన వివాదం అధికారుల మెడకు చుట్టుకున్న విషయం తెలిసిందే. కిసాన్ నగర్ (ఐవీఎస్‌ఎం) మార్కెట్ విషయంలో అంచనాలకు పనులు జరిగాయని పలువురు కార్పొరేటర్లు కలెక్టర్, ప్రభుత్వానికి వరుసగా ఫిర్యాదులు చేస్తున్న క్రమంలో.. ఈ పనుల అంచనాలపైనా బల్దియా సిబ్బందే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నేపథ్యం ఇదీ..

గతంలో కశ్మీర్‌గడ్డ రైతుబజార్ నగరం నడిబొడ్డున ఉండేది. ముఖ్యంగా నగరం పడమర వైపు ఉన్న మంకమ్మతోట, రాంనగర్, పద్మనగర్, చింతకుంట తదితర ప్రాంతాల ప్రజలకు ఇది ఎంతోకీలకం. పలువురు రైతులకు, బేరగాళ్లకు ఉపాధినిచ్చేది. నగరవాసులకు తాజాకూరగాయలు అందించేది. చేపలు, మటన్, చికెన్, పండ్లు తదితరాలకు చిరునామాగా ఉండేది. ఆదివారం వస్తే.. ఇసుక వేస్తే రాలనంత జనం ఉండేవారు. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన మార్కెట్‌ను సమీకృత మార్కెట్‌గా అప్‌గ్రేడ్ చేయాలని బల్దియా నిర్ణయించింది.

పనుల్లో జాప్యం నిజమే

పనుల్లో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. కాంట్రాక్టర్‌కు పూర్తిస్థాయిలో డిజైన్లు అందని మాట నిజమే. ముందస్తుగా ఇచ్చిన డిజైన్లతో పనులు ప్రారంభించారు. పనులు జాప్యమవుతున్న నేపథ్యంలో బిల్లులు సమర్పించినపుడు వాటిని పరిశీలించి, జరిగిన జాప్యానికి అనుగుణంగా జరిమానా విధించాలా? వద్దా అన్నది అప్పుడు ఆలోచిస్తాం.

– సందీప్, స్మార్ట్‌సిటీ పీఎంసీ (ఆర్వీ అసోసియేట్స్)

న్యూస్‌రీల్

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు



బస్టాండులో తనిఖీలు నిర్వహిస్తున్న ఏసీపీ నరేందర్, సీఐ సరిలాల్, సిబ్బంది

కరీంనగర్‌క్రైం: మత్తుపదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవని కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ హెచ్చరించారు. గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాను నిరోధించడానికి కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ.. గంజాయి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగిఉన్నా, విక్రయిస్తున్నట్లు తెలిసినా సమాచారం ఇవ్వాలన్నారు. వన్‌టౌన్ సీఐ సరిలాల్, కానిస్టేబుల్ శంకర్ పాల్గొన్నారు.

నేడు నూతన రెవెన్యూ ముసాయిదా బిల్లుపై చర్చ

కరీంనగర్ అర్బన్: తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన రెవెన్యూ ముసాయిదా బిల్లుపై నేడు చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్ల వెంకట్‌రెడ్డి, పెద్ది విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన నూతన రెవెన్యూ ముసాయిదా బిల్లుపై ఆదివారం ఉదయం 10.30 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో చర్చ ఉంటుందని వివరించారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఇతర నాయకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, రెవెన్యూ శాఖ అధికారులు, అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు, సీనియర్ న్యాయవాదులు, రైతుసంఘాల ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. రైతులకు, పట్టాదారులకు మరింత మేలైన సర్వీసులు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల వారు పాల్గొనవచ్చని తెలిపారు.

వ్యవసాయంలో రాణించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్: రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల వృత్తుల్లో రాణిస్తూ, ఆర్థికంగా ఎదగాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అనుబంధ వృత్తులైన పశుసంపద, కోళ్లు, చేపలు పెంపకం, పండ్లు, కూరగాయల సాగుపై దృష్టి పెడితే లాభాలు పొందొచ్చని అన్నారు. శనివారం మండలంలోని సైదాపూర్, దుద్దెనపల్లి రైతువేదికల్లో వ్యవసాయ అనుబంధ రంగాల వృత్తులు– ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు ఏవో వైదేహి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయ అనుబంధ రంగాల వృత్తులకు ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం ఆసక్తి చూపుతున్న వారి పూర్తిగా వివరాలు, దరఖాస్తుల సేకరణకు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని ఏర్పాటు చేసినట్లు మంత్రి పొన్నం తెలిపారు. రైతులతో పాటు, నిరుద్యోగ యువకులు సైతం వ్యవసాయ అనుబంధ వృత్తులపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. త్వరలోనే రేషన్‌కార్డులు అందిస్తామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి, వెన్కెపల్లి సింగిల్ విండోల చైర్మన్లు వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో యాదగిరి పాల్గొన్నారు.

కుక్కలకు స్టెరిలైజేషన్ వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కుక్కలకు స్టెరిలైజేషన్‌పై వివరాలు సేకరిస్తున్న ప్రఫుల్ దేశాయ్, వేణుమాధవ్, శ్రీనివాస్

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలో కుక్కల బెడదను నివారించేందుకు చేపట్టిన స్టెరిలైజేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. శనివారం నగరంలోని ప్రభుత్వ పశు వైద్యశాలను సందర్శించారు. కుక్కల సంతానోత్పత్తి నివారణకు చేస్తున్న శస్త్రచికిత్సలను పరిశీలించారు. నగరంలో ఎన్ని కుక్కలున్నాయి, ఎన్నింటికి ఆపరేషన్‌లు చేశారంటూ అధికారుల నుంచి వివరాలు ఆరా తీశారు. ఇప్పటివరకు 86 కుక్కలను పట్టుకొచ్చామని, అందులో 59 కుక్కలకు శస్త్ర చికిత్స చేశామని అధికారులు తెలిపారు. 27 కుక్కలను శస్త్ర చికిత్సకు సిద్ధంగా ఉంచామన్నారు. కుక్కలను ఉంచేందుకు మరిన్ని బోన్లు సమకూర్చుకోవాలన్నారు. నగరపాలకసంస్థ సహాయ కమిషనర్ వేణుమాధవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ శనివారం సందడి



మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరాలయంలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

కరీంనగర్‌కల్చరల్: శ్రావణమాసం తొలి శనివారం నగరంలోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. మార్కెట్ రోడ్డు, మంకమ్మతోట, విద్యానగర్, కట్టరాంపూర్, జ్యోతినగర్ వేంకటేశ్వరాలయాలతో పాటు పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, దీపారాధనలు చేశారు.



విద్యుత్ మోటార్‌కు మరమ్మతు చేస్తున్న కటకం నందయ్య

మెకానిక్, వంట మాస్టర్‌గా..

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలంలోని ఫకీర్‌పేట గ్రామ సర్పంచ్‌గా కటకం నందయ్య ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం విద్యుత్ మోటార్ వైండింగ్, వంట మాస్టర్‌గా పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు.

సాక్షి Special Story

నాడు ప్రజాసేవ నేడు ఉపాధి తోవ

- ఐదేళ్లు సర్పంచులుగా గ్రామాల్లో సేవలు
- ఎన్నో అభివృద్ధి పనులకు కృషి
- సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం
- ప్రస్తుతం వివిధ పనులు చేస్తూ జీవనోపాధి

గ్రామంలో ప్రథమ స్థానం సర్పంచుదే. రిజర్వేషన్‌ను బట్టి ఈ పదవికి పురుషులు, మహిళలు పోటీ చేసి, ఎన్నికల్లో గెలుపొందారు. ఐదేళ్లు తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేశారు. సొంత డబ్బులతోపాటు అప్పులు తెచ్చి, సీసీరోడ్లు, మురికి కాలువలు, సంఘాల భవనాల నిర్మాణం వంటి ఎన్నో పనులు చేపట్టారు. పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూశారు. ఈ ఏడాది జనవరి 31న వారి పదవీకాలం ముగిసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలామంది మాజీ సర్పంచులు తమ కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగా ఉండేందుకు ఉపాధి వెతుక్కున్నారు. ఇలా.. వ్యవసాయం, బీడీలు, ఉపాధిహామీ, డెయిరీ ఫాం, కిరాణం, మెకానిక్ తదితర పనుల్లో నిమగ్నమయ్యారు. అవకాశం వస్తే వచ్చే ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని పలువురు చెబుతున్నారు.



మటన్ కొడుతున్న కొండవేన ఓదెలు

మటన్ షాప్‌తో ఉపాధి

రామగిరి(మంథని): రామగిరి మండలం నాగెపల్లి గ్రామ సర్పంచ్‌గా ఓదెలు సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశారు. ప్రస్తుతం జీవనోపాధి కోసం ఆయన మటన్ షాపు నడుపుతున్నారు. ఫంక్షన్లకూ మటన్ సరఫరా చేస్తున్నారు.



బీడీలు తీసుకెళ్తున్న గాజుల రాకేశ్

బీడీ కార్ఖానాలో నాన్నకు తోడుగా..

పెగడపల్లి(ధర్మపురి): పెగడపల్లి మండలం నందగిరి సర్పంచ్‌గా గాజుల రాకేశ్ గ్రామాభివృద్ధి కోసం పనిచేశారు. పదవీకాలం పూర్తయిన తర్వాత ఆయన తండ్రి మల్లేశం నడిపే బీడీ కార్ఖానా నిర్వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తానంటున్నారు.



పత్తికి మందు పిచికారీ చేస్తున్న ఎల్లస్వామి

దినసరి కూలీగా..

ఓదెల(పెద్దపల్లి): ఓదెల మండలం గూడెం సర్పంచ్‌గా ఎల్లస్వామి నిన్నటి వరకు గ్రామంలో ప్రజల మధ్య తిరిగారు. అభివృద్ధి పనుల్లో భాగస్వాములయ్యారు. ప్రస్తుతం పొట్టకూటికోసం దినసరి కూలీగా మారారు.



వరి నాటు వేస్తున్న ఆరెపల్లి కవిత

వ్యవసాయ కూలీగా..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం నిట్టూరు సర్పంచ్ ఆరెపల్లి కవిత పదవీకాలం పూర్తయ్యాక కుటుంబ పోషణకు వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్నారు. భర్త వెంకట్రాజం కూడా గతంలో ఇదే గ్రామానికి సర్పంచ్‌గా పనిచేశారు.

పోటీ పరీక్షలకు సిద్ధం..

గన్నేరువరం(మానకొండూర్): ఎంబీఏ పూర్తిచేసిన గన్నేరువరం మండలం గునుకులకొండాపూర్ సర్పంచ్ లింగంపల్లి జ్యోతి పదవీకాలం పూర్తయ్యాక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈమె సర్పంచ్‌గా పనిచేస్తున్న కాలంలోనే మాస్టర్ ఆఫ్ లైబ్రేరియన్ సైన్స్ కూడా పూర్తిచేశారు.



చదువుకుంటున్న లింగంపల్లి జ్యోతి



బీడీలు చుడుతూ..

పెగడపల్లి(ధర్మపురి): పెగడపల్లి మండలం దోమలకుంట సర్పంచ్‌గా బాలుసాని నిహారిక నిన్నటి వరకు ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పదవీ కాలం పూర్తికావడంతో జీవనోపాధి కోసం బీడీలు చుడుతున్నారు.

బీడీలు చుడుతున్న బాలుసాని నిహారిక

డెయిరీ ఫాం నిర్వహణ..

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామ సర్పంచ్ గంగాధర్ పదవీ కాలం పూర్తయ్యాక 15 గేదెలు కొనుగోలు చేసి డెయిరీ ఫాం నిర్వహిస్తున్నారు. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచనలేదని ఆయన పేర్కొంటున్నారు.



పాలు పితుకుతున్న గంగాధర్

వ్యవసాయం, కిరాణం..



కిరాణం నిర్వహిస్తున్న శేర్ల అనిత

శంకరపట్నం: శంకరపట్నం మండలం అర్కండ్ల సర్పంచ్ శేర్ల అనిత పదవీ కాలం పూర్తయిన తర్వాత కిరాణం దుకాణం నడుపుతున్నారు. వ్యవసాయం కుటుంబం కావడంతో వ్యవసాయ పనులు కూడా చేస్తున్నారు.

టైలరింగ్‌తో ముందుకు..

రాయికల్(జగిత్యాల): రాయికల్ మండలం ఇటిక్యాల సర్పంచ్ సామల్ల లావణ్య పదవీ కాలం పూర్తయిన తర్వాత కుట్టుమిషన్ కుడుతూ ఉపాధి పొందుతున్నారు. ఈమె భర్త ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కుటుంబ పోషణకు తాను టైలరింగ్‌తో పాటు అప్పుడప్పుడు బీడీలు చుడుతున్నట్లు ఆమె తెలిపారు.



టైలరింగ్ చేస్తున్న సామల్ల లావణ్య

కుటుంబానికి ఆసరాకోసం..

ముస్తాబాద్(సిరిసిల్ల): ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె సర్పంచ్‌గా పని చేసిన సడిమెల సుజాత ఉపాధి నిమిత్తం బీడీలు చుడుతున్నారు. ఈమె భర్త కూడా గతంలో సర్పంచ్‌గా పనిచేశారు. కొడుకు, కూతుళ్లను చదివించడంతోపాటు, కుటుంబానికి ఆసరా ఉండేందుకు బీడీలు చుడుతున్నట్లు ఆమె తెలిపారు.



బీడీలు చుడుతున్న సడిమెల సుజాత

'ఉపాధి', పొలం పనులకు..

ఇల్లంతకుంట(మానకొండూర్): ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి సర్పంచ్‌గా పనిచేసిన మంద సుశీల ప్రస్తుతం ఉపాధి హామీ పనులు చేస్తోంది. వ్యవసాయ పనులు చేస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే మళ్లీ పోటీ చేస్తానంటోంది ఈమె.



వరినాటు పనుల్లో మంద సుశీల

మళ్లీ కార్మికురాలిగా..

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ సర్పంచ్ నేరెళ్ల హేమలత పదవీకాలం పూర్తయిన తర్వాత తాను గతంలో చేసిన బీడీల పనే చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీచేస్తానంటున్నారు. ప్రజల ఆశీస్సులు ఉంటే మళ్లీ గెలుస్తా అని చెబుతున్నారు.



బీడీలు చుడుతున్న నేరెళ్ల హేమలత

కిరాణషాపు నడుపుతూ..

జగిత్యాలరూరల్: హన్మాజీపేట సర్పంచ్ బొడ్డు దామోదర్ పదవీకాలం పూర్తయిన తర్వాత జీవనోపాధి కోసం కిరాణషాపు నడుపుతున్నారు.



కిరాణం నడుపుతున్న దామోదర్

ఓ వైపు బీడీలు.. మరోవైపు 'ఉపాధి'కి..

మల్యాల(చొప్పదండి): మల్యాల మండలం ఒబులాపూర్ సర్పంచ్‌గా పనిచేసిన సరోజన బీడీలు చుడుతున్నారు. ఉపాధిహామీ పనులకూ వెళ్తున్నారు. భర్త మల్లేశం టాటాఏస్ వాహనం నడుపుతూ కుటుంబానికి ఆసరవుతున్నారు.



బీడీలు చుడుతున్న సరోజన

క్లుప్తంగా

బీఆర్ఎస్ తొలితరం నేత మృతి


ఈదులకంటి రత్నయ్య (ఫైల్)

సిరిసిల్లటౌన్: బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్‌తో నడిచిన తొలితరం నాయకుడు, బీఆర్ఎస్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు ఈదులకంటి రత్నయ్య శనివారం మృతిచెందారు. సిరిసిల్ల పట్టణం సంజీవయ్యనగర్‌కు చెందిన రత్నయ్య బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌తో సన్నిహిత సంబంధాలున్న రత్నయ్య చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడ్డారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు మామిడాల రమణ, కొండ శంకర్, అన్నారం రవి, పెరుమాండ్ల ప్రవీణ్, సిరిగిరి అనిల్ తదితరులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఫైనాన్స్ కంపెనీ వేధింపులు.. లారీ యజమాని ఆత్మహత్య


రమేశ్ మృతదేహం

చొప్పదండి: కిస్తీలు కట్టాలని ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగుల వేధింపులు భరించలేక కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన లారీ యజమాని మురుకుట్ల రమేశ్ (49)ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై జి.లావణ్య వివరాల ప్రకారం.. రమేశ్ గతంలో లారీ డ్రైవర్‌గా పని చేసేవాడు. కొద్దిరోజులకు ఓ ఫైనాన్స్ కంపెనీలో రూ.5 లక్షలు తీసుకుని లారీ కొనుగోలు చేశాడు. ఏడాది వ్యవధిలో రూ.12 లక్షలు అప్పు చేసి మరోలారీ కొనుగోలు చేశాడు. రెండు నెలలుగా వర్షాల కారణంగా లారీలు నడవక కిస్తీలు చెల్లించడం లేదు. సదరు ఫైనాన్స్ కంపెనీ వ్యక్తులు రమేశ్ ఇంటికి వచ్చి కిస్తీలు ఎందుకు కట్టడం లేదని గొడవ చేసి అవమానించారు. కిస్తీలు కట్టకుంటే లారీలు తీసుకెళ్తామని బెదిరించారు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 8న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య మురుకుట్ల రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళను కొట్టిన ఘటనపై విచారణకు ఆదేశం?

మెట్‌పల్లి: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఓ మహిళను ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్ కొట్టిన ఘటనపై ఎస్పీ అశోక్‌కుమార్ విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని స్థానిక అధికారులను ఆదేశించినట్లు సమాచారం. మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కొందరు సిబ్బంది ఫిర్యాదుదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మహిళను కొట్టిన విషయం వెలుగులోకి రావడం ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

బొగ్గు వ్యాగన్‌లో మంటలు



జగిత్యాల క్రైం: జగిత్యాల జిల్లా కేంద్రం శివారులోని లింగంపేట రైల్వేస్టేషన్‌లో ఓ బొగ్గు వ్యాగ న్‌లో మంటలు చెలరేగాయి. రూ.5 లక్షల న ష్టం జరిగిందని అధికారులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాగపూర్ గుగ్గుస్ రైల్వేస్టేషన్ నుంచి 3,500 టన్నుల బొగ్గును కర్ణాటకలోని కేఎస్ఎన్‌కే రైల్వేస్టేషన్‌కు శనివారం వ్యాగన్‌లో తరలిస్తున్నారు. లింగంపేట స్టేషన్‌కు చేరుకున్నాక మంటలు చెలరే గాయి. స్టేషన్ మేనేజర్ వామన్ అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో సిబ్బంది వచ్చి ఆర్పివేశారు.

మన బల్లెం వీరులు



- జావెలిన్‌త్రోలో రాణిస్తున్న ఉమ్మడి జిల్లా క్రీడాకారులు
- నీరజ్ చోప్రా తమకు స్ఫూర్తి అంటున్న బల్లెం వీరులు
- అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తామంటున్న పలువురు..

కరీంనగర్‌స్పోర్ట్స్: భారత యువ సంచలనం, రెండు వరుస ఒలింపిక్స్‌లో బంగారు, రజత పతకాలు సాధించి, చరిత్రలో నిలిచిన బల్లెం వీరుడు నీరజ్ చోప్రానే తమకు స్ఫూర్తి అని ఉమ్మడి జిల్లాకు చెందిన జావెలిన్ త్రో క్రీడాకారులు అంటున్నారు. 2020 టోక్యోలో నీరజ్ సాధించిన బంగారు పతకంతో తాము జావెలిన్ త్రోకు శ్రీకారం చుట్టామని చెబుతున్నారు. నాలుగేళ్లలో ఆటలో మెళకువలు నేర్చుకున్నామని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించామని, పారిస్ ఒలింపిక్స్‌లో నీరజ్ రజతం సాధించడంతో తమలో ఉత్సాహం రెట్టింపైందని పేర్కొంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జావెలిన్‌త్రో క్రీడపై పెరుగుతున్న ఆసక్తి, క్రీడాకారుల అభిప్రాయాలు ఇవీ..

రాష్ట్ర చాంపియన్ లక్ష్యంగా..



ధర్మారం మోడల్‌స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నా. నా హ్యాండ్ పవర్ గమనించిన మా పీఈటీ బైకని కొమురయ్య జావెలిన్ త్రోలో ప్రాక్టీస్ ఇచ్చారు. తొలి ఏడాదే 2023లో హన్మకొండలో జరిగిన అండర్–16విభాగంలో రాష్ట్ర పోటీల్లో రాణించాను. ఇటీవల సూర్యాపేటలో జరిగిన రాష్ట్రపోటీల్లో 30మీటర్ల మేర బల్లెం విసిరాను. రాష్ట్ర చాంపియన్ కోసం సాధన చేస్తున్నా. – వేముల అఖిలేశ్, తెలంగాణ మోడల్ స్కూల్, ధర్మారం

రాష్ట్ర పోటీల్లో రాణిస్తా



పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నా. రెండేళ్లుగా పీడీ రవి జావెలిన్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. గతేడాది వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగోస్థానంలో నిలిచాను. ఈ ఏడాది జరిగే పోటీల్లో రాష్ట్రస్థాయిలో చాంపియన్‌గా నిలుస్తా. – ముక్కెర సంహిత, జిల్లా పరిషత్ పాఠశాల పెద్దపల్లి

క్రీడాకారులకు నీరజ్ స్ఫూర్తి



నీరజ్ చోప్రా రెండోసారి ఒలింపిక్స్‌లో పతకం సాధించడం గర్వకారణం. జూనియర్ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం. ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్న క్రీడాకారులతో క్రీడారంగం అభివృద్ధి చెందుతుంది. క్రీడాకారులు పట్టుదలతో సాధన చేస్తే భవిష్యత్‌లో మంచిస్థానంలో ఉంటారు. – కదారి రవి, ఫిజికల్ డైరెక్టర్, పెద్దపల్లి

జాతీయ పోటీల దిశగా..



కరీంనగర్ ప్రాంతీయ క్రీడాపాఠశాలలో 10వ తరగతి చదువుతున్నా. సొంతూరు మహబూబాబాద్. జావెలిన్ త్రోలో 4 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాను. అత్యధికంగా బల్లెంను 38మీటర్లు విసిరి సత్తా చాటాను. భవిష్యత్‌లో జాతీయ చాంపియన్‌గా నిలవాలని ఉంది. – జి.వైశాలీ, కరీంనగర్ క్రీడా పాఠశాల

యువతకు ఆదర్శం



పారిస్ ఒలింపిక్స్ రజతం సాధించిన గొప్ప క్రీడాకారుడు నీరజ్ చోప్రా. గతంలోనూ స్వర్ణం సాధించాడు. తన మొక్కవోని ఆత్మస్థైర్యమే తను మళ్లీ పతకం వైపుకు తీసుకెళ్లింది. నీరజ్ ప్రతిభతో మరెందరో క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశముంది. – బైకని కొమురయ్య, పీఈటీ, మోడల్ స్కూల్, ధర్మారం

ఈ ఏడాది పతకం సాధిస్తా..



మా సొంతూరు ఖమ్మం. కరీంనగర్ ప్రాంతీయ క్రీడాపాఠశాలలో 10వ తరగతి చదువుతున్నా. జావెలిన్‌త్రోలో ఇప్పటివరకు నాలుగసార్లు రాష్ట్రపోటీల్లో పాల్గొని పతకాలు సాధించా. రెండుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఈ ఏడాది జరిగే రాష్ట్ర, జాతీయపోటీల్లో పతకం సాధిస్తా. – జి.విశ్వంత్, కరీంనగర్ క్రీడా పాఠశాల

ఆసక్తి పెరుగుతోంది



2004 నుంచి 2012వరకు జావెలిన్ క్రీడలో రాణించాను. ఇప్పుడు కరీంనగర్‌లోని రూరల్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నా. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలను సాధించాను. ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా బంగారు, రజత పతకాలు సాధించడంతో జావెలిన్‌కు క్రేజ్ పెరిగింది. అథ్లెటిక్స్ ఎంచుకున్న చాలా మంది జావెలిన్ వైపుకు ఆసక్తి చూపుతున్నారు. – రేండ్ల శ్రీలత, జాతీయ జావెలిన్ క్రీడాకారిణి

కోడల్ని ఇంట్లోకి రానిస్తలేరు..

- కొడుకు మరణానంతరం గెంటేసిన అత్తామామ
- ముగ్గురు పిల్లలతో నానాతంటాలు పడుతున్న బాధితురాలు
- భర్త సంవత్సరీకం అత్తింటి ఎదుటే నిర్వహణ


పిల్లలతో కలిసి భర్త సంవత్సరీకం నిర్వహిస్తున్న రవళ

హుజూరాబాద్‌రూరల్: కొడుకు చనిపోయాడు.. ముగ్గురు పిల్లలున్న కోడల్ని చేరదీయాల్సిన అత్తామామ ఆమెను ఇంట్లో నుంచి గెంటేశారు.. బాధితురాలు భర్త మృతిచెందిన బాధను దిగమింగుకొని ఏడాదిగా నానాతంటాలు పడుతూ పిల్లలను పోషించుకుంటోంది. చివరికి భర్త సంవత్సరీకం రోజైనా రానిస్తారని ఆశతో వస్తే తాళం వేసి వెళ్లిపోయిన అమానవీయ ఘటన శనివారం హుజూరాబా ద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామానికి చెందిన రావుల మంజుల–సురేందర్ దంపతుల కూతురు రవళిని హుజూరాబాద్‌కు చెందిన వీరగోని లచ్చమ్మ–మొగిలి దంపతుల కుమారుడు శ్రవణ్‌కు ఇచ్చి, ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక బాబు జన్మించారు. శ్రవణ్ హుజూరాబాద్ పట్టణంలో గిఫ్ట్ షాపు నిర్వహించేవాడు. ఆనందంగా సాగుతున్న జీవితంలో ఒక్కసారిగా కుదుపు.. శ్రవణ్‌కు కేన్సర్ సోకడంతో గతేడాది ఆగస్టులో చనిపోయాడు.

కొడుకే లేనప్పుడు నువ్వెందుకని..

భర్త మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న రవళికి అత్తామామ నరకం చూపించారు. తమ కొడుకే లేనప్పుడు నీతో మాకేం పని అంటూ బయటకు గెంటేశారు. పూజారులు కూడా ఆరు నెలలపాటు ఇల్లు వదిలేయాలని చెప్పడంతో రవళి ముగ్గురు పిల్లలతో కలిసి, అద్దె ఇంట్లో ఉంటూ గిఫ్ట్ షాపు నడుపుతోంది. పలుమార్లు అత్తామామను కలిసి, తనను, పిల్లల్ని చేరదీయాలని వేడుకున్నా ససేమిరా అన్నారు. కనీసం శ్రవణ్ సంవత్సరీకం రోజైనా(శనివారం) పిలుస్తారని ఆశతో ఎదురుచూసింది. కానీ, రమ్మనకపోగా ఇంటికి తాళం వేసుకొని, వెళ్లిపోయారు. చేసేదేమీ లేక రవళి అత్తింటి ఎదుటే భర్త సంవత్సరీకం నిర్వహించింది. చిన్న పిల్లలతో కలిసి ఆమె కార్యక్రమం చేయడం చూసి, చుట్టుపక్కలవారు కంటతడి పెట్టారు. రవళికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ఆమె అత్తామామను సంప్రదించే ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.

రాజన్నకు మొక్కులు



వేములవాడ: రాజన్నను శనివరం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తడిబట్టలతో తలనీలాలు, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల ఏర్పాట్లను ఈవో వినోద్‌రెడ్డి పరిశీలించారు. స్థానిక పోలీసులు పట్టణంలో, ఎస్పీఎఫ్ సిబ్బంది ఆలయంలో బందోబస్తు నిర్వహించారు.

'అనిరుధ్ కుటుంబాన్ని ఆదుకుంటాం'


అనిరుధ్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): పెద్దాపూర్ గురుకులంలో అస్వస్థతకు గురై మృతిచెందిన అనిరుధ్ కుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అనిరుధ్ మరణంపై ప్రభుత్వం అన్ని కోణాల్లో విచారణ చేపడుతుందని తెలిపారు. తమ కుమారుడిని పాము కరిచిందని తల్లిదండ్రులు ఎడమల ప్రియాంక–కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై కలెక్టర్‌తోపాటు గురుకులం ఉన్నతాధికారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. అనిరుధ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం నారాయణపూర్‌లో ఇటీవల అనుమానాస్పదంగా మరణించిన లింగాల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, లింగంగౌడ్, గిరిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాహెబ్, బాబు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టు యోగి మరణం తీరని లోటు


నివాళి అర్పిస్తున్న ఫొటో, వీడియో జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియన్ బాధ్యులు

కరీంనగర్ కల్చరల్: ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువ జర్నలిస్టు యోగి బలవన్మరణానికి పాల్పడటం యావత్ జర్నలిస్టు సమాజానికి తీరని లోటని ఫొటో, వీడియో జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియన్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎండీ.షూకూర్, ఎ.శైలేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, యోగి చిత్రపటానికి నివాళి అర్పించారు. హనుమకొండ జిల్లాలోని తన కార్యాలయంలో కూతురితో సహా ఉరేసుకోవడం బాధాకరమన్నారు. చాలీచాలని వేతనాలతో సమాజంలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఆదరణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిలా ఉన్న జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి జన్నారం శ్రీనివాస్, నాయకులు దండు సంపత్, ఆంజనేయులు, నర్సింగ్, రవి కుమార్, సుధీర్, ఫొటోగ్రాఫర్లు కిరణ్, రంజిత్, రాంప్రసాద్, శ్రీధర్, సుధాకర్, సంతోష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్


అరెస్టు చూపుతున్న పోలీసులు

కోరుట్ల: కోరుట్ల, జగిత్యాల, మెట్‌పల్లి ఏరియాల్లో దొంగతనాలను పాల్పడుతున్న ఓ వ్యక్తితో పాటు మరో బాలుడిని అరెస్టు చేసినట్లు కోరుట్ల సీఐ సురేష్‌బాబు తెలిపారు. శనివారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. జగిత్యాల మండలం పొలాసకు చెందిన ఎంఏ.హర్షద్, అతని మేనల్లుడు (మైనర్) కలిసి కొంతకాలంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిపై గతంలో జగిత్యాలరూరల్, టౌన్, మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్లలో బైక్‌లు, షాపుల్లో చోరీలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. ఈనెల 5న కోరుట్లలో ఓ బైక్ దొంగతనం, 7న మార్కెట్‌లోని ఓ కిరాణషాపు తాళాలు పగులకొట్టి దొంగతనం చేసి డబ్బులు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపడుతుండగా.. పట్టణ శివారులోని కావేరి గార్డెన్ సమీపంలో హర్షద్, అతడి మేనల్లుడు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా చేసిన దొంగతనాలను వెల్లడించారు. వారి నుంచి ఓ బైక్, రూ.27వేలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వీరిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల ఎస్సై కిరణ్, కానిస్టేబుళ్లు విజయ్, ఎల్లయ్య, సత్తయ్య, సాగర్, శ్రీనివాస్‌ను ఎస్పీ అశోక్‌కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు అభినందించారు.

'అల్ఫోర్స్'లో మేనేజ్‌మెంట్ క్లబ్ ప్రారంభం


మట్లాడుతున్న ప్రొఫెసర్ మనోహర్

కొత్తపల్లి(కరీంనగర్): కరీంనగర్ సూర్యనగర్‌లోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మేనేజ్‌మెంట్ క్లబ్‌ను శాతవాహన యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ హెచ్‌వోడీ ప్రొ.మనోహర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపార, మేనేజ్‌మెంట్ రంగంలో పోటీని తట్టుకునేలా విద్యార్థినులను తీర్చిదిద్దేందుకు యాజమాన్యం ఈ క్లబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వ్యవస్థాపక నైపుణ్యాలు, క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్, సెమినార్లు, ప్రదర్శనల ద్వారా విద్యార్థినుల నైపుణ్య సామర్థ్యాలు పెరుగుతాయని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థినులకు చదువుతోపాటు అదనపు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఈ క్లబ్ దోహదపడుతుందని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే పోటీల్లో చాంపియన్‌షిప్‌ను, మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందువచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, మేనేజ్‌మెంట్ హెచ్‌వోడీ, అధ్యాపకులున్నారు.

కళలకు కాణాచి గోదావరిఖని


వేడుకలను ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణన్, మాజీ మంత్రి ఈశ్వర్, నృత్యం చేస్తున్న కళాకారులు

- సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణన్
- జాతీయ కళోత్సవాలు ప్రారంభం

జ్యోతినగర్(రామగుండం): కళాకారులకు పుట్టినిల్లు, కళలకు కాణాచి గోదావరిఖని అని సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ సబ్ రిజిస్ట్రార్ ఏపీ.లక్ష్మీనారాయణన్ అన్నారు. శనివారం రాత్రి ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రం ఆడిటోరియంలో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కళోత్సవాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్ల బంగారు గనులు ఉన్న ప్రాంతంలోని కళాకారులకు నల్ల వజ్రం పేరిట అవార్డులు ప్రదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గోదావరిఖనికి చెందిన సంకె రాజేశ్ అకాడమీని స్థాపించి, దేశ, విదేశాలలో కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వేడుకల ముగింపు కార్యక్రమం ఆదివారం జరగనుందని తెలిపారు. సినీనటుడు శివారెడ్డి చేసిన మిమిక్రీ ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలువురికి అతిథుల చేతులమీదుగా నల్ల వజ్రం పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, డీసీపీ రాజు, ఏసీపీ ప్రతాప్, సినీనటుడు రామలింగారెడ్డి, సంస్థ కోశాధికారి మేకల శ్రీధర్ యాదవ్, కె.స్వామి, మేజిక్ రాజా, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

అవధానం.. తెలుగు భాషకు ఆభరణం

- పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్‌లాల్


అష్టావధానంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, కవులు

కరీంనగర్‌కల్చరల్: అవధానం.. తెలుగు భాషకు ఆభరణమని, ఇది ఏ భాషకు సాధ్యం కాని ప్రక్రియ అని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. తెలుగు వారికి సొంతమైన అవధానాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, పండితులు, కవులపై ఉందని పేర్కొన్నారు. శనివారం తెలుగు పద్య కవితా సదస్సు ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్లో సంస్కృతాంధ్ర ద్రవిడ జ్యోతిష్య వాస్తు పండితుడు గోవర్ధన రాఘవాచార్యులు స్మృత్యర్థం ప్రముఖ సాహితీవేత్త, అవధాని డాక్టర్ గంద్ర లక్ష్మణరావు అష్టావధానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే అవధానాన్ని అలవాటు చేస్తే భావితరాలకు పూర్తిగా అందుతుందని తెలిపారు. లక్ష్మణరావు 70 ఏళ్ల వయసులో అవధానాన్ని ప్రారంభించి, ముందుకు సాగడం గొప్ప విషయమన్నారు. వివేకానంద విద్యానికేతన్ పాఠశాల చైర్మన్ సొగాని కొమురయ్య, కవులు కేఎస్.అనంతాచార్య, రామక విటల్ శర్మ, సుదర్శనం వేణు శ్రీ, రాజా రామ్మోహన్ శర్మ, గాజుల రవీందర్, తత్వాది ప్రమోద్, కాండూరి వెంకటేశ్వర్లు, బీవీఎస్.స్వామి, శేషం శ్రీనివాసాచార్యులు, బీఎన్నార్ శర్మ, నీలగిరి అనిత, గోవర్దనం శేషాచార్యులు తదితరులున్నారు.

'నలిమెల' సాహిత్యం.. నిబద్ధతకు నిదర్శనం

- సుద్దముక్క ద్వితీయ సంపుటి ఆవిష్కరణలో పలువురు వక్తలు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

కరీంనగర్‌కల్చరల్: డాక్టర్ నలమెల భాస్కర్ సాహిత్యం నిబద్ధతకు నిదర్శనమని, ఆయన నిఖార్సయిన సాహితీవేత్త అని పలువురు వక్తలు అన్నారు. శనివారం సాహితీ సోపతి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో సుద్దముక్క ద్వితీయ సంపుటి ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ మాట్లాడుతూ.. తాను పాటించేదే రాయగల, చెప్పగల సాహిత్య జీవి, దేశంలోని 14 భాషలను ఔపోసన పట్టిన గొప్ప సాహితీవేత్త భాస్కర్ అని కొనియాడారు. డాక్టర్ నలిమెల భాస్కర్ మాట్లాడుతూ.. కవిత్వం విలసిల్లిన నేలలో మానవత్వం పరిమళిస్తుందని అన్నారు. స్థానిక చరిత్రను, కవుల కవిత్వాన్ని యువ కవులు, రచయితలు అధ్యయనం చేయాలన్నారు. దయాగుణం అలవర్చుకొని, దుఃఖిత సమాజానికి చేతనైన సాయం చేయాలని కోరారు. జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అన్నాడి గజేందర్‌రెడ్డి పుస్తక పరిచయం చేశారు. కవి నేపథ్య వివరాలను భాస్కర్ బాల్య మిత్రుడు వేముల సత్యనారాయణ వివరించారు. పుస్తకంలోని కవితలను నంది శ్రీనివాస్, కందుకూరి అంజయ్య, కేఎస్.అనంతాచార్య, గాజుల రవీందర్, గాజోజు, నాగభూషణం, కూకట్ల తిరుపతి, విలాసాగరం రవీందర్ చదివి వినిపించారు. ఇటీవల మరణించిన రచయిత, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ బండారి అంకయ్యకు నివాళి అర్పించారు. తెలంగాణ రచయితల వేదిక, సాహితీ సోపతి కార్యక్రమాల నిర్వహణకు అక్కెపెల్లి బాల్ రెడ్డి రూ.వేలను నిర్వాహకులకు అందించారు. కవి అన్నవరం దేవేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమన్వయ కర్తలు సీవీ కుమార్, దామరకుంట శంకరయ్య, కవి జూకంటి జగన్నాథం, కథా రచయిత పెద్దింటి అశోక్‌కుమార్, కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.


తండ్రిని కూతుళ్లు వద్దన్నారు..

- నిరాదరణకు గురై, బస్టాండ్‌కు చేరిన వృద్ధుడు
- తిండి దొరక్క, ఒంట్లో సత్తువ లేక నరకయాతన
- చేరదీసిన కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు
- వీబీ ఫౌండేషన్ నిర్వాహకుడికి అప్పగింత


లింగయ్యను వీరమాధవ్‌కు అప్పగిస్తున్న పోలీసులు

కరీంనగర్‌టౌన్: మానవత్వం మంటగలిసింది.. వృద్ధాప్యంలో తన పిల్లలు, మనవలు, మనవరాళ్లతో సంతోషంగా గడపాల్సిన సమయంలో నిరాదరణకు గురయ్యాడు.. అందరూ ఉన్నా అనాథగా మారిన ఓ వృద్ధుడు బస్టాండ్‌కు చేరాడు.. ఆకలితో అలమటిస్తుంటే పోలీసులు చేరదీశారు. వారి వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పెద్దంపేటకు చెందిన ఇల్లందుల లింగయ్యకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరికీ వివాహాలు జరిపించాడు. కానీ, వృద్ధాప్యంలో ఉన్న తండ్రి బాగోగులు చూసుకోవడానికి వారు అంగీకరించలేదు. తీవ్ర మనోవేదనకు గురైన లింగయ్య కొన్ని రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చి, కరీంనగర్ బస్టాండ్‌లో ఉంటున్నాడు. తిండి లేక, ఒంట్లో సత్తువ లేక పట్టెడు మెతుకుల కోసం శనివారం అటూఇటు తిరుగుతున్న ఆయనను కరీంనగర్ వన్ టౌన్ సీఐ సరిలాల్ గమనించారు. వివరాలు అడగగా తన బాధంతా చెప్పుకున్నాడు. స్పందించిన ఆయన వెంటనే కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల వీబీ ఫౌండేషన్ వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకుడు వీరమాధవ్‌కు సమాచారం అందించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆయనకు వృద్ధుడిని అప్పగించడంతో ఆశ్రమానికి తీసుకెళ్లారు.

'జ్యోతిష్మతి' విద్యార్థులకు ఏఈఈ ఉద్యోగాలు


వివిధ కంపెనీలకు ఎంపికైన విద్యార్థులు

- ఎంఎన్‌సీ కంపెనీల్లో మరో ఐదుగురు ఎంపిక


ఏఈఈలుగా ఎంపికైన రఘు, సాయికుమార్

తిమ్మాపూర్(మానకొండూర్): మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(అటానమస్)కు చెందిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో సత్తా చాటుతున్నారు. ఇటీవలే ఇద్దరు పూర్వ విద్యార్థులు భారీ ప్యాకేజీతో కొలువులు సాధించారు. తాజాగా మరో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల ప్రకటించిన ఏఈఈ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గడికొప్పుల రఘు గిరిజన సంక్షేమ శాఖలో ఏఈఈగా, వాసం సాయికుమార్ పంచాయతీరాజ్ శాఖలో ఏఈఈగా ఉద్యోగం పొందారు. వారిని జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జె.సాగర్‌రావు, సెక్రటరీ జె.సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ కేఎస్.రావు, డీన్ అకాడమిక్స్ పీకే.వైశాలి శనివారం అభినందించారు. ఎలాంటి కోచింగ్ తీసుకోలేదని, కళాశాల అధ్యాపకులు పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఇచ్చిన సూచనలు, సలహాలతోనే కొలువులు సాధించామని విద్యార్థులు తెలిపారు.

ఎంఎన్‌సీ కంపెనీలకు ఎంపిక..

జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో మంచి ప్యాకేజీతో ఎంఎన్‌సీ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. బ్రాడ్రిడ్జ్‌లో మెయిన్ ఫ్రేమ్ డెవలపర్‌గా పి.అక్షయ, క్యాబ్ జెమినీలో అనలిస్టుగా సీహెచ్.వర్ష, రిటైల్ టీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఎస్.గణేశ్ రెడ్డి, టెక్ మహీంద్రాలో అసోసియేట్ కస్టమర్ సపోర్ట్‌గా బి.అంబిక, అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా సీహెచ్.సంజన ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ సాగర్‌రావు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

ADMISSION FOR GUIDANCE

■ GNM, B.Sc నర్సింగ్, అగ్రికల్చర్, D. ఫార్మసీ, B. ఫార్మసీ DPT, BPT, MPT, BAMS, BHMS, BUMS, BNYS, 9494903629 కొన్ని సీట్లు మాత్రమే. [W-1242442]

REAL ESTATE

TO-LET

■ కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల తోవకు బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురు గాగల బిల్డింగ్‌లో కింద షట్టర్ మరియు పైన 2 BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. ఫోన్: 9390978999, 7702388808. [HA-440]

LEASE / RENT

■ అల్గునూర్ గ్రామములో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్డుకు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును.ఫోన్: 9390978999, 7702388808 [HA-442]

■ అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూలు యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును.ఫోన్: 9390978999, 7702388808 [HA-441]

www.sakshi.com

WANTED

■ మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు అమ్మాయి కావలెను. చదువుతో నిమిత్తం లేకుండా మంచి వాక్చాతుర్యం గల నమ్మకంతో పర్మినెంట్‌గా పని చేసే అమ్మాయి కావలెను. సంప్ర॥ సెల్: 8341220970. [K-1187250]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీతం 18K ఫోన్: 9160900024, 9640400073 [H-796264]

■ హైదరాబాద్‌లో జాబ్స్: సేల్స్ గర్ల్స్ జీతం: 15K + TA ఇన్సెంటివ్స్, ఫ్రీ రూం + భోజనం, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ జీతం: 20K+TA+DA ఇన్సెంటివ్స్, RINAN ఫోన్: 9505393395, 9347311065 [HA-796149]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact: 9951602933, 9951602824

క్లుప్తంగా

ప్రతిభా పురస్కారాల ప్రదానం



విద్యార్థులకు ప్రతిభా పురస్కారం అందజేస్తున్న వోపా బాధ్యులు

విద్యానగర్(కరీంనగర్): విశ్వ బ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కరీంనగర్ నియోజకవర్గ ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం నగరంలోని స్వర్ణకార సంఘం భవనంలో పదోతరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు జీటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య, రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి, జిల్లా అధ్యక్షుడు కట్ట విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి గజ్జెల హరిహరాచారి, కోశాధికారి యాస్వాడ అంజయ్యతోపాటు యాస్వాడ చంద్రమౌళి, వేములవాడ మధుసూదనాచారి, శ్రీరామోజు సత్యనారాయణ, శ్రీమంతుల సత్యనారాయణ, రుద్రోజు రాజమౌళి, ఏర్రోజు సత్యనారాయణ, పెద్దపెల్లి హరిమోహన్, ముత్తోజు శ్రీధర్, పుసాల బ్రహ్మనందం, గద్దె ప్రభాకర్, రావుల చొక్కయ్య, మాంగళ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న ఫాతిమారెడ్డి

కొత్తపల్లి: కరీంనగర్‌లో గౌరు నారాయణరెడ్డి స్మారకార్థం ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో రేకుర్తిలోని ప్యారడైజ్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. కరాటేలోని వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన జి.అనూన్య, ఎం.సమీక్ష, కె.వందిత, సీహెచ్ మనస్విని, రుషిదా ఆనమ్, నమీరా, ఎస్‌కే ఆరీఫీలను శనివారం ఆయన అభినందించారు. అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, కరాటే మాస్టర్ శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'బూర్ల'కు సినారె పురస్కారం

కరీంనగర్ కల్చరల్: మహాకవి సినారె సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఏబీఆర్ ఏసీ కన్వెన్షన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, కవి బూర్ల వెంకటేశ్వర్లు సినారె పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షుడు గంటా జలేందర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని బూర్ల స్వీకరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతకు పలు సాహితీ సంస్థల బాధ్యులు అభినందనలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందిస్తున్న లావణ్య, నర్సింగం

విద్యానగర్(కరీంనగర్): నగరంలోని శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఈనెల 7న వీధికుక్క దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి శనివారం ఆ ప్రాంతానికి చెందిన వరాల లావణ్య నర్సింగం దంపతులు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, సమాజసేవకురాలు మెతుకు హేమలత, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఇంటిపై జాతీయ జెండా ఎగురవేద్దాం

కరీంనగర్‌టౌన్: ఈనెల 11 నుంచి 15 వరకు తలపెట్టిన హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్ అన్నారు. శనివారం గోదాంగడ్డలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో గుంజేటి శివకుమార్ ఆధ్వర్యంలో నాయకులు కళ్లెం వాసుదేవరెడ్డి, కాసర్ల ఆనంద్, తణుకు సాయి, పురం హరి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం

కరీంనగర్‌కల్చరల్: సుప్రీంకోర్టు ఇటీవల ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని సింధు కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీల్లో కొంతమందికి లాభం జరుగుతున్నందున అన్ని కులాలకు లాభం జరగాలని ఎన్నో ఏళ్లుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేశారని అన్నారు. ఆయన పోరాట ఫలితమే నేడు సుప్రీంకోర్టు తీర్పునకు కారణమైందన్నారు. ఈ వర్గీకరణతో మాదిగ, మాల ఉప కులాలకు న్యాయం జరుగుతుందన్నారు.

ఇంటింటా మువ్వన్నెలు..

- 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా'
- ఇళ్లపై రెపరెపలాడనున్న త్రివర్ణ పతాకం
- దేశభక్తి పెంపొందుతుందంటున్న పలువురు



నగరంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న జెండాలు

విద్యానగర్(కరీంనగర్): భారత ప్రజల ఆత్మగౌరవం, గుండె చప్పుడు, సార్వభౌమాధికారత్వం అన్నీ కలిసి రెపరెపలాడే కీర్తి శిఖరం మువ్వన్నెల జెండా. స్వాతంత్య్ర భారత్ 78 ఏళ్ల ప్రస్థానంలో దేశ ప్రజల త్యాగాలు చిరస్మరణీయం, స్వాతంత్య్రానికి ముందునాటి ఆత్మవిశ్వాసం, శాంతిమార్గంలో విజయ దరహాసం భారత్‌కే సొంతం, అనేక సవాళ్లు ఎదుర్కొంటూ విజయవంతంగా 75 ఏళ్ల స్వాతంత్య్రాన్ని ఆజాదీ కా అమృత్ మహోత్సవంగా జరుపుకుని ధీరోదాత్త శాంతి దేశంగా ముందుకు సాగుతున్న వేళ 78వ వేడుకలను ఈనెల 7నుంచి 15వరకు ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా పేరున ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతీ భారతీయుడు తన ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేస్తూ సుసంపన్న భారత ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటుతూ భావితరాల్లో దేశ భక్తిని పెంపొందించేందుకు ఇంటింటా జెండా పండుగ వేళ భిన్నవర్గాల వారి మనోగతం.

ఏకతాటిపైకి తెస్తుంది



దేశంలోని ప్రతీ ఇంటిపై జెండా ఎగురవేయడం భారతీయుడు గర్వించే విషయం. భారతీయ ప్రజలను ఏకతాటిపైకి తెస్తుంది, ,మన దేశంపై ఉన్న గౌరవాన్ని భిన్నత్వంలో ఏకత్వంలా బలపరుస్తుంది,
– మెతుకు హేమలత, న్యాయవాది, కరీంనగర్

ఉత్సాహాన్నిస్తుంది



దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని ప్రతిబింబింపజేసే మన మువ్వన్నెల జెండా దేశ ప్రజలందరిని ఒక్క తాటిపైకి తెచ్చింది. ప్రతీ స్వాతంత్య్ర వేడుకల్లో ప్రతీ ఇంటా జెండా పండుగా దేశ ప్రజలందరిలో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తూ దేశభక్తిని పెంపొందిస్తుంది.
– ఎ.కిరణ్‌కుమార్, జాతీయ యువజన అవార్డుగ్రహీత, కరీంనగర్

గర్వించ దగ్గ విషయం



శ్రేష్ఠ భారత్ దిశగా జాతిని చైతన్యంతో ఉరకలెత్తించే స్వాతంత్య్ర వేడుకల్లో ప్రతీ ఇంటిపై జెండా ఎగరడం దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంచుతుంది. దేశం ఉన్నతి వైపు అడుగులు వేస్తూ ప్రపంచ దేశాలకు మార్గదర్శన దిశగా ఎదగడం ప్రతీ భారతీయుడు గర్వించ దగ్గ విషయం. – కేఎస్. అనంతాచార్య, ఉపాధ్యాయుడు, సాహితీవేత్త, కరీంనగర్

దేశ కీర్తికి ప్రతీక



జెండా దేశ కీర్తికి ప్రతీకగా నిలుస్తుంది. ఎంతోమంది త్యాగాలకు మన జెండా నిదర్శనం, సుసంపన్నమైన మన దేశం ఎంతో సాధించింది. అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ ప్రపంచ దేశాల్లో ప్రత్యేకతను చాటుకుంటుంది. ఆర్థికంగా ఉన్నతిలోకి వచ్చాం. రానున్న రోజుల్లో మన దేశం అగ్ర దేశం అవుతుంది. – వేములవాడ ద్రోణాచారి, కవి, రచయిత, కరీంనగర్

బాధ్యతను పెంచుతుంది



ఇంటింటా జెండా పండుగ మనందరిలో దేశభక్తిని, దేశంపై మన బాధ్యతను పెంచుతుంది. శాంతి అభిమతంగానే ముందుకు పోతూ నేడు ప్రపంచ దేశాల్లో ప్రత్యేకత చాటుకుంటుంది. జెండా పండుగా అందరిలో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది.
– వాసాల అఖిల్, పద్మశాలి యువజన సంఘం బాధ్యులు, కరీంనగర్

అభాగ్యులకు అండగా సీఎంఆర్ఎఫ్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కమలాకర్

కరీంనగర్: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.3,43,12,448 విలువ గల చెక్కులను 1,221 మంది లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయ నిధి కింద అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లాస్వరూపారాణి, హరిశంకర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, అబ్బాస్ షమీ, సంపత్‌రావు, బండారి వేణు, ఏవీ రమణ, ఐలేందర్ యాదవ్, మాధవి మహేశ్, ప్రశాంత్, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా అభియాన్'ను జయప్రదం చేయండి



బావుపేటలో అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

కొత్తపల్లి: మన్ కీ బాత్‌లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను జయప్రదం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్‌రెడ్డి కోరారు. శనివారం కొత్తపల్లి మండలం బావుపేటలోని అంబేడ్కర్, మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను శుద్ధి చేసి నివాళి అర్పించారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యత అని, అదేవిధంగా రాబోవు తరాలకు స్వాతంత్ర సమర యోధుల త్యాగ స్ఫూర్తిని అందించేందుకు దోహపడుతుందన్నారు. పంద్రాగస్టు రోజున ప్రతిఒక్కరూ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలన్నారు. పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రతన్, అనిల్, నాయకులు అంజని కుమార్, తిరుపతి, రేణు, పరశురాం, ప్రశాంత్, కరుణాకర్, శ్రీనివాస్, జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మల్కాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో బాల్‌రెడ్డితో పాటు శ్రీనివాస్, అంజనేయులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను సక్సెస్ చేయండి

కరీంనగర్‌టౌన్: ప్రధాని మోదీ పిలుపుమేరకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం సన్నాహక సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శశిధర్ శ్రీకాంత్, సంపత్, సాయికృష్ణ, మహేశ్, అశోక్, ప్రసన్న, రమేశ్, నరేశ్, సాయికృష్ణ, సమరసింహ, రాము, లక్ష్మణ్, ప్రదీప్, అరుణ్, రాజేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహాన్ని శుద్ధి చేసిన బీజేపీ నేతలు

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మహనీయుల విగ్రహాలను శుద్ధి చేయడంలో భాగంగా శనివారం రేకుర్తిలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని యూవ మోర్చా ప్రెసిడెంట్ పొన్నాల రాము ఆధ్వర్యంలో పాలతో శుద్ధి చేశారు. బీజేపీ నాయకులు బాస సత్యనారాయణ, బోయినపల్లి ప్రవీణ్‌రావు, జాడి బాల్‌రెడ్డి, జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ, పర్వతం మల్లేశం, గోదారి నరేశ్, విష్ణు ప్రసాద్‌రావు, పింగిలి ప్రతాప్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాకేశ్, శివ, రావుల భాస్కర చారి, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మార్ఫింగ్ చేసిన వారిపై చర్య తీసుకోవాలి



సీఐకి ఫిర్యాదు చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ కార్పొరేషన్: యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ ఆడియో కాల్స్‌ను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యతీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు వన్‌టౌన్ సీఐ సరిలాల్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. పదేళ్ల క్రితం రాహుల్ ఎన్‌ఎస్‌యూఐలో ఉన్నప్పుడు ఓ కళాశాలలో కార్యక్రమం సందర్భంగా మాట్లాడిన ఆడియో కాల్స్‌ను మార్ఫింగ్ చేసి పెరాల సాయికిరణ్‌రావు, హర్షవర్ధన్ తదితరులు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై చర్యతీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ ముదిరాజ్, ఎండీ. నవాజ్, కిమ్ ఫహాద్, కృపసాగర్, కాశిఫ్ మీర్జా, మడుగుల ప్రవీణ్, గజన్ నాయక్, జాప శ్రవణ్‌రెడ్డి, మునిగంటి హరీశ్, మంద వెంకటేశ్, కొక్కు సందీప్, బుస సందీప్, సాయి, అనురాగ్ దాసారపు తదితరులు ఉన్నారు.

'కొత్త రైల్వే లైన్ తీసుకురాని సంజయ్'

కరీంనగర్ కార్పొరేషన్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అసమర్థత వల్లే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఒక్క కొత్త రైల్వేలైన్ కూడా రాలేదని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర మంత్రివర్గం ఈనెల 9వ తేదీన ఎనిమిది కొత్త రైల్వే లైన్‌లకు ఆమోదం తెలిపితే, అందులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఒక్క లైన్ కూడా లేదన్నారు. అసలు కొత్త రైల్వే లైన్ కోసం ఏమైనా ప్రయత్నం చేశారా అనేది బండి సంజయ్ ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వేములవాడ, కొండగట్టులను కలిపేలా కొత్త రైల్వేలైన్ ప్రాజెక్ట్‌ను తీసుకురావాలని సూచించారు.

గురుకుల పాఠశాలకు బస్సు అందజేత



పాఠశాలకు బస్సు అందజేస్తున్న పునీత్‌కుమార్

కరీంనగర్‌కల్చరల్: నిర్మల్ జిల్లా కడెం మండలం అల్లంపల్లిలో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల పాఠశాలకు శనివారం నగరంలోని ఎల్ఐసీ కార్యాలయంలో సంస్థ దక్షిణ మధ్య జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ రూ.31లక్షల విలువ చేసే బస్సును అందజేశారు. ఎల్ఐసీ కేవలం బీమా వ్యాపారమే కాకుండా తమ సామాజిక బాధ్యతలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతూ దేశానికి ఆర్థిక వెన్నెముకగా నిలస్తోందని తెలిపారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ (మార్కెటింగ్) ఉతుప్ జోసెఫ్, కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రసాద్‌రావు, జెట్ సొసైటీ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, ఎల్ఐసీ మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కే. శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేశ్‌ఖన్నా, అధికారుల సంఘం నాయకులు రాజనరేందర్, ఆర్.సత్యనారాయణ, వాసుదేవరెడ్డి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

కరీంనగర్‌రూరల్: బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో శనివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. బొమ్మకల్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి బాలమ్మ, కరీంనగర్‌కు చెందిన అనసూయ, శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన చింతరెడ్డి మణెమ్మ, తిమ్మాపూర్ మండలం పోరండ్లకు చెందిన తోడంగ లచ్చవ్వలకు కంటికి శస్త్ర చికిత్సలు చేశారు. అనంతరం పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ అధ్యక్షుడు చింతల కిషన్‌పటేల్, రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేశ్, ట్రస్ట్ మెంబర్ కోల అన్నారెడ్డి, ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, కన్నాపూర్ గ్రామం తాజా మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, పోతారం మాజీ ఎంపీటీసీ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ బాధితులకు నివాళి



కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న తపస్ బాధ్యులు

కరీంనగర్: బంగ్లాదేశ్‌లో జరిగిన హింసకాండలో మృతి చెందిన హిందువులకు మద్దతుగా శనివారం నగరంలోని తెలంగాణ చౌక్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్ట రాజేశ్వర్, అన్నమనేని తిరుపతిరావు, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్‌రావు, వివిధ జిల్లాల, రాష్ట్ర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుంతపై చాంబర్ ఏర్పాటు



సాక్షి స్పందన

కరీంనగర్ కార్పొరేషన్ :నగరంలోని న్యూ సరస్వతినగర్‌లో నడిరోడ్డుపై ఏర్పడిన గుంతను శనివారం నగరపాలక సంస్థ సిబ్బంది పూడ్చారు. గుంతపై చాంబర్‌ను ఏర్పాటు చేసి మట్టిపోసి చదును చేశారు. తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా కాలనీ వాసులు 'సాక్షి' ద్వారా నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు 'సమస్యను వాట్సప్ చేయండి' అనే శీర్షికను 'సాక్షి' ప్రారంభించడం తెలిసిందే. ఈక్రమంలోనే 20వ డివిజన్ పరిధిలోని న్యూసరస్వతినగర్ కాలనీలో నడిరోడ్డుపై చాంబర్ కోసం తీసిన గుంత ప్రమాదకరంగా మారిందని, కాలనీ వాసి ముద్దసాని సతీశ్ 'సాక్షి' ద్వారా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన నగరపాలక సంస్థ అధికారుల ఆదేశంతో సిబ్బంది శనివారం గుంతను పూడ్చారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94400 77555

సమాచారం

నేడు 'భక్తి గీతాల గాన లహరి' పుస్తకావిష్కరణ

విద్యానగర్(కరీంనగర్): శ్రీనీలకంఠ భజన మండలి తొలి వార్షికోత్సవం సందర్భంగా రూపొందించిన భక్తి గీతాల గాన లహరి పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం కరీంనగర్ ఫిల్మ్‌భవన్‌లో నిర్వహిస్తున్నట్లు భజన మండలి బాధ్యులు పంజాల శ్రీధర్ గౌడ్ తెలిపారు.

బ్లడ్ స్టోరేజీ

కరీంనగర్‌టౌన్: కరీంనగర్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజీ సెంటర్‌లో శనివారం వరకు ఏ పాజిటివ్ 11, బీ పాజిటివ్ 09, ఓ పాజిటివ్ 19, ఓ నెగెటివ్ 03, ఏ నెగెటివ్ 01, ఏబీ నెగెటివ్ 01 యూనిట్ల రక్తం అందుబాటులో ఉందని రెడ్‌క్రాస్ సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి తెలిపారు. అత్యవసరంగా రక్తం కావాలిన్న వారు ఫోన్:95025 02942 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

అన్నదానం మహాదానం



విద్యార్థులతో టీఎన్జీవో నేతలు

కరీంనగర్ అర్బన్: అన్నదానం మహాదానమని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నగర శివారులోని మానసిక వికలాంగుల పాఠశాలలో టీఎన్జీవోల సంఘం నేతలు ఒంటెల రవీందర్‌రెడ్డి, బరిగెల శ్రీనివాస్‌లు వారి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంతోషం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు దాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్, మారుపాక రాజేశ్ భరద్వాజ్, తిమ్మాపూర్ కార్యదర్శి నాగరాజు, ప్రిన్సిపాల్ సతీశ్, హాస్టల్ వార్డెన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకవుతున్నా పట్టించుకోని అధికారులు



నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

కరీంనగర్‌కల్చరల్: నగరంలోని కోతిరాంపూర్ నుంచి కమాన్‌కు వచ్చే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న రోడ్డుపై నల్లా పైపులైన్ లీకవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. పైప్‌లైన్ మరమ్మతు చేపించడంలో ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పైపులైన్ లీకేజీతో అక్కడ ఉన్న ఇళ్లలోకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. నగరంలో ప్రధాన రహదారులపై ఈ విధంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, కార్యవర్గ సభ్యులు కూన రవీందర్, భాస్కర్, శశి, కొమ్ము రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమాచారం



కరీంనగర్–తిరుపతి రైలు వివరాలు

- కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో ప్రతీ గురు, ఆదివారాల్లో రాత్రి 7.10గంటలకు రైలు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8గంటలకు తిరుపతికి చేరుకుంటుంది.
- తిరుపతి నుంచి ప్రతీ బుధ, శనివారాల్లో రాత్రి 8గంటలకు బయలు దేరి మరుసటి రోజున ఉదయం 8.20గంటలకు కరీంనగర్‌కు చేరుకుంటుంది.

కాచిగూడ–కరీంనగర్ రైలు వివరాలు

- కాచిగూడలో ప్రతిరోజూ ఉదయం 6గంటలకు రైలు బయల్దేరి కరీంనగర్‌కు మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకుంటుంది.
- కరీంనగర్ నుంచి మధ్యాహ్నం 3.30గంటలకు బయల్దేరి రాత్రి 10.45గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది.

– కరీంనగర్‌రూరల్

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సంద్భంగా శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

పవర్‌కట్ ప్రాంతాలు

కొత్తపల్లి: సబ్‌స్టేషన్లలో విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు 33/11 కె.వీ. సప్తగిరికాలనీ, భగత్‌నగర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని మంకమ్మతోట, పొన్నంకాంప్లెక్స్, తెలంగాణచౌక్, కశ్మీర్‌గడ్డ, ముకరంపుర, గోదాంగడ్డ, భగత్‌నగర్, సప్తగిరికాలనీ, శ్రీనగర్ కాలనీ, రాంచంద్రాపూర్ కాలనీ, శివనగర్, విఘ్నేశ్వరకాలనీ, ఎర్రగుట్టపల్లి, కట్టరాంపూర్, అంబేడ్కర్ స్టేడియం, కలెక్టర్ కాంప్లెక్స్, బస్టాండ్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, ఎల్ఐసీ ఆఫీసు, తిరుమల్‌నగర్, గణేశ్‌నగర్, హనుమాన్‌నగర్, దోబివాడ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ 2 ఏడీఈ ఎం.సుధీర్ కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11 కె.వీ. టవర్ సర్కిల్, గంజ్, డాక్టర్స్ స్ట్రీట్, కమాన్ ఫీడర్ల పరిధిలోని సివిల్ ఆసుపత్రి, భూంరెడ్డి ఆసుపత్రి, శ్రీనగర్, వీక్లీ మార్కెట్, బాలికల జూనియర్ కళాశాల రోడ్, సీపీ ఆఫీసు రోడ్డు, టవర్‌సర్కిల్, అహ్మద్‌పుర, రూరల్ పోలీస్ స్టేషన్, మార్కెట్, గంజ్, సిక్‌వాడ, బోయవాడ, భారత్ టాకీస్, కామన్, రాఘవేంద్రనగర్, లక్ష్మీనగర్, కమాన్ నుంచి హౌజింగ్ బోర్డుకాలనీ, గాయత్రీనగర్, షాషామహల్, మధు గార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ 1 ఏడీఈ ఎస్.నరేందర్ పేర్కొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

'పోటీ అనేది ఆట వరకే పరిమితం. ఆ తరువాత అంతా మనం మనం' అని చెప్పడానికి చరిత్రలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తాజాగా... స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా తల్లి సరోజ్ దేవి పాకిస్తాన్ జావెలిన్ త్రో ప్లేయర్ అర్షద్ నదీమ్ గురించి, అర్షద్ నదీమ్ తల్లి రజియా పర్వీన్ నీరజ్ చోప్రా గురించి ప్రశంసాపూర్వకంగా మాట్లాడిన మాటలు క్రీడా స్ఫూర్తికి అద్దం పట్టాయి.


● సరోజ్ దేవి


● రజియా పర్వీన్

పతకమేదైనా తల్లికి బంగారమే


స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెల్చుకున్నాడు. అయితే ఆయన గెలుచుకున్న రజతం చాలామందికి సంతోషాన్ని ఇవ్వలేదు. అద్భుత శక్తిసామర్థ్యాలు ఉన్న, ఎంతో ఘన చరిత్ర ఉన్న నీరజ్ చోప్రా స్వర్ణ పతకం సొంతం చేసుకోకపోవడం చాలా మందిని నిరాశ పరిచింది.

మరోవైపు పాకిస్తాన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ స్వర్ణం గెలుచుకున్నాడు.

'అర్షద్ నదీమ్ కూడా నా కుమారుడిలాంటి వాడే' అని స్పందించింది నీరజ్ చోప్రా తల్లి సరోజ్ దేవి. ఆ అమ్మ మాటను ప్రపంచం మెచ్చింది.

పాకిస్తాన్‌కు చెందిన క్రీడాకారుడిని సరోజ్ దేవి మెచ్చుకోవడం కొద్దిమందికి నచ్చకపోయినా, వారిని ఉద్దేశించి నీరజ్ చోప్రా వివరణ ఇచ్చినా...స్థూలంగా ఆమె మాటలు అర్షద్ నదీమ్ గెలుచుకున్న బంగారం పతకం కంటే విలువైనవి.

'మా వాడు బంగారం పతకంతో వస్తాడనుకుంటే రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది' అని నిట్టూర్చలేదు సరోజ్ దేవి.'రజతం అయినా బంగారం అయినా ఒక్కటే. ఇద్దరూ నా బిడ్డలే' అన్నది.


● నదీమ్



● నీరజ్ చోప్రా

ఆమె మాటలు ప్రధాని నరేంద్ర మోదీకీ నచ్చాయి. ఆమె సహృదయతను ప్రశంసించారు.

మరో వైపు చూస్తే... 'నీరజ్ నా కుమారుడి లాంటివాడు. అతడి కోసం ప్రార్థిస్తాను. నీరజ్ ఎన్నో పతకాలు గెలుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటోంది అర్షద్ నదీమ్ తల్లి రజియా పర్వీన్.

'నా బిడ్డ తప్ప ఇంకెవరైనా బంగారు పతకం గెలుచుకోగలరా!' అని బీరాలు పోలేదు. ఒకవైపు కుమారుడి చారిత్రక విజయానికి సంతోషిస్తూనే మరోవైపు నీరజ్ చోప్రా ప్రతిభను వేనోళ్ల పొగిడింది. పాకిస్తాన్, పంజాబ్‌లోని ఖనేవాల్ జిల్లాకు చెందిన అర్షద్ నదీమ్ కుటుంబం నీరజ్ చోప్రాను తమ ఇంటికి ఆహ్వానించింది.

పోటీలకు అతీతంగా అర్షద్, నీరజ్‌లు ఒకరినొకరు ప్రశంసించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి,.

'ఆటకు సంబంధించి ఎలా ఉన్నా మేము మంచి స్నేహితులం, అన్నదమ్ములం... అని అర్షద్ నాతో ఎన్నోసార్లు చెప్పాడు' అంటుంది రజియా పర్వీన్.

'నీరజ్ మా కుటుంబంలో ఒకరు. అతను పాకిస్తాన్‌కు వస్తే ఎయిర్ పోర్ట్ నుంచి మా ఇంటికి ఊరేగింపుగా తీసుకువస్తాం' అంటున్నాడు పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అర్షద్ నదీమ్ సోదరుడు షాహిద్ అజీమ్.

ఇద్దరు మిత్రులు

నీరజ్ చోప్రాకు కుటుంబసభ్యులతో కలిసి కూర్చొని హాయిగా కబుర్లు చెప్పుకోవడం అంటే ఇష్టం. పండగలు వస్తే చాలు మిఠాయిల పని పట్టాల్సిందే. ఆ తరువాత బరువు పని పట్టాల్సిందే.

'ఆటగాడికి కుటుంబ మద్దతు చాలా ముఖ్యం' అంటాడు నీరజ్. 'ఆటల్లో తొలి అడుగు వేసినప్పటి నుంచి ఇప్పటివరకు కుటుంబం నాకు మద్దతుగా ఉంది. నా వెనుక నా కుటుంబం ఉన్నది అనే భావన ఎంతో శక్తిని ఇస్తుంది' అంటాడు నీరజ్. 'నేను' అనే అహం నీరజ్‌లో కనిపించదు. ఎదుటివారి ప్రతిభను ప్రశంసించకుండా ఉండలేడు. ముఖాముఖీగా, మీడియా ముఖంగా అర్షద్ నదీమ్‌ను ఎన్నోసార్లు ప్రశంసించాడు నీరజ్ చోప్రా. అందుకే అతడంటే నదీమ్‌కు చాలా ఇష్టం.

ఇక నదీమ్ గురించి చెప్పాలంటే అతడు ఇంట్రావర్ట్. తక్కువగా మాట్లాడుతాడు. సాధారణ కుటుంబంలో పుట్టిన నదీమ్‌కు ఆర్థిక భారం ఎన్నోసార్లు అతడి దారికి అడ్డుగా నిలబడేది. స్నేహితులు, సన్నిహితులు అతడి విదేశీ టోర్నమెంట్‌లకు సంబంధించి ప్రయాణ, ఇతర ఖర్చులకు డబ్బును సమకూర్చేవారు. టోక్యో ఒలింపిక్స్‌కు సంబంధించి నదీమ్‌కు పాక్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లభించలేదు. 'పారిస్ ఒలింపిక్స్‌కు ఇంకా కొన్ని నెలల సమయం మాత్రమే ఉంది. పాత జావెలిన్‌తో ప్రాక్టిస్ చేయడం కష్టంగా ఉంది' అంటూ సాగిన నదీమ్ సోషల్ మీడియా పోస్ట్ ఎంతోమంది దృష్టిని ఆకర్షించింది. నీరజ్ చోప్రా కూడా అర్షద్ నదీమ్‌కు మద్దతుగా మాట్లాడాడు.


● ఆత్మీయ ఆలింగనం: నదీమ్, నీరజ్



పాలక్కాడ్ టు హైదరాబాద్... చెన్నై... ముంబై... సినిమా అనేది సంయుక్తను అన్ని రాష్ట్రాల్లోనూ పాపులర్ చేసింది. రీల్‌పై హీరోయిన్... రియల్‌గానూ అంతే... ఆపన్న హస్తం అందించడానికి వెనకాడరామె. 2018లో కేరళలో వరదలు సంభవించినప్పుడు స్వయంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు సంయుక్త. తాజాగా వయనాడ్ బాధితులకు విరాళం ఇచ్చారు. 'ఆది శక్తి' పేరుతో సేవా సంస్థను ఆరంభించారు. తెలుగులో స్టార్ హీరోయిన్‌గా దూసుకెళుతున్న ఈ మలయాళ బ్యూటీ 'సాక్షి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ...

హీరోయిన్‌గా పొందిన ప్రేమను హ్యూమన్‌గా తిరిగి ఇస్తున్నా

- సంయుక్త

● కేరళలో పుట్టి పెరిగిన మీకు ఇప్పుడు వయనాడ్‌ని చూస్తుంటే బాధ అనిపించడం సహజం. వయనాడ్ ఎన్నిసార్లు వెళ్లారు?

సంయుక్త: ఇప్పటివరకూ నేను ఒకే ఒక్కసారి వెళ్లాను. చాలా అందమైన ప్రదేశం. మంచి హిల్ స్టేషన్. హాయిగా గడపడానికి అక్కడికి వెళుతుంటారు. అలాంటి వయనాడ్ రూపు రేఖలు వర్షాల వల్ల మారిపోవడంతో బాధ అనిపించింది. ఇప్పుడు వయనాడ్ వెళదామనుకున్నాను కానీ సందర్శనలకు అనుమతి లేదు.

● వయనాడ్‌లో షూటింగ్స్ ఏమైనా చేశారా?

ఆ అవకాశం ఇప్పటివరకూ రాలేదు. యాక్చువల్లీ అక్కడ వర్షాలప్పుడు నేను హైదరాబాద్‌లో ఉన్నాను. ప్రతి గంటకూ మా అమ్మగారు ఫోన్ చేసి, పరిస్థితులు చెప్పేవారు. ఆ బీభత్సం చూసి, ఆవిడైతే నాలుగైదు రోజులు నిద్రపోలేదు. నిజానికి వయనాడ్‌కి ఏమైనా చేయమని అమ్మే చెప్పింది. నేనూ అదే అనుకున్నాను కాబట్టి వెంటనే విరాళం ఇచ్చాను.

ఆర్థిక సహాయమేనా? 2018 కేరళ వరదలప్పుడు స్వయంగా సహాయ కార్యక్రమాలు చేసినట్లు చేయాలనుకుంటున్నారా?

ఇంకా చేయాలని ఉంది. కేరళలోని ఓ స్వచ్ఛంద సేవా సంస్థతో మాట్లాడాను. ఏం చేస్తే బాగుంటుందో వాళ్లు గ్రౌండ్ లెవల్‌లో స్టడీ చేస్తున్నారు. దాన్నిబట్టి సహాయ కార్యక్రమాలను ప్లాన్ చేస్తాను.

● 2018లో చేసిన సేవా కార్యక్రమాల గురించి...

2018లో కేరళ వరదలప్పుడు నేను చెన్నైలో ఇరుక్కుపోయాను. బాధితుల కోసం చాలా చిన్న స్థాయిలో ఓ కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేశాను. నేను ఊహించినదానికన్నా ఎక్కువ నిత్యావసర వస్తువులు రావడంతో పెద్ద గోడౌన్ తీసుకోవాల్సి వచ్చింది. వచ్చినవి వచ్చినట్లు సరఫరా చేశాం. ఇక కేరళ వెళ్లాక పాడైపోయిన ఇళ్లను బాగు చేసే కార్యక్రమంలో పాల్గొన్నాను. చెప్పలేనంత మట్టి పేరుకుపోవడంతో క్లీన్ చేయడానికి ఇబ్బందిపడ్డాం.


2018లో పరిసరాలు శుభ్రం చేస్తున్న సంయుక్త

● సంయుక్తా మీనన్‌లోంచి 'మీనన్' ఎందుకు తీసేశారు?

మా అమ్మానాన్న విడిపోయారు. అమ్మంటే నాకు చాలా ప్రేమ, గౌరవం. తన ఫీలింగ్స్‌ని గౌరవించి పేరులోంచి సర్ నేమ్ తీసేశాను. ఇంకో విషయం ఏంటంటే... నేను ఆడ.. మగ సమానం అని నమ్ముతాను. సర్ నేమ్ వద్దనుకోవడానికి అదో కారణం.

● సింగిల్ పేరెంట్‌గా మీ అమ్మగారు మిమ్మల్ని పెంచారు కాబట్టి తండ్రి ప్రేమను మిస్సయిన ఫీలింగ్...

యాక్చువల్లీ నాకు అమ్మానాన్న ఇద్దరి ప్రేమనీ పంచారు మా తాతగారు (సంయుక్త అమ్మ తండ్రి). నేను ఏం అడిగినా కాదని చెప్పలేనంత ప్రేమ మా తాతగారిది. అలాగని గుడ్డిగా ఓకే చెప్పలేదు. ఆయన బాధపడే పనులు చేయనని, అసలు తప్పు చేయనని నమ్మకం. అంత ప్రేమ పంచి, నమ్మకాన్ని పెంచుకున్న మా తాత నా ఫస్ట్ బాక్సాఫీస్ సక్సెస్‌ని చూడకుండానే తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. కానీ, ఎక్కడున్నా తన మనవరాలి విజయాన్ని చూస్తున్నారన్నది నా నమ్మకం.

● 'స్వయంభూ', హిందీ 'మహారాజ్ఞి' కోసం ఫైట్స్ కూడా నేర్చుకున్నారు... ఇప్పటివరకూ దాదాపు సున్నితమైన పాత్రల్లో కనిపించిన మీరు ఇప్పుడు పవర్‌ఫుల్‌గా కనిపించనున్నారన్న మాట...

'స్వయంభూ' కోసం గుర్రపు స్వారీ, ఫైట్స్‌లో శిక్షణ తీసుకున్నాను. అటు హిందీ 'మహారాజ్ఞి' కోసం కూడా యాక్షన్ నేర్చుకున్నాను. ఒకప్పుడు సినిమాలకు దూరంగా పారిపోవాలనుకున్న నేను ఇప్పుడు సినిమా కోసం ఏం నేర్చుకోవడానికైనా రెడీ అయిపోయాను. చేసే ప్రతి పాత్ర ఒకదానికి ఒకటి భిన్నంగా ఉండాలనుకుంటున్నాను. స్క్రీన్ మీద చూసి నాపై ప్రేమ పెంచుకున్న ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి ఎంతైనా కష్టపడొచ్చు.

● ప్రేక్షకుల మీద ప్రేమతోనేనా ఈ సేవా కార్యక్రమాలు...

అవును. పాలక్కాడ్‌లో మొదలై ఇతర రాష్ట్రాల్లో ఆదరణ పొందడం అంటే చిన్న విషయం కాదు. నటిగా నేను సక్సెస్ అయ్యానంటే అది నా విజయం కాదు. నన్ను ప్రేక్షకులే సక్సెస్ చేశారు. హీరోయిన్‌గా నేను పొందిన ప్రేమను హ్యూమన్‌గా తిరిగి ఇవ్వాలనుకున్నాను. ఏదైనా అర్థవంతంగా, ఉపయోగపడేది చేయాలన్నది నా సంకల్పం. అందుకే 'ఆది శక్తి' సేవా సంస్థ ఆరంభించాను.

● మీ 'ఆది శక్తి' ఫౌండేషన్ గురించి క్లుప్తంగా...

ఎవరికైనా సహాయం చేయాలంటే జస్ట్ డబ్బులు ఇచ్చేస్తే సరిపోదు. వాళ్లు జీవించినంత కాలం పనికొచ్చే సహాయం చేయాలి. నేను స్త్రీ సంక్షేమంపై దృష్టి పెట్టాను. చదువు, ఆరోగ్యం, ఉద్యోగం... వీటికి సంబంధించి సహాయం చేయాలన్నది నా ఆశయం. ముఖ్యంగా నేటి స్త్రీల మానసిక ఆరోగ్యం చాలా దెబ్బ తింటోంది. ఆ విషయం మీద వారిని ఎడ్యుకేట్ చేయాలి. నేను 'ఆది శక్తి' ఆరంభించే ముందు పలు స్వచ్ఛంద సేవా సంస్థలతో మాట్లాడాను. కొంత రిసెర్చ్ చేసి, అవగాహన తెచ్చుకుని 'ఆది శక్తి' ఆరంభించాను.

● కేరళ నుంచి నిత్యామీనన్, నయనతార, సమంత (సమంత అమ్మ మలయాళీ) వంటివారిని హైదరాబాద్ తీసుకొచ్చి స్టార్స్‌ని చేసింది టాలీవుడ్. ఇప్పుడు మీరు... మాలీవుడ్ అమ్మాయిలకు టాలీవుడ్ లక్కీ అనొచ్చా?

ఒక్క మాలీవుడ్ ఏంటి? ఎవరికైనా ఆహ్వానం పలుకుతుంది టాలీవుడ్. సో.. మాకే కాదు అందరికీ లక్కీయే. ఇక్కడి ప్రేక్షకులు ఇష్టపడటం మొదలుపెట్టారంటే ఇక ఆ స్టార్‌ని ఎప్పటికీ ఇష్టపడతారు. అలాగే తెలుగు ఇండస్ట్రీ సినిమాని సెలబ్రేట్ చేస్తుంది. ఇంతగా ప్రేమించే తెలుగు పరిశ్రమలో భాగం కావడం హ్యాపీగా ఉంది. అందుకే కేరళ నుంచి హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాను.

- డి.జి. భవాని

● మేల్ ఇన్‌ఫెర్టిలిటీ

నాన్నా అనే పిలుపు దూరం?



ప్రస్తుత సమాజంలో సంతానలేమి సమస్య ఎక్కువగా ఉంది. ఇందుకు మహిళలతో పాటు పురుషులు కూడా కారణమయ్యే అవకాశాలూ ఎక్కువే. సంతానలేమికి కారణం పురుషుడా మహిళా అన్న విషయం పక్కనబెడితే... తొలి పరీక్షలు పురుషులు చేయించుకోవడమే మంచిది. దీనికి అనేక కారణాలు ఉంటాయి. పురుషుల్లో కారణాలు కనుగొనడం చాలా సులువు. అదీ చాలా తక్కువ ఖర్చుతోనే. మొదటే మహిళల్లో సమస్యల కోసం వెళ్తే, పురుషుల పరీక్షలతో పోలిస్తే చేయించాల్సిన పరీక్షలూ ఎక్కువే. పైగా అవన్నీ చేయించాక మహిళల్లో ఏమీ లేదని తేలితే ఎంతో డబ్బు, శ్రమ, సమయం వృథా అవుతాయి. అయితే మన సమాజంలోని పురుషాధిక్యతతో కూడిన వివక్ష, పురుషుడిలో సమస్య ఉందంటే ఎదురయ్యే చిన్నచూపు వంటి అనేక అంశాలు పురుషుడి సమస్యను దాచేలా చేస్తుంటాయి.

పురుషులలో సంతాన లేమికి కారణాలు...

జీవనశైలికి సంబంధించినవి...

● శుక్రకణాల నాణ్యత, కదలికలను తగ్గించే పొగతాగడం, ఆల్కహాల్ వంటి అలవాట్లు.
● స్థూలకాయం, శారీరక శ్రమ లేకపోవడం.
● ఆధునిక జీవనశైలిలోని తీవ్రమైన ఒత్తిడి. ఈ అంశాలన్నీ హార్మోన్లపై దుష్ప్రభావం కలిగించి స్పెర్మ్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయి.

పర్యావరణ అంశాలు... ● కాలుష్యం, వాతావరణంలోని విషపదార్థాలు, భారలోహాల దుష్ప్రభావాలు ● వాతావరణంలోని రేడియేషన్ వంటి అంశాలు స్పెర్మ్‌పై ప్రతికూలంగా ప్రభావం చూపుతాయి.

వైద్యపరమైన అంశాలు... ● వృషణాల్లో రక్తనాళాలు ఉబ్బి కనిపించే వేరికోస్ వెయిన్స్ ● టెస్టోస్టెరాన్ ఉత్పాదనను తగ్గించే హార్మోనల్ సమస్యలు ● కొన్ని జన్యుపరమైన అంశాలు, ఇన్ఫెక్షన్లు.

కారణాలు తెలుసుకోడానికి... ముందుగా దంపతులకు డాక్టర్ కౌన్సెలింగ్ అవసరం. ఎందుకంటే... సాధారణంగా మన దేశంలో లైంగికవిజ్ఞానం తక్కువ. పైగా సమస్యలూ, పరిష్కారాల కోసం ఓపెన్‌గా మాట్లాడటానికి వెనకాడుతుంటారు. అందుకే దంపతులు మనసు విప్పి మాట్లాడేలా తొలుత వారిని సంసిద్ధం చేయాలి.

తొలుత భౌతిక పరీక్ష... మాట్లాడటం అయ్యాక ఫిజికల్ ఎగ్జామినేషన్ అనే భౌతిక అంశాల పరీక్షలు నిర్వహించాలి. ఇందులో ● పేషెంట్‌లోని సెకండరీ సెక్సువల్ కారెక్టర్స్ సరిగానే ఉన్నాయా అని చూస్తారు ● ఫిజికల్ ఎగ్జామినేషన్స్ తర్వాత కొన్ని నిర్ధారణ పరీక్షలకు వెళ్తారు.


డా॥ భవతేజ్ ఇనుగంటి
కన్సల్టెంట్ యూరాలజిస్ట్ & యాండ్రాలజిస్ట్

కొన్ని నిర్ధారణ పరీక్షలివి...

వీర్యపరీక్ష (సెమెన్ ఎనాలసిస్ టెస్ట్): ఈ పరీక్షలో వీర్యకణాల సంఖ్య, నాణ్యత, కదలికలు, వీర్యకణాల ఆకృతి (మార్ఫాలజీ) తెలుస్తాయి. కేవలం ఒకే ఒక పరీక్షతోనే ఒక నిర్ధారణకు రాకూడదు. చాలా అంశాలు వీర్యపరీక్ష ఫలితాలపై ప్రభావం చూపిస్తాయి. ఉదా: కొందరిలో జ్వరం వచ్చినప్పుడు వీర్యకణాల ఉత్పత్తి పడిపోయి, వాటి సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్లుగా ఫలితం వస్తుంది. అందుకే పూర్తి ఆరోగ్యంగా ఉన్నప్పుడే వీర్యపరీక్ష ఫలితాలు కచ్చితంగా వస్తాయి.

హార్మోన్ పరీక్షలు... వీర్యరాశిలో వీర్యకణాల సంఖ్య సక్రమంగా ఉండి, దంపతుల కలయికలు కూడా బాగానే ఉన్నప్పటికీ గర్భం రాకపోతే అప్పుడు చేయించాల్సినవి హార్మోన్ పరీక్షలు.

ఇందులో ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, ప్రోలాక్టిన్, టెస్టోస్టెరాన్ (ఇవి మహిళలకూ చేస్తారు) ఈ నాలుగు పరీక్షలూ చేయించడం వల్ల హార్మోన్ సమతుల్యత సరిగా ఉందా లేదా అన్న సంగతి తెలుస్తుంది. ఒకవేళ ఇవి కూడా నార్మల్‌గా ఉంటే కొన్ని రోజులు విటమిన్ టాబ్లెట్స్ ఇచ్చి మళ్లీ వీర్యకణాల టెస్ట్ చేయించాలి.

జన్యుపరమైన పరీక్షలు: సంతానలేమికి జన్యుపరమైన కారణాలున్నాయా అని తెలుసుకోడానికి చేసే పరీక్షలివి.

ఇమేజింగ్ పరీక్షలు: వీర్యరాశిలో వీర్యకణాల సంఖ్య తగ్గినా లేదా వీర్యకణాలు నార్మల్‌గానే ఉండి పిల్లలు పుట్టకపోయినా డాప్లర్ అల్ట్రా సౌండ్ స్క్రోటమ్ అనే స్కానింగ్ పరీక్ష చేయాలి. దీనివల్ల వృషణాల పరిమాణం, వేరికోసిల్ సమస్య ఉందా అని తెలుస్తాయి. వేరికోసిల్ అంటే వృషణాల్లోని రక్తనాళాల వాపు. ఇది ఉన్నవారిలో చెడు రక్తం తీసుకెళ్లే రక్తనాళాలు ఉబ్బి, రక్తప్రవాహం సరిగా లేకపోవడంతో వీర్యకణాల సంఖ్య, నాణ్యత తగ్గుతాయి. ఓ సాధారణ శస్త్రచికిత్స ద్వారా సమస్యను చక్కదిద్దితే దాదాపు 70 శాతం మంది పురుషుల్లో వీర్యకణాల సంఖ్య బాగా పెరిగే అవకాశం ఉంటుంది.

టెస్టిక్యులార్ బయాప్సీ: వీర్యకణాల ఉత్పత్తి జరుగుతోందా అని తెలుసుకునేందుకు వృషణాల నుంచి చిన్న ముక్క సేకరించి చేసే పరీక్షే టెస్టిక్యులార్ బయాప్సీ.

చికిత్స ప్రక్రియలు...

● ఇన్ఫెక్షన్లు ఉండటం వల్ల వీర్యకణాల సంఖ్య తగ్గితే యాంటీబయాటిక్స్ ఇవ్వడం. ● హార్మోన్ల లోపం ఉంటే... భర్తీ చేసేందుకు అవసరమైన హార్మోన్ చికిత్స అందించడం.

వీర్యరాశిలో అసలు వీర్యకణాలే లేకపోతే: నిజానికి వీర్యం అనేది వీర్యకణాలు జీవిస్తూ, చురుగ్గా కదలడానికి అవసరమైన ఒక ద్రవపు మీడియం. దీన్ని ప్రోస్టేట్ గ్రంథి తయారు చేస్తుంది. వీర్యకణాలు వృషణాల్లో ఉత్పత్తి అవుతాయి. అక్కడ ఉత్పత్తి అయిన ఆ కణాలు, వాస్ అనే సన్నటి గొట్టం ద్వారా ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేసిన ద్రవమైన వీర్యరాశి వరకు చేరి, అందులో ఈదుతుంటాయి.

ఏవైనా కారణాల వల్ల కొందరి వీర్యంలో వీర్యకణాలు అస్సలే ఉండకపోవచ్చు. ఈ కండిషన్‌ను అజూస్పెర్మియా అంటారు. ఈ సమస్య ఉంటే గర్భం రాకపోవచ్చు. ఎందుకంటే... 60 లక్షల కణాలు ఉండాల్సిన చోట ఒక్క కణం కూడా లేకపోతే గర్భం వచ్చే అవకాశం ఉండదు. అయితే ఇందుకు కారణాలను కచ్చితంగా కనుగొంటే... దీన్ని అధిగమించడం సాధ్యమే. వీర్యకణాలు లేవని రిపోర్టు వచ్చినప్పుడు మొదటి నెల విటమిన్ మాత్రలు ఇవ్వాలి. ఆ తర్వాత మళ్లీ ఒకసారి పరీక్ష చేయించాలి. అప్పుడు కూడా వీర్యకణాలు లేవనే రిపోర్ట్ వస్తే అప్పుడు టెస్టిక్యులార్ బయాప్సీ అనే పరీక్ష చేయాల్సి ఉంటుంది.

వాస్ రిపేర్: కొందరిలో వృషణాల్లో వీర్యకణాల ఉత్పత్తి జరుగుతూ ఉండి, అవి వీర్యరాశిలోకి రాలేని కండిషన్ కూడా ఉంటుంది. టెస్టిక్యులార్ బయాప్సీలో వృషణాల్లో వీర్యకణాలను ఉత్పత్తి చేసే శక్తి ఉందని తేలితే... వాటిని వీర్యరాశి వరకు తెచ్చే నాళాన్ని (వాస్)ని రిపేర్ చేసి, సెక్స్ ద్వారా అవి మహిళలోకి చేరేలా చేయవచ్చు. అయితే ఇది కాస్త సంక్లిష్టమైన శస్త్రచికిత్స ప్రక్రియ. వృషణాల్లో వీర్యకణాల తయారీ నార్మల్‌గా ఉందని తేలాకే ఈ సర్జరీ అవసరం.

టెస్ట్‌ట్యూబ్ బేబీ కోసం: వీర్యకణాల తయారీ బాగుంటే కొన్నింటిని సేకరించి, ల్యాబ్ ఫ్రిజ్‌లో (క్రయో ప్రిజర్వేషన్ పద్ధతిలో) నిల్వచేసి టెస్ట్‌ట్యూబ్ బేబీ ప్రక్రియ కోసం ఉపయోగిస్తారు. ఇన్‌ఫెర్టిలిటీ సెంటర్‌లో టెస్ట్‌ట్యూబ్ బేబీ ప్రక్రియలో వీర్యకణాన్ని, అండాన్ని టెస్ట్‌ట్యూబ్‌లో ఫలదీకరించి, ఆ పిండాన్ని మహిళ గర్భంలోకి ప్రవేశ పెడతారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు పొగ, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం వంటివి అనుసరిస్తుంటే మామూలుగానే సంతానాన్ని పొందే అవకాశాలు పెరుగుతాయి.

హెల్త్

చేప నూనె గుండెకు చేవేనా?

సాధారణంగా ఫిష్ ఆయిల్ సప్లిమెంట్లు ఆరోగ్యానికీ, ముఖ్యంగా గుండెకు బాగా మేలు చేస్తాయన్నది చాలాకాలం నుంచి ఉన్న భావన. అయితే వాటికి భిన్నంగా ఫిష్ ఆయిల్‌తో గుండెకు పెద్దగా ప్రయోజనం లేకపోగా, వాటితో హాని కలుగుతుందని ఇటీవల వెలువడిన ఓ అధ్యయనం తేల్చింది. ఈ అధ్యయన ఫలితాలు 'బీఎమ్‌జే మెడిసిన్' అనే జర్నల్‌లోనూ ప్రచురితమయ్యాయి. ఆ వెంటనే దీనిపై అనేక వివాదాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో అసలు ఫిష్ ఆయిల్స్‌తో గుండెకు ప్రయోజనాలేమిటి, ప్రతికూలతలేమిటో తెలిపే కథనం ఇది.



ఫిష్ ఆయిల్ సప్లిమెంట్ల నుంచి సేకరించే ఒమెగా - 3 ఫ్యాటీ యాసిడ్స్‌తో గుండెకు మేలు చేసే అంశాలతో పాటు, ఫ్రీ రాడికల్స్‌ను నిర్మూలించి క్యాన్సర్ నివారించేవీ, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించే గుణాలుంటాయి.

వివాదాస్పదమైన ఆ అధ్యయనంలో అంశాలేమిటి?

యూకే బయోబ్యాంక్ స్టడీ అనే ఈ అధ్యయనం 2006 జనవరి 1న మొదలై ఐదేళ్ల పాటు కొనసాగి 2010 డిసెంబరు 31న ముగిసింది. చురుగ్గా జరిగిన అధ్యయనం ఐదేళ్లే అయినప్పటికీ దీని ఫాలో అప్ అధ్యయనాలు 2021 మార్చి 31 వరకు అంటే నిన్న మొన్నటివరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో 40 నుంచి 69 ఏళ్లున్న మొత్తం 4,15,737 మంది ఆరోగ్యవంతులపై గుండెపైనా, మామూలు ఆరోగ్యంగాపైనా ఫిష్ ఆయిల్ ప్రభావాల్ని పరీక్షించారు.

ఇక్కడ తేలిన కొన్ని అంశాలను బట్టి ఫిష్ ఆయిల్ సప్లిమెంట్లు వాడనివారితో పోలిస్తే ఇది వాడిన వారిలో 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' అనే గుండె లయకు సంబంధించిన సమస్యలు 13% ఎక్కువగా వచ్చినట్లు తేలింది. అలాగే గుండెపోటు ముప్పు 5% ఎక్కువగా ఉన్నట్లు అధ్యయన ఫలితాలు పేర్కొంటున్నాయి.

గుండెజబ్బులు ఉన్నవారికి ప్రయోజనకరమే!

కానీ... అప్పటికే గుండెజబ్బులు నిర్ధారణ అయినవారిలో ఈ ఫిష్ ఆయిల్ సప్లిమెంట్లు వాడటం వల్ల పలు ప్రయోజనాలు ఉండటం అధ్యయనవేత్తల పరిశీలనలోకి వచ్చింది. అవి... ● ఏట్రియల్ ఫిబ్రిలేషన్ నిర్ధారణ అయినవారిలో అది ప్రమాదకరమైన కార్డియోవాస్క్యులార్ సమస్యగా పరిణమించడం బాగా తగ్గింది ● ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌తో హార్ట్ ఫెయిల్యూర్ కారణంగా చనిపోయే కేసుల సంఖ్య కూడా బాగా తగ్గింది.

తేలిన విషయం ఏమిటంటే...

ఆరోగ్యవంతుల్లో ఫిష్ ఆయిల్ సప్లిమెంట్ల వల్ల ముప్పు కలగవచ్చుగానీ అప్పటికే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వంటి గుండె సమస్యలతో బాధపడుతున్నవారు వీటిని వాడితే వాళ్లలో జబ్బు మరింత పెరగకుండా వీటిని వాడవచ్చు.

మొత్తం మీద తెలుసుకోవాల్సిందేమిటంటే...

ఈ అధ్యయన ఫలితాలు ఇరువైపులా పదునున్న కత్తిలా ఉన్నందున... అయోమయానికి గురికాకుండా ఫిష్ ఆయిల్ ప్రయోజనాల్ని పొందేందుకు నిపుణుల సూచనలివి... ● ఫిష్ ఆయిల్ సప్లిమెంట్లను వాడాలనుకున్నవారు తొలుత గుండె నిపుణులను ఒకసారి సంప్రదించి, అవి వాడటం, వాడకపోవడం వల్ల ప్రయోజనాలను తెలుసుకోవాలి ● సప్లిమెంట్ల మీద ఆధారపడటం కంటే వారానికి కనీసం 150 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. ఆహారంలో నెయ్యి, చక్కెర, ప్రాసెస్ చేసిన పదార్థాలు తక్కువగా ఉండేలా జాగ్రత్తపడాలి ● గుండెజబ్బు ముప్పు ఉన్నవారు కూడా ఇలాంటి సప్లిమెంట్ల మీద ఎక్కువగా ఆధారపడటం కంటే మందులు, ఆహార నియమాలు పాటించడానికే మొదటి ప్రాధాన్యమని తెలుసుకోవాలి.

రొమ్ముక్యాన్సర్ గుర్తింపు, నిర్ధారణ ఇలా..

మహిళల్లో కనిపించే క్యాన్సర్‌లలో రొమ్ముక్యాన్సర్ చాలా ప్రధానమైనది. రొమ్ముక్యాన్సర్ విషయంలో ఎవరికి వారే సులభంగా పరీక్ష చేసుకోవచ్చు. దీన్ని సెల్ఫ్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్ అంటారు.

సాధారణంగా రొమ్ము క్యాన్సర్ కణుతుల్లో నొప్పి ఉండదు. రొమ్ములో కనిపించే ఈ కణుతులు కొన్నిసార్లు మెత్తగా లేదా గట్టిగా ఉండవచ్చు. రొమ్ములో వాపు, నొప్పి, నిపుల్స్ లోపలికి వెళ్లడం, ఎరుపెక్కడం, పాలు కాకుండా నిపుల్ నుంచి ఇతరత్రా ద్రవాలు స్రవించడం, చంకలో గడ్డలు ఏర్పడటం లాంటి మార్పులు కనిపిస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయకుడా తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలి. రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రఫీ అనే పరీక్ష చేస్తారు. మమ్మోటోమ్ లాంటి పరికరాలు మరింత కచ్చితంగా మల్టిపుల్ బయాప్సీ చేస్తాయి. రొమ్ము క్యాన్సర్‌ను ఎంత త్వరగా గుర్తిస్తే చికిత్స అంత సులువవ్వడమే కాకుండా పూర్తిగా నయమయ్యే అవకాశాలూ అంతే ఎక్కువగా ఉంటాయి.

యువతలో ఇంటర్‌నెట్ అడిక్షన్‌తో హాని!



ఇంటర్‌నెట్ అడిక్షన్‌తో యువత మెదడులోని న్యూరాన్ల నెట్‌వర్క్‌లో అంతరాయాలు ఏర్పడతాయి. దాంతో వాళ్లు మరింతగా దీనికి బానిసవుతారు. వారి రోజువారీ అలవాట్లూ, ప్రవర్తనలో మార్పులు (బిహేవియరల్ ఛేంజెస్) వచ్చే అవకాశముంది. ఇంటర్‌నెట్‌కు బానిస కావడం వల్ల నిద్రపోయే సమయం తగ్గి, ఫిట్‌నెస్ దెబ్బతింటుది. పిల్లలూ, యువత కనీసం ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు నిద్రపోవాలి. అప్పుడే మెదడులో సెరెటోనిన్ వంటి రసాయనాల సమతాల్యత నిర్వహణ సరిగా ఉంటుంది. అడిక్షన్‌తో ఆ సమతౌల్యత తప్పడం వల్ల ప్రవర్తనలో మార్పులతో అది మరింత అడిక్షన్‌కు దారితీస్తుంది. అందుకే పిల్లలూ,యువత... వారి చదువుకు అవసరమైనంత మేరకు తప్ప ఎక్కువగా ఇంటర్‌నెట్‌పై ఉండటం సరి కాదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ పిల్లల మీద ఒక కన్నేసి, వారు ఎక్కువగా నెట్‌పై ఆధారపడకుండా చూడాలి. ఇక యువత స్వీయ నియంత్రణతో తమను తాము అదుపులో ఉంచుకోవడం మేలు.



భారత గోల్ఫర్ అదితికి 29వ స్థానం

మూడేళ్ల క్రితం టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో కాంస్య పతకం కోల్పోయిన భారత మహిళా గోల్ఫర్ అదితి అశోక్ 'పారిస్' క్రీడల్లో ప్రభావం చూపలేకపోయింది. మహిళల వ్యక్తిగత స్ట్రోక్‌ప్లేలో అదితి 290 పాయింట్లతో 29వ స్థానంతో సరిపెట్టుకుంది. తొలి మూడు రోజులు పెద్దగా ఆకట్టుకోలేకపోయిన అదితి... పోటీల చివరి రోజు శనివారం మెరుగైన ప్రదర్శన కనబర్చింది. 11 స్థానాలు మెరుగు పర్చుకుంది. భారత్‌కే చెందిన మరో గోల్ఫర్ దీక్ష డాగర్ 301 పాయింట్లతో 49వ స్థానంతో సరిపెట్టుకుంది. న్యూజిలాండ్ గోల్ఫర్ లిడియా కో 278 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా... ఎస్తర్ హెన్సెలిట్ (280 పాయింట్లు; జర్మనీ), లిన్ జియా జానెట్ (281 పాయింట్లు; చైనా) వరుసగా రజత, కాంస్యాలు దక్కించుకున్నారు. 'తొలి మూడు రోజులు సరైన షాట్‌లు ఆడలేకపోయా. అందుకే వెనుకబడ్డా.. చివర్లో పుంజుకున్నా అప్పటికే ఆలస్యమైంది. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో మరింత మెరుగైన ప్రదర్శనతో పతకం సాధించేందుకు ప్రయత్నిస్తా' అని అదితి పేర్కొంది.

తీర్పు 13కు వాయిదా!

భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పతక వివాదం



పారిస్: ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌ను డిస్‌క్వాలిఫై చేసిన అంశంలో కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్) తీర్పు మరో సారి వాయిదా పడింది. భారత్ ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ నెల 13న తుది తీర్పు వచ్చే అవకాశం ఉంది. వాస్తవానికి శుక్రవారమే దీనిపై వాదనలు ముగిశాయి. దాంతో భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 9 గంటల 30 నిమిషాలకు తీర్పు రానుందని సమాచారం రాగా అది జరగలేదు. అనంతరం ఆదివారం అదే సమయానికి రావచ్చని వినిపించినా... చివరకు మంగళవారానికి వాయిదా పడినట్లు తెలిసింది. నిజానికి ఒలింపిక్స్ ముగిసేలోగానే దీనిపై స్పష్టత ఇస్తామని సీఏఎస్ పేర్కొంది. అయితే వినేశ్ అంశాన్ని 'ప్రత్యేక కేసు'గా చూస్తుండటంతో తీర్పు ఆలస్యమవుతూ వస్తోంది. కేసుకు సంబంధించి మరికొన్ని అదనపు డాక్యుమెంట్లను ఆదివారం సాయంత్రంలోగా తమకు అందించాలని సీఏఎస్ ఇరు పక్షాలను కోరింది. రెజ్లింగ్ 50 కేజీల కేటగిరీలో ఫైనల్‌కు ముందు 100 గ్రాముల బరువు ఉండటంతో వినేశ్‌ను నిర్వాహకులు డిస్‌క్వాలిఫై చేశారు. దాంతో ఆమె న్యాయ పోరాటానికి సిద్ధమైంది. తొలి రోజు ఫైనల్ చేరే వరకు నిబంధనలకు అనుగుణంగా తన బరువు పరిమితికి లోబడే ఉందని... కాబట్టి అప్పటి వరకు వచ్చిన ఫలితాన్ని పరిగణలోకి తీసుకుంటూ తనకు సంయుక్తంగా రజత పతకం ఇవ్వాలని వినేశ్ అప్పీల్ చేసింది. ప్రముఖ న్యాయవాదులు హరీశ్ సాల్వే, విదుష్పత్ సింఘానియా ఆమె తరఫున సీఏఎస్‌లో వాదించారు. ఈ వ్యవహారంలో సానుకూల తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్లు ఐఓఏ అధికారులు చెప్పారు.

ఆరుతో సరి...

పారిస్ ఒలింపిక్స్‌లో ముగిసిన మన పోరు

- భారత్ ఖాతాలో ఆరు పతకాలు
- క్వార్టర్ ఫైనల్లో ఓడిన రెజ్లర్ రీతిక
- నేటితో పారిస్ క్రీడలకు తెర

టోక్యో ఒలింపిక్స్‌లో ఏడు పతకాలతో తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత క్రీడాకారుల బృందం పారిస్ ఒలింపిక్స్‌లో మాత్రం దానిని పునరావృతం చేయలేకపోయింది. 'పారిస్'లో భారత్ నుంచి 16 క్రీడాంశాల్లో 117 మంది క్రీడాకారులు బరిలోకి దిగారు. శనివారం రెజ్లింగ్ ఈవెంట్‌తో భారత పోరాటం ముగిసింది. మహిళల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ 76 కేజీల విభాగంలో రీతిక క్వార్టర్ ఫైనల్లో ఓడిపోయింది. ఆమెను ఓడించిన కిర్గిస్తాన్ రెజ్లర్ ఫైనల్ చేరకుండా సెమీఫైనల్లో పరాజయం పాలైంది. ఫలితంగా రీతికకు 'రెపిచాజ్' పద్ధతిలో కనీసం కాంస్య పతకం కోసం పోటీపడే అవకాశం లేకుండా పోయింది. 'పారిస్'లో భారత్‌కు 1 రజతం, 5 కాంస్యాలతో కలిపి మొత్తం 6 పతకాలు లభించాయి. ప్రస్తుతం భారత్ 70వ స్థానంలో ఉంది. ఆదివారంతో పారిస్ ఒలింపిక్స్ ముగియనున్నాయి. ఫలితంగా చివరిరోజు పతకాల పట్టికలో భారత్ స్థానంలో మార్పు చోటు చేసుకునే అవకాశం ఉంది. గత టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ 1 స్వర్ణం, 2 రజతాలు, 4 కాంస్యాలతో కలిపి మొత్తం 7 పతకాలు గెలిచి 48వ స్థానంలో నిలిచింది.




రీతిక

పారిస్: విశ్వ క్రీడల్లో భారత ప్రస్థానం ముగిసింది. శనివారంతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారుల ఈవెంట్స్ పూర్తయ్యాయి. మహిళల రెజ్లింగ్ ఫ్రీస్టయిల్ 76 కేజీల విభాగంలో రీతిక కాంస్య పతక పోరుకు అర్హత సాధించి ఉంటే ఆదివారం కూడా భారత్ పతకం రేసులో నిలిచేది. కానీ రీతిక పతకం రేసులో స్థానం సంపాదించలేకపోయింది. తొలిసారి ఒలింపిక్స్‌లో పోటీపడ్డ రీతిక క్వార్టర్ ఫైనల్లో కిర్గిస్తాన్ రెజ్లర్ ఐపెరి మెదెత్ కిజీ చేతిలో ఓడిపోయింది. మూడు నిమిషాల నిడివి గల రెండు భాగాలు ముగిశాక ఇద్దరూ 1-1తో సమంగా నిలిచారు. స్కోరు సమమైతే నిబంధనల ప్రకారం చివరి పాయింట్ సాధించిన వారిని విజేతగా ప్రకటిస్తారు. ఈ బౌట్‌లో ముందుగా రీతిక ఒక పాయింట్ సాధించింది. రెండో భాగంలో కిర్గిస్తాన్ రెజ్లర్ పాయింట్ స్కోరు చేసి సమం చేసింది. ఆ తర్వాత ఇద్దరికీ పాయింట్ లభించలేదు. దాంతో చివరి పాయింట్ స్కోరు చేసిన కిర్గిస్తాన్ రెజ్లర్‌ను విజేతగా ప్రకటించారు. అనంతరం కిర్గిస్తాన్ రెజ్లర్ సెమీఫైనల్లో 6-8 పాయింట్ల తేడాతో కెన్నీడీ అలెక్సిస్ బ్లేడ్ (అమెరికా) చేతిలో ఓడిపోయింది. దాంతో 'రెపిచాజ్' రూపంలో రీతికకు కాంస్య పతకం కోసం పోటీపడే అవకాశం చేజారింది. అంతకు ముందు తొలి రౌండ్‌లో రీతిక కేవలం 29 సెకన్లలో హంగేరి రెజ్లర్ బెర్నాడెట్ నగీపై 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో గెలిచింది. ఇద్దరు రెజ్లర్ల మధ్య పాయింట్ల తేడా 10 పాయింట్లకు చేరుకున్న వెంటనే రిఫరీ బౌట్‌ను నిలిపి వేస్తారు. బెర్నాడెట్‌తో జరిగిన బౌట్‌లో 29 సెకన్ల సమయానికి రీతిక 12-2తో 10 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించింది. దాంతో రిఫరీ బౌట్‌ను నిలిపివేసి రీతికను విజేతగా ప్రకటించారు.

అమన్ కూడా బరువు తగ్గించుకొని...

కాంస్య పతక మ్యాచ్‌కు ముందు కఠోర శ్రమ

10 గంటల్లో 4.5 కేజీలు తగ్గిన భారత రెజ్లర్



పారిస్: మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఫైనల్ సమరానికి ముందు బరువు తగ్గించుకోలేక డిస్‌క్వాలిఫై కావడంతో ఈ అంశంపై ఒలింపిక్స్‌లో చర్చ జరిగింది. ఇప్పుడు మరో భారత రెజ్లర్, కాంస్య పతక విజేత అమన్ సెహ్రావత్ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నట్లు తేలింది. అయితే వినేశ్‌తో పోలిస్తే అతను రాత్రికి రాత్రి బరువు తగ్గించుకొని నిబంధనల మేరకు బౌట్‌లో పోటీ పడేందుకు అర్హత సాధించి కాంస్యం గెలుచుకోగలిగాడు. అందు కోసం అతను తీవ్రంగా కష్టపడ్డాడు. జపాన్‌కు చెందిన రీ హిగుచితో గురువారం జరిగిన సెమీఫైనల్లో అమన్ పరాజయం పాలయ్యాడు. ఆ తర్వాత అమన్ బరువు చూసుకుంటే 61.5 కేజీలుగా తేలింది. అమన్ పోటీ పడబోయే 57 కేజీల ఈవెంట్‌ను బట్టి చూస్తే ఇది 4.5 కేజీలు ఎక్కువ! దాంతో భారత రెజ్లర్, అతని సహాయకులు కలిసి బరువు తగ్గించే పనిలో పడ్డారు. గంటన్నర పాటు మ్యాట్‌పై రెజ్లింగ్ సెషన్, ఆ తర్వాత గంట పాటు ఆవిరి స్నానంతో పాటు ఆ తర్వాత గంట పాటు నిరంతరాయంగా ట్రెడ్‌మిల్‌పై అమన్ పరుగెత్తాడు. అనంతరం 30 నిమిషాల విరామం ఇచ్చి మళ్లీ ఇదే పని మొదలు పెట్టారు. 5 నిమిషాల చొప్పున ఐదు సానా బాత్ సెషన్‌లు కూడా నిర్వహించారు. ఇదంతా చేసిన తర్వాత కూడా అమన్ 900 గ్రాములు ఎక్కువగా ఉన్నాడు. ఆ తర్వాత 15 నిమిషాల చొప్పున ఐదు రన్నింగ్ సెషన్‌లు కూడా జరిగాయి. ఎట్టకేలకు అమన్ బరువు 56.9 కేజీలకు చేరింది. అవసరమైన దానికంటే 100 గ్రాములు తక్కువగానే ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మధ్యలో తేనె, నిమ్మరసాన్ని కాస్త వేడినీటిలో కలిపి తాగడంతో పాటు కొంత కాఫీ కూడా అమన్ తాగాడు. రాత్రంతా నిద్రపోకుండా రెజ్లింగ్ వీడియోలు చూస్తూ అతను గడిపాడు. బౌట్‌కు ముందు రోజు బరువు తగ్గించే కార్యక్రమాలు చేయడం తమకు సహజమేనని, అయితే కాస్త ఆందోళనతో ఉంటే బరువు తగ్గడం కష్టంగా మారవచ్చని అమన్ కోచ్ వీరేందర్ దహియా వెల్లడించారు. వినేశ్ విషయంలో అదే జరిగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. వినేశ్ వయసు (29 ఏళ్లు)తో పోలిస్తే అమన్ వయసు (21 ఏళ్లు) తక్కువ కావడంతో పాటు జన్యుపరమైన కారణాల వల్ల మహిళలకంటే పురుషుల బరువు తగ్గించడం సులువు అవుతుందని కూడా నిపుణులు వెల్లడించారు.

ఖలీఫ్ పసిడి పంచ్

వివాదాల మధ్య పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచిన అల్జీరియా బాక్సర్



పారిస్: అల్జీరియాకు చెందిన వివాదాస్పద మహిళా బాక్సర్ ఇమాన్ ఖలీఫ్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. 66 కేజీల కేటగిరీలో జరిగిన ఫైనల్లో యాంగ్ ల్యూ (చైనా)ను ఓడించి ఖలీఫ్ తన కెరీర్‌లో తొలి ఒలింపిక్ పతకాన్ని గెలుచుకుంది. పోటీలు ఆరంభమైనప్పటి నుంచి ఖలీఫ్‌పై వివాదం చెలరేగింది. పేరుకు ఆమె మహిళే అయినా శరీరంలో పురుష లక్షణాలు ఉన్నాయని... గతంలో ఇదే విషయంలో ఆమె నిషేధానికి గురైందని అన్ని వైపుల నుంచి విమర్శలు వచ్చాయి. మగాడి తరహాలో ఉన్న బాక్సర్‌ను మహిళల విభాగంలో అనుమతించారంటూ నిర్వాహకులను అంతా తిట్టిపోశారు. అయితే ఐఓసీ మాత్రం ఈ విమర్శలను లెక్క చేయకపోగా... ఖలీఫ్ కూడా ఆ ప్రభావం తనపై పడకుండా వరుసగా గెలుస్తూ పోయింది. ఇప్పుడు స్వర్ణంతో ఆమె అగ్రస్థానంలో నిలిచింది. 'ఎనిమిదేళ్లుగా ఈ పతకం కోసం కలగన్నా. నేనిప్పుడు ఒలింపిక్ చాంపియన్‌ను. ఎన్నో సూటిపోటి మాటలు ఎదుర్కొన్నాను. అందుకే ఈ గెలుపు నాకు రెట్టింపు ఆనందాన్నిస్తోంది. నాలాంటి పరిస్థితి ఇంకెవరికీ రావద్దు. నేను పుట్టుకతో మహిళను. ఇతర మహిళల్లాగే నేను కూడా. అలాగే జీవిస్తాను కూడా. ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు అన్ని రకాలుగా అర్హత ఉన్నదానిని కాబట్టే క్వాలిఫై అయ్యాను' అని కన్నీళ్లపర్యంతమవుతూ ఖలీఫ్ వ్యాఖ్యానించింది. అల్జీరియా దేశ చరిత్రలో ఇది ఏడో స్వర్ణపతకం.

'మహిళల స్వేచ్ఛ'పై నినదించినందుకు...

అఫ్గానిస్తాన్ బ్రేక్ డ్యాన్స్ క్రీడాకారిణిపై వేటు





పారిస్: ఒలింపిక్స్ క్రీడల 'బ్రేకింగ్' (బ్రేక్ డ్యాన్స్) ఈవెంట్‌లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. నెదర్లాండ్స్ ప్లేయర్ ఇండియా సర్జో, ఐఓసీ శరణార్థి టీమ్‌కు చెందిన మనీజా తలాష్ మధ్య ప్రి క్వాలిఫయర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరు కొనసాగుతున్న సమయంలో మనీజా అఫ్గనిస్తాన్‌లోని మహిళలను స్వేచ్ఛను ప్రసాదించమంటూ 'ఫ్రీ అఫ్గాన్ ఉమెన్' అంటూ రాసి ఉన్న కేప్‌ను తన డ్రెస్‌పై ధరించి డ్యాన్సింగ్ చేసింది. అయితే రాజకీయపరమైన వ్యాఖ్యలు, నినాదాలు ప్రదర్శించడంపై ఒలింపిక్స్‌లో నిషేధం ఉంది. దాంతో వెంటనే పోటీని నిలిపివేసిన అధికారులు ఆమెను డిస్‌క్వాలిఫై చేస్తున్నట్లు ప్రకటించారు. మనీజా స్వదేశం అఫ్గానిస్తాన్ కాగా... ఆ దేశం తాలిబాన్ల ఆధీనంలోకి వచ్చిన తర్వాత అఫ్గాన్ నుంచి పారిపోయి స్పెయిన్‌లో శరణార్థిగా తలదాచుకుంది. క్రీడల్లో కల నెరవేర్చుకునేందుకు వచ్చానంటూ 21 ఏళ్ల మనీజా తన గురించి చెప్పుకుంది. ఇప్పుడు శరణార్థి జట్టు ద్వారా ఒలింపిక్స్‌లో పాల్గొనే అవకాశం రాగా, బరిలోకి దిగి తమ మహిళల గురించి ప్రపంచానికి తెలియచెప్పే ప్రయత్నం చేసింది. అయితే ఆమె చేసిన పనికి ఒలింపిక్స్‌లో అనర్హత వేటును ఎదుర్కొంది.

24 ఏళ్ల తర్వాత...

- ఒలింపిక్స్ పురుషుల మారథాన్‌లో ఇథియోపియా అథ్లెట్‌కు స్వర్ణం
- రేసు పూర్తి చేయలేకపోయిన డిఫెండింగ్ చాంపియన్ కిప్‌చోగే



తమిరాత్ తోలా

పారిస్: ఒలింపిక్స్ క్రీడలు ముగియడానికి ఒక రోజు ముందు ఇథియోపియా జట్టు పసిడి పతకం బోణీ కొట్టింది. పురుషుల మారథాన్ ఈవెంట్‌లో తమిరాత్ తోలా విజేతగా నిలిచి ఇథియోపియాకు తొలి స్వర్ణ పతకాన్ని అందించాడు. శనివారం జరిగిన మారథాన్ రేసులో నిర్ణీత 42.195 కిలోమీటర్ల దూరాన్ని 32 ఏళ్ల తోలా అందరికంటే వేగంగా 2 గంటల 6 నిమిషాల 26 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. బషీర్ ఆబ్ది (బెల్జియం; 2గం:06ని:47 సెకన్లు) రజతం... బెన్సన్ కిప్రోతో (కెన్యా; 2గం:7ని:00 సెకన్లు) కాంస్యం సాధించారు. 24 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్ పురుషుల మారథాన్‌లో ఇథియోపియా అథ్లెట్ స్వర్ణ పతకం సాధించడం విశేషం. చివరిసారి 2000 సిడ్నీ ఒలింపిక్స్‌లో ఇథియోపియా అథ్లెట్ గెజాహెగ్నె అబెరా మారథాన్ విజేతగా నిలిచాడు. మరోవైపు మారథాన్‌లో 'హ్యాట్రిక్' ఒలింపిక్ స్వర్ణం లక్ష్యంగా బరిలోకి దిగిన కెన్యా దిగ్గజం ఎలూడ్ కిప్‌చోగే అనూహ్యంగా విఫలమయ్యాడు. 40 ఏళ్ల కిప్‌చోగే 30 కిలోమీటర్లు పరుగెత్తాక రేసు నుంచి వైదొలిగాడు. 2016 రియో, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కిప్‌చోగే స్వర్ణ పతకాలు సాధించాడు. కిప్‌చోగే 'పారిస్'లోనూ విజేతగా నిలిచిఉంటే ఒలింపిక్స్ మారథాన్ చరిత్రలో మూడు బంగారు పతకాలు నెగ్గిన తొలి అథ్లెట్‌గా కొత్త చరిత్ర సృష్టించేవాడు.

బాధ్యత పెంచిన విజయం



- మా కష్టానికి ఫలితం దక్కింది
- భారత హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ వ్యాఖ్య
- స్వదేశానికి చేరుకున్న జట్టు సభ్యులు
- రూ. 2 కోట్ల 40 లక్షల చెక్ అందజేసిన కేంద్ర క్రీడల మంత్రి

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించి స్వదేశానికి తిరిగి వచ్చిన భారత పురుషుల హాకీ జట్టుకు ఢిల్లీలో ఘనస్వాగతం లభించింది. ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లో భారత పతాకధారిగా వ్యవహరించనున్న గోల్‌కీపర్ పీఆర్ శ్రీజేశ్‌తో పాటు కొందరు ప్లేయర్లు పారిస్‌లోనే ఉండిపోగా... కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ సహా పలువురు క్రీడాకారులు శనివారం స్వదేశానికి చేరుకున్నారు. దీంతో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం హాకీ అభిమానులతో కిక్కిరిసిపోయింది. 'యావత్ దేశం మా విజయాన్ని ఆస్వాదిస్తోంది. ఈ భావన అద్భుతంగా ఉంది. ఒలింపిక్స్ సమయంలో మాకు అభిమానుల నుంచి విశేష మద్దతు లభించింది. దానికి ఎప్పటికీ రుణపడి ఉంటాం. అభిమానులు చూపుతున్న ప్రేమాభిమానాలు మా బాధ్యతను మరింత పెంచాయి'అని భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ అన్నాడు. బ్రిటన్‌తో క్వార్టర్ ఫైనల్ సందర్భంగా మిడ్‌ఫీల్డర్ అమిత్ రోహిదాస్ 'రెడ్ కార్డ్'కు గురై మైదానాన్ని వీడాల్సి రాగా.. మిగిలిన 10 మందితోనే పోరాడిన భారత జట్టు అద్వితీయ ప్రదర్శనతో సెమీస్ చేరింది. దీనిపై వైస్ కెప్టెన్ హార్దిక్ సింగ్ స్పందిస్తూ.. 'ఇది జట్టులోని సభ్యులందరి పరస్పర నమ్మకానికి సంబంధించిన విషయంలో ఒక ప్లేయర్ లేకున్నా మ్యాచ్ గెలవడం అనేది మామూలు విషయం కాదు. గోల్ పోస్ట్ ముందు పీఆర్ శ్రీజేశ్ అయితే లెక్కకు మిక్కిలిసార్లు మమ్మల్ని కాపాడాడు'అని వివరించాడు.

ప్రేరణ పెంచిన విజయం: మాండవీయా

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలిచిన భారత పురుషుల హాకీ జట్టును కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా భారత జట్టుకు కేంద్ర మంత్రి రూ. 2 కోట్ల 40 లక్షల చెక్‌ను అందజేశారు. 'దేశానికి అపారమైన కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు. మీ విజయం లక్షలాది మంది యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుంది. మీ ఘనతలు చూసి యావత్ దేశం గర్విస్తోంది. ఈ విజయం మీ పట్టుదల, సమష్టి కృషి, తిరుగులేని స్ఫూర్తికి నిదర్శనం' అని మాండవీయా అన్నారు.

మంచుకొండల్లో శిక్షణ ఫలితాన్నిచ్చింది

పారిస్ ఒలింపిక్స్ బరిలో దిగడానికి ముందు స్విట్జర్లాండ్‌లోని మంచు కొండల్లో మూడు రోజుల ప్రత్యేక క్యాంప్‌లో పాల్గొనడం తమకెంతో ఉపయోగపడిందని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ అన్నాడు. మంచుకొండల్లో వాకింగ్, ట్రెక్కింగ్, సైక్లింగ్ జట్టు సభ్యుల్లో అనుబంధాన్ని పెంచేందుకు ఉపయోగపడిందని పేర్కొన్నాడు. ఇక 2011లో భారత క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ గెలిచిన సమయంలో టీమిండియా సహాయక బృందంలో కీలక సభ్యుడైన మెంటల్ కండీషనింగ్ కోచ్ ప్యాడీ ఆప్టన్ రాక కూడా తమకు కలిసొచ్చిందని హర్మన్ అన్నాడు. 'ఒకరికి ఒకరు అండగా నిలవడం.. ఒకరి నుంచి ఒకరు స్ఫూర్తి పొందడం. ఇలాంటి చిన్న చిన్న అంశాలే పెద్ద ఫలితాలు తెచ్చాయి. పారిస్ క్రీడల్లో మొదటి మ్యాచ్ నుంచి ఆఖరి వరకు మేమంతా ఒక జట్టుగా ముందుకు సాగాం. ఇందులో ప్యాడీ ఆప్టన్ పాత్ర కీలకం. అతడి వల్లే స్విట్జర్లాండ్‌లో మూడు రోజుల పాటు ప్రత్యేక క్యాంప్‌కు వెళ్లాం. దాని వల్ల ఆటగాళ్లలో పట్టుదల, పరస్పర విశ్వాసం మరింత పెరిగింది' అని హర్మన్‌ప్రీత్ పేర్కొన్నాడు.

పతకాల పట్టిక



ర్యాంక్	దేశం	స్వ	ర	కాం	మొ
1	చైనా	37	27	24	88
2	అమెరికా	35	41	41	117
3	ఆస్ట్రేలియా	18	18	14	50
4	జపాన్	16	12	13	41
5	ఫ్రాన్స్	15	22	22	59
6	బ్రిటన్	14	20	25	59
7	దక్షిణ కొరియా	13	8	8	29
8	నెదర్లాండ్స్	13	6	11	30
9	జర్మనీ	12	10	8	30
10	ఇటలీ	11	13	15	39
11	కెనడా	8	7	11	26
70	భారత్	0	1	5	6

నోట్: స్వ-స్వర్ణం, ర-రజతం, కాం-కాంస్యం, మొ-మొత్తం. స్వర్ణాల సంఖ్య ఆధారంగా ర్యాంక్ వరుస క్రమాన్ని నిర్ణయిస్తారు.

బింద్రాకు 'ఒలింపిక్ ఆర్డర్'



పారిస్: ఒలింపిక్స్‌లో వ్యక్తిగత స్వర్ణం గెలిచిన తొలి భారతీయుడైన షూటర్ అభినవ్ బింద్రాను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సముచిత రీతిలో గౌరవించింది. స్వర్ణం సాధించడంతో పాటు ఒలింపిక్ ఉద్యమాన్ని విస్తృతపర్చడంలో కీలక పాత్ర పోషించినందుకు బింద్రాకు 'ఒలింపిక్ ఆర్డర్'ను అందజేసింది. ఒలింపిక్ క్రీడల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఆటల ద్వారా ప్రపంచవ్యాప్తంగా సుహృద్భావ వాతావరణం నెలకొల్పడంతో ఒలింపిక్ ఉద్యమం పాత్ర ఉంది. 1975 నుంచి ఈ ఒలింపిక్ ఆర్డర్‌ను అందజేస్తున్నారు. ఐఓసీ 142వ సెషన్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చైర్మన్ థామస్ బాక్ ఈ అవార్డును బింద్రాకు అందజేశారు.

ఇక సౌకర్యాలు లేవని చెబితే కుదరదు

పీఆర్ శ్రీజేశ్

ఒలింపిక్స్ చరిత్రలో ఘనమైన రికార్డు ఉన్న భారత హాకీ జట్టు 'పారిస్' క్రీడల్లోనూ దాన్ని కొనసాగించింది. ప్రపంచంలోని అత్యుత్తమ జట్లతో తలపడి కాంస్యం పతకం సాధించడం ఆనందంగా ఉంది. సహచరుల నుంచి ఇంతకు మించిన వీడ్కోలు బహుమతి అడగలేను. రెండు దశాబ్దాలకు పైగా జట్టుతో ఉన్నా. ఇప్పుడిక యువతరానికి పాఠాలు చెబుతా. వ్యక్తిగత అనుభవాన్ని పంచుకోవడం ద్వారా యువ ఆటగాళ్లలో స్థైర్యం నింపే ప్రయత్నం చేస్తా. ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగిందనుకుంటున్నా. పారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లో యువ షూటర్ మనూ భాకర్‌తో కలిసి త్రివర్ణ పతాకధారిగా వ్యవహరించనున్నా. మనూ నాకంటే 14 ఏళ్లు చిన్నది. అయినా ఆమె విశ్వక్రీడల్లో అద్భుతాలు చేసింది. ప్రతి అథ్లెట్ ఏకైక లక్ష్యం దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావడమే. అది మనూలో సమృద్ధిగా ఉంది. 2012 లండన్ ఒలింపిక్స్‌తో నా విశ్వక్రీడల ప్రయాణం ప్రారంభమైంది. ఈ పుష్కర కాలంలో క్రీడలకు ప్రోత్సాహం ఎలా మారిందో నేను ప్రత్యక్షంగా చూశాను. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు సరైన సౌకర్యాలు లేవని సాకులు చెప్పే అవకాశమే లేదు.

హాకీలో సాధించిన పతకం కోట్లాది మంది భారతీయుల సమష్టితత్వానికి నిదర్శనమని ప్రధాని అన్నప్పుడు... గర్వంతో నరాలు ఉప్పొంగాయి. పారిస్ క్రీడల్లో బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో మా జట్టు కలిసికట్టుగా ఆడిన తీరు అద్భుతం. దాదాపు 75 శాతం సమయం కేవలం 10 మందితోనే ఆడాం. ఆ పట్టుదలే ఇక్కడి వరకు చేర్చింది. మన జట్టులో ఐదుగురు ఆటగాళ్లు ఇప్పుడే వాళ్ల ప్రయాణాన్ని ప్రారంభించగా... మిగిలిన 11 మంది టోక్యో ఒలింపిక్స్‌లోనూ పాల్గొన్నారు. ప్రపంచంలోనే మేటి జట్లతో పోటీపడేందుకు బెంగళూరులోనూ 'సాయ్' శిక్షణ కేంద్రం మాకు అన్ని విధాలుగా సహాయపడింది. గత పదిహేనేళ్లుగా ఈ కేంద్రమే నా ఇల్లు. కుటుంబ సభ్యులతో కన్నా అక్కడే ఎక్కువ గడిపా. అంతర్జాతీయ స్థాయి జిమ్, పారిస్‌లో మాదిరి సరికొత్త టర్ఫ్ ఇలా... ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసింది. ఈ విజయంలో సహాయక సిబ్బంది పాత్ర కూడా మరవలేనిది. కోచ్ క్రెయిగ్ ఫల్టన్ జూనియర్, సీనియర్ అనే తేడా లేకుండా ఆటగాళ్లందరికి ఒక్క తాటిపై నడిపించారు. 'ఖేలో ఇండియా' వ్యవస్థ భవిష్యత్తును మరింత మెరుగు పరుస్తుందని ఆశిస్తున్నా.



చైనా అద్భుతం... రిథమిక్ జిమ్నాస్టిక్స్‌లో తొలిసారి స్వర్ణం

పారిస్ ఒలింపిక్స్ పతకాల పట్టికలో ముందు వరుసలో దూసుకెళుతున్న చైనా మరో రికార్డు సొంతం చేసుకుంది. రిథమిక్ జిమ్నాస్టిక్స్‌లో స్వర్ణం గెలిచిన తొలి యూరోపేతర జట్టుగా చైనా నిలిచింది. ఒలింపిక్స్ రిథమిక్ జిమ్నాస్టిక్స్‌లో ఇప్పటి వరకు యూరప్ దేశాల ఆధిపత్యం కొనసాగుతుండగా... శనివారం చైనా మహిళల జట్టు దానికి గండి కొడుతూ పసిడి పతకం కైవసం చేసుకుంది. ఐదుగురు సభ్యులతో కూడిన చైనా టీమ్ ఫైనల్లో 69.800 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హూప్స్, రిబ్బన్స్, బాల్స్ విభాగాల్లో చైనా జిమ్నాస్ట్‌లు చక్కటి ప్రదర్శన కనబర్చారు. ఇజ్రాయెల్ (68.850 పాయింట్లు), ఇటలీ (68.100 పాయింట్లు) వరుసగా రజత, కాంస్యాలు దక్కించుకున్నాయి. డిఫెండింగ్ ఒలింపిక్ చాంపియన్ బల్గేరియా నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. 2008 బీజింగ్ ఒలింపిక్స్ రిథమిక్స్ జిమ్నాస్టిక్స్‌లో రజతం గెలిచిన చైనా ఈసారి పసిడి పతకం సాధించింది.

నఫీసాటు సంచలనం

- హెప్టాథ్లాన్‌లో 'హ్యాట్రిక్' స్వర్ణం
- ఒలింపిక్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి క్రీడాకారిణిగా రికార్డు













పారిస్: ఒక్క క్రీడాంశంలో పోటీపడి ఒలింపిక్ పతకం గెలవాలంటేనే ఎన్నో ఏళ్ల శ్రమించాల్సి ఉంటుంది. అలాంటిది ఒకే ఈవెంట్‌లో ఏడు క్రీడాంశాలు ఉంటే ఎంత కష్టపడాలో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో బెల్జియం క్రీడాకారిణి నఫీసాటు థియామ్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే. ఏడు క్రీడాంశాల సమాహారమైన 'హెప్టాథ్లాన్'లో ఆమె వరుసగా మూడో ఒలింపిక్స్‌లోనూ తమ ఆధిపత్యాన్ని చాటుకొని స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. తద్వారా ఒలింపిక్స్ చరిత్రలో హెప్టాథ్లాన్‌లో మూడు స్వర్ణాలు గెలిచిన ఏకైక క్రీడాకారిణిగా నఫీసాటు థియామ్ కొత్త చరిత్ర లిఖించింది. హెప్టాథ్లాన్‌లో 100 మీటర్ల హర్డిల్స్ రేసు, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్ల రేసు, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల రేసు ఉంటాయి. ఈ ఏడింటిలో ఆయా అథ్లెట్స్ సాధించిన పాయింట్ల ఆధారంగా టాప్-3లో నిలిచిన వారికి స్వర్ణ, రజత, కాంస్య పతకాలు అందజేస్తారు. పారిస్ ఒలింపిక్స్‌లో 29 ఏళ్ల నఫీసాటు 6880 పాయింట్లు స్కోరు చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. 2016 రియో ఒలింపిక్స్, 2020 టోక్యో ఒలింపిక్స్‌లోనూ నఫీసాటు పసిడి పతకాలు సాధించింది. ప్రస్తుత వరల్డ్ చాంపియన్ కాటరీనా జాన్సన్ థాంప్సన్ (బ్రిటన్; 6844 పాయింట్లు) రజతం, నూర్ విడిట్స్ (బెల్జియం; 6707 పాయింట్లు) కాంస్యం గెల్చుకున్నారు.

అజేయ అమెరికా

- ఒలింపిక్స్ మహిళల బాస్కెట్‌బాల్‌లో వరుసగా 60వ విజయం
- 1992 క్రీడల నుంచి పరాజయం ఎరుగని జట్టుగా రికార్డు
- ఎనిమిదో స్వర్ణానికి గెలుపు దూరంలో అగ్రరాజ్యం



ఒలింపిక్స్ చరిత్రలో మరే జట్టుకు సాధ్యం కాని రికార్డును అమెరికా మహిళల బాస్కెట్‌బాల్ జట్టు సొంతం చేసుకుంది. 1992 బార్సిలోనా ఒలింపిక్స్ నుంచి మొదలుకొని ఇప్పటి వరకు విశ్వక్రీడల్లో అమెరికా మహిళల బాస్కెట్‌బాల్ జట్టు పరాజయం అన్నదే ఎరగకుండా దూసుకెళుతోంది. ఈ క్రమంలో వరుసగా 60 మ్యాచ్‌లు గెలవడం విశేషం. 'పారిస్' క్రీడల్లో ఫైనల్ చేరడం ద్వారా అమెరికా ఈ ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సెమీఫైనల్లో అమెరికా 85-64తో ఆస్ట్రేలియాపై గెలిచి ఫైనల్‌కు చేరింది. నేడు ఫ్రాన్స్‌తో స్వర్ణం కోసం తలపడనుంది. ఇప్పటి వరకు ఒలింపిక్స్‌లో అమెరికా మహిళల బాస్కెట్‌బాల్ జట్టు వరుసగా ఏడు స్వర్ణాలు గెలిచింది. ఈసారి కూడా పసిడి కైవసం చేసుకుంటే.. విశ్వక్రీడల చరిత్రలో వరుసగా 8 బంగారు పతకాలు గెలిచిన తొలి టీమ్‌గా చరిత్ర కెక్కనుంది.



పారిస్ ఒలింపిక్స్ మహిళల ఫుట్‌బాల్‌లో విజేతగా నిలిచిన అమెరికా జట్టు. ఫైనల్లో అమెరికా 1-0 తేడాతో బ్రెజిల్ జట్టును ఓడించి ఒలింపిక్స్‌లో ఐదోసారి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది.



డైవింగ్‌లో చైనా క్లీన్‌స్వీప్

అందుబాటులో ఉన్న 8 స్వర్ణాలూ కైవసం

పారిస్ ఒలింపిక్స్ డైవింగ్ క్రీడాంశంలో చైనా సంపూర్ణ ఆధిపత్యం కనబర్చింది. అక్వాటిక్ సెంటర్‌లో అద్భుతాలు చేసిన చైనా డైవర్లు రికార్డు స్థాయిలో ఎనిమిది స్వర్ణాలతో ఈ విభాగంలో అందుబాటులో ఉన్న అన్ని పసిడి పతకాలను తమ ఖాతాలో వేసుకున్నారు. శనివారం పురుషుల 10 మీటర్ల ప్లాట్‌ఫామ్ ఫైనల్లో డిఫెండింగ్ ఒలింపిక్ చాంపియన్ కావో యున్ (చైనా) 547.50 పాయింట్లతో టాప్ ర్యాంక్ దక్కించుకున్నాడు. తద్వారా ఒలింపిక్స్ డైవింగ్‌లో 1988 తర్వాత స్వర్ణం నిలబెట్టుకున్న మొదటి స్విమ్మర్‌గా కావో యున్ నిలిచాడు. అమెరికాకు చెందిన గ్రెగ్ లుగానిస్ 1984 లాస్ ఏంజెలెస్, 1988 సియోల్ ఒలింపిక్స్‌లో పసిడి పతకాలు నెగ్గాడు. తమాయి రికుటో (జపాన్; 507.65 పాయింట్లు), విలియమ్స్ నోహ్ (గ్రేట్ బ్రిటన్; 497.35 పాయింట్లు) వరుసగా రజత, కాంస్యాలు దక్కించుకున్నారు. గతంలో ఎనిమిదింట ఏడు పతకాలు నెగ్గిన చైనా... ఈసారి మాత్రం క్లీన్‌స్వీప్ చేసింది. 'పారిస్' క్రీడల్లో డైవింగ్ విభాగంలో జరిగిన మహిళల 3 మీటర్ల స్ప్రింగ్‌బోర్డ్, పురుషుల 3 మీటర్ల స్ప్రింగ్‌బోర్డ్, మహిళల 10 మీటర్ల ప్లాట్‌ఫామ్, పురుషుల సింక్రనైజ్డ్ 3 మీటర్ల స్ప్రింగ్‌బోర్డ్, మహిళల సింక్రనైజ్డ్ 3 మీటర్ల స్ప్రింగ్‌బోర్డ్, మహిళల సింక్రనైజ్డ్ 10 మీటర్ల ప్లాట్‌ఫామ్, పురుషుల సింక్రనైజ్డ్ 10 మీటర్ల ప్లాట్‌ఫామ్ పోటీల్లో చైనా స్విమ్మర్లు అగ్రస్థానాల్లో నిలిచి పసిడి పతకాలు కైవసం చేసుకున్నారు. చైనా డైవర్లు ఈ ఎనిమిది విభాగాల్లో స్వర్ణాలే కాకుండా.. మరో రెండు రజతాలు, ఒక కాంస్యం కూడా గెలిచి మొత్తంగా డైవింగ్‌లోనే 11 పతకాలు పట్టారు.

సినిమా

మా కోసం పది లక్షలు విరాళం



• విష్ణు మంచు

మూవీ ఆర్టిస్ట్స్' అసోసియేషన్ (మా) అధ్యక్షుడు విష్ణు మంచు పది లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. తన మూడో కుమార్తె (విష్ణు–విరానికా దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు) ఐరా విద్యా మంచు జన్మదినం (ఆగస్టు 9) సందర్భంగా 'మా' అసోసియేషన్‌లో ఆర్థికంగా వెనకబడిన కళాకారుల సంక్షేమం కోసం ఆయన ఈ విరాళాన్ని అందించారు. కళాకారుల సంరక్షణ, సహాయాల నిమిత్తం ఈ నగదుని వెచ్చించనున్నారు. అలాగే 'మా' భవనంపై కూడా విష్ణు మంచు దృష్టి సారించారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే...ప్రస్తుతం విష్ణు మంచు హీరోగా 'కన్నప్ప' చిత్రం రూపొందుతోంది. ఈ సినిమా డిసెంబరులో రిలీజ్ కానుంది.

అందుకే పదిహేనుకే వస్తున్నాం

– టీజీ విశ్వప్రసాద్



''మిస్టర్ బచ్చన్' సినిమా ప్రారంభించినప్పుడే మే లేదా జూన్‌లోగా పూర్తి చేసి, ఆగస్టు 9న విడుదల చేయాలనుకున్నాం. అయితే సాంగ్స్ షూటింగ్ పూర్తి కాకపోవడంతో ఆ తేదీన రిలీజ్ చేయలేదు. అలాగే 'పుష్ప 2: ది రూల్' రిలీజ్ వాయిదా పడటంతో ఆగస్టు 15 సరైన తేదీ అని విడుదల చేస్తున్నాం'' అని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ అన్నారు. రవితేజ, భాగ్యశ్రీ బోర్సే జోడీగా హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన చిత్రం 'మిస్టర్ బచ్చన్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న విడుదలవుతోంది. టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ– ''రవితేజగారితో మేం నిర్మించిన 'ధమాకా' మంచి హిట్టయింది. 'ధమాకా'కి ప్లస్‌లా 'మిస్టర్ బచ్చన్' ఉంటుంది. హరీష్ శంకర్, రవితేజలది క్రేజీ కాంబినేష్. 'మిస్టర్ బచ్చన్' కంప్లీట్ మాస్ ఎంటర్‌టైనర్. ఇందులో వినోదం, మాస్, యాక్షన్.. ఇలా అన్ని వాణిజ్య అంశాలు ఉన్నాయి. హరీష్‌కి, మిక్కీ జె. మేయర్‌కి మంచి అనుబంధం ఉంది. ఈ సినిమాకి ఎలాంటి మ్యూజిక్ కావాలో అంత గ్రాండ్ ఔట్‌పుట్ తీసుకొచ్చారు. పాటలకి చాలా మంచి స్పందన వస్తోంది. ఆగస్టు 15కి తెలుగులో రెండు పెద్ద సినిమాలు 'మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్' వస్తున్నాయి. థియేటర్ల పరంగా ఈ రెండింటికీ ఎలాంటి సమస్య రాదు. పైగా లాంగ్ వీకెండ్ ప్లస్ అవుతుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై తెలుగుతో పాటు హిందీ, కన్నడ, ఇంగ్లిష్ భాషల్లోనూ సినిమాలు నిర్మిస్తున్నాం. మా సంస్థ నుంచి దాదాపు 15 సినిమాలు విడుదలకు ముస్తాబవుతున్నాయి. వీటిలో కన్నడంలో మూడు సినిమాలు, హిందీలో బాబీ డియోల్‌తో ఒక సినిమా, రెండు ఇంగ్లిష్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ప్రభాస్‌గారి 'రాజా సాబ్' షూటింగ్ 50 శాతం పూర్తయింది. ఈ ఏడాదిలోపు చిత్రీకరణ పూర్తవుతుంది'' అన్నారు.

నాపై చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

– విశాల్



''ప్రస్తుత తమిళ నిర్మాతల మండలి నాపై చేసిన తీర్మానాన్ని 24 గంటల్లో వెనక్కి తీసుకోవాలి. లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటాను'' అని హీరో విశాల్ అన్నారు. గతంలో తమిళ నిర్మాతల మండలి అధ్యక్షుడిగా పని చేసిన విశాల్ పలు అవకతవకలకు పాల్పడ్డారని, మండలి నిధుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, ఇకపై విశాల్‌తో చిత్రాలు చేసే దర్శక–నిర్మాతలు తమను సంప్రదించాలంటూ తమిళ నిర్మాతల మండలి ఓ ప్రకటనలో పేర్కొంది. దీనిపై విశాల్ స్పందించి, తమిళ నిర్మాతల మండలికి ఓ లేఖ రాశారు. ''మండలి నిబంధనలకు అనుగుణంగానే అప్పటి కార్యవర్గంలో బాధ్యతలు నిర్వహించిన కదిరేశన్, ఇతర సభ్యుల అంగీకారంతోనే సభ్యుల సంక్షేమం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాం.. వారి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు వేశాం. ప్రత్యేక ఆడిటర్ చేసిన ఆరోపణల విషయంలో నన్ను వివరణ కోరలేదు. కార్యవర్గం చేసిన తీర్మానంతోనే 'ఇళయరాజా 75' పేరుతో సంగీత విభావరి నిర్వహించి, నిర్మాతల మండలికి మంచి పేరు తెచ్చిపెట్టాను. వాటికి సంబంధించిన వివరాలు మండలి కార్యాలయంలో ఉన్నాయి. అలాంటిది ఏ ఆధారాలున్నాయని నాతో చిత్రాలు చేసే దర్శక–నిర్మాతలు మండలిలో చర్చించాలని తీర్మానం చేస్తారు? ఆ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి'' అని స్పందించారు విశాల్.

– సాక్షి, చెన్నై

క్రైమ్... థ్రిల్

విశ్వంత్, శిల్పా మంజునాథ్ హీరో హీరోయిన్లుగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'హైడ్ న్ సిక్'. బసిరెడ్డి రానా దర్శకత్వంలో నిశాంత్, ఎంఎన్ఓపీ సమర్పణలో సహస్ర ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నరేంద్ర బుచ్చిరెడ్డి నిర్మించిన చిత్రం ఇది. తాజాగా ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నటుడు శివాజీ మాట్లాడుతూ– ''ఇటీవల ఇండస్ట్రీకి కొత్త ప్రతిభ ఎక్కువగా వస్తోంది. ఇది మంచి పరిణామం. 'హైడ్ న్ సిక్' సినిమాకు ప్రేక్షకులు విజయం చేకూర్చాలి'' అన్నారు.



• విశ్వంత్, శిల్పా మంజునాథ్

''ఈ సినిమా విజయం సాధిస్తుంది'' అని తెలిపారు విశ్వంత్. ''ఎన్ని కష్టాలొచ్చినా ఈ సినిమాను ఆపేది లేదని నిర్మాత భరోసా ఇచ్చారు. ఆ ధైర్యంతో ఈ సినిమాను పూర్తి చేశాం'' అని పేర్కొన్నారు బసిరెడ్డి రానా. దర్శకులు మల్లి అంకం, ఆదిత్యా హాసన్, నవీన్ మేడారం అతిథులుగా హాజరై, 'హైడ్ న్ సిక్' విజయాన్ని ఆకాంక్షించారు.

ఫుల్ ఫన్ బాత్... ఆయ్

– నార్నే నితిన్



''కులం, మతం కంటే స్నేహం చాలా గొప్పది అనే సందేశాన్ని 'ఆయ్' సినిమాలో వినోదాత్మకంగా చూపించాం. ఈ నెల 15న చాలా సినిమాలు విడుదలవుతున్నాయి. అయితే మా 'ఆయ్' కి ఉండాల్సిన ఆడియన్స్ మాకున్నారని అనుకుంటున్నాం. మంచి వినోదంతో కూడిన గోదావరి నేపథ్యంలో సినిమా వచ్చి చాలా రోజులైంది. 'ఆయ్'ని కచ్చితంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాం'' అని నార్నే నితిన్ అన్నారు. హీరో ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా, నయన్ సారిక హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఆయ్'. అంజి కె. మణిపుత్ర దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో జీఏ 2 పిక్చర్స్‌పై బన్నీ వాసు, విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా నార్నే నితిన్ మాట్లాడుతూ–'' అంజి కె.మణిపుత్రది అమలాపురం. ఆయన లైఫ్‌లో చూసినవన్నీ కలిపి చేసిన సినిమానే 'ఆయ్'. ఈ చిత్రంలో ఫుల్ ఫన్ ఉంటుంది కాబట్టి పోస్టర్స్‌లో అంతా ఫన్ బాత్ అని పెట్టాం.. ఇది డైరెక్టర్‌గారి ఆలోచనే. గోదావరి యాసలో ఆయ్ అనే పదాన్ని సాధారణంగా వాడుతుంటాం. ఆ నేపథ్యంలో సాగే ఈ మూవీకి 'ఆయ్' కరెక్ట్ టైటిల్ అని అల్లు అరవింద్‌గారు చెప్పడంతో ఫిక్స్ చేశారు. 'మ్యాడ్' చిత్రంలో కథకు తగ్గట్టు బిహేవ్ చేశాను. 'ఆయ్'లో కథకు తగ్గట్టు నటించాను. గీతా ఆర్ట్స్ వంటి పెద్ద సంస్థలో సినిమా చేయడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. నయన్ సారిక మరాఠీ అమ్మాయి అయినా అచ్చ తెలుగమ్మాయిలా ఉంటుంది. తన పాత్ర అందరికీ బాగా కనెక్ట్ అవుతుంది. రామ్ మిర్యాలగారు మూడు పాటలకు సంగీతం అందించారు. అలాగే అజయ్ అరసాడగారు రెండు పాటలకు మ్యూజిక్ ఇవ్వడంతో పాటు నేపథ్య సంగీతం ఇచ్చారు. ఎన్టీఆర్‌గారు 'ఆయ్' ట్రైలర్ చూశారు. అందులోని కామెడీని ఎంజాయ్ చేశారు. సినిమా చూసిన తర్వాత కూడా ఆయన దగ్గర నుంచి అలాంటి స్పందన వస్తే బావుంటుందనిపిస్తోంది. ప్రస్తుతం 'మ్యాడ్ 2' మూవీలో నటిస్తున్నా'' అన్నారు.

యాక్షన్ స్టార్ట్



• నాగశౌర్య

నాగశౌర్య హీరోగా నటిస్తున్న కొత్త సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవీఎస్ చౌదరి, శ్రీను వైట్ల వద్ద దర్శకత్వం విభాగంలో పని చేసిన రామ్ దేశిన (రమేష్) ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయమవుతున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ''యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రమిది. పలు విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా చేసిన రామ్ దేశిన అద్భుతమైన కథను సిద్ధం చేశారు. శనివారమే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాం'' అని చిత్రవర్గాలు పేర్కొన్నాయి. రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, సముద్ర ఖని, మైమ్ గోపి తదితరులు నటిస్తున్న ఈ సినిమాకి కెమెరా: రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్.

అవతార్ త్రీకి టైటిల్ ఫిక్స్



పండోరా ప్రపంచంలోకి మళ్లీ వెళ్లడానికి సిద్ధంగా ఉండండి అంటున్నారు దర్శకుడు జేమ్స్ కామెరూన్. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'అవతార్' ఫ్రాంచైజీ సినిమాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. 'అవతార్' ఫ్రాంచైజీ నుంచి ఇప్పటికే 'అవతార్', 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' సినిమాలు వచ్చాయి. తాజాగా 'అవతార్' ఫ్రాంచైజీలోని మూడో సినిమాకు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు, ఈ సినిమాను 2025 డిసెంబరు 19న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సామ్ వర్తింగ్టన్, జో సల్దానా, కేట్ విన్స్‌లెట్ తదితరులు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమాలో లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇక పండోరా అనే కల్పిత గ్రహం నేపథ్యంలో 'అవతార్' ఫ్రాంచైజీ చిత్రాలు వస్తున్న సంగతి తెలిసిందే.

యాక్షన్ సినిమాలంటే ఇష్టం



• కృష్ణ వంశీ

''అలనాటి రామచంద్రుడు' చిత్రంలో నటనకు ప్రాధాన్యం ఉన్న సిద్ధు పాత్ర చేశాను. ఆ క్యారెక్టర్‌కి న్యాయం చేశాననే ప్రశంసలు అందుకోవడం హ్యాపీ. నటుడిగా అన్ని రకాల పాత్రలు చేయాలనుంది. వ్యక్తిగతంగా యాక్షన్ డ్రామా, ఎమోషన్స్‌తో భారీ డైలాగ్స్ చెప్పే సినిమాలు చేయడం ఇష్టం'' అని హీరో కృష్ణవంశీ అన్నారు. చిలుకూరి ఆకాశ్ రెడ్డి దర్శకత్వంలో కృష్ణవంశీ హీరోగా నటించిన చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించిన ఈ సినిమాని 'దిల్' రాజు ఈ నెల 2న రిలీజ్ చేశారు. కృష్ణవంశీ మాట్లాడుతూ– ''వైఎస్ఆర్ కడప జిల్లాలోని పోరుమామిళ్ల మా స్వగ్రామం. నాకు సినిమాలంటే ఇష్టం. ఆకాశ్ రెడ్డి ఆడిషన్ చేసిన తర్వాతే 'అలనాటి రామచంద్రుడు'లో హీరోగా చాన్స్ ఇచ్చారు. నా తర్వాతి మూవీ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది. నా లుక్ టెస్ట్ పూర్తయింది'' అన్నారు.

సృష్టికి విరుద్ధం



• రమేశ్‌బాబు, రిషిత

చిమటా రమేశ్‌బాబు హీరోగా నటించి, స్వీయ దర్శకత్వం వహించిన సినిమా 'నేను కీర్తన'. రిషిత, మేఘన హీరోయిన్లుగా నటించారు. చిమటా జ్యోతిర్మయి సమర్పణలో చిమటా లక్ష్మీకుమారి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్, ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. 'చావును చూశాక.. మళ్లీ రాకూడదు. సృష్టికి విరుద్ధం' అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. ''ఓ సినిమా విజయం సాధించడానికి కావాల్సిన అన్ని అంశాలు మా సినిమాలో ఉన్నాయి'' అన్నారు రమేశ్‌బాబు. ''మల్టీ జానర్‌గా రూపొందిన ఈ చిత్రం హిట్ అవుతుంది'' అని చిమటా లక్ష్మీకుమారి తెలిపారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



38 yrs/ Govt. ఎంప్లాయ్ / 4,50,000/- (pm) / వెరీ వెల్ అందమైన వరుడికి తగిన వధువు కావలెను. (కుల పట్టింపు లేదు పిల్లలు ఉన్నా OK) సంప్ర : 8332006483

విశ్వబ్రాహ్మణ/ B.Tech / Govt. Asst. ఇంజినీర్ /జెన్‌కో/ 10 Lakhs PA / 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652

వడ్డెర/కట్నప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt. మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 80,000 PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8341650195

SC మాదిగ & క్రిస్టియన్/కట్నప్రసక్తి లేదు/ M.Tech, IT / C.Govt. డిప్యూటీ మేనేజర్ / SBI/ 85,000 PM/5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9676995093, 6304407230

వడ్డెర/కట్నప్రసక్తి లేదు/ M.Tech/ C.Govt. Asst. మేనేజర్/ FCI / 80,000 PM/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618008271

గౌడ/B.Tech (ECE)/ Govt. ఇంజినీర్/ R&B Dept./ 9.2 Lakhs PA/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9550572571

పద్మశాలి/ కట్నప్రసక్తి లేదు/ M.Tech/ C. Govt. మెకానికల్ ఇంజినీర్/ రైల్వే/1 Lakh PM/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8297439565

క్రిస్టియన్ మాదిగ/M.Tech / C.Govt. ఇన్‌స్పెక్టర్/ కస్టమ్స్ Dept./ 70,000/- PM/ 6' ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6305007091

యాదవ/B.Tech (ECE) / C.Govt. డివిజనల్ ఆఫీసర్/ మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్/ 80,000/- PM/ 5' 11" ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501

యాదవ/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ Govt. బ్యాంక్ మేనేజర్ / యూనియన్ బ్యాంక్ / 80,000/- PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 7075953400

BC / 39/5'9"/ MA Eng., MA B.Ed/ Pvt. Job/ 5L PA, సొంత బంగ్లా, బాగా స్థిరపడిన బాదరాబందీలేని వరునికి స్థిరపడిన 1/2వ వధువు కావలెను. CNB డైరెక్ట్ 9573943211, 8125132949

SC మాల & క్రిస్టియన్: B.Tech/ C.Govt. మేనేజర్/యూనియన్ బ్యాంక్/85,000/- PM/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093

మాదిగ: 30/5'11"/ B.Tech, Job/ SWE Sal 20-L P/A Only Son Well Settild in Hyd వరునికి తగిన వధువు కావలెను. Ph: 6281925716

మాల: 32/5'9"/ B.Tech, IIT/ 25-L P/A SWE Job Settild in Hyd బాగా స్థిరపడిన వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9390933661

ఆర్యవైశ్య: 29/5'9" / B.TECH, MBA. SWE Job 20-L P/A Well Settild వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8897091964

గంగపుత్ర(బెస్త): 29/5'8"/ M.Tech, Govt.Job 18-L P/A Own House వరునికి తగిన వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9581616774

కుల పట్టింపు లేదు: Age: 35 లోపు విడో డాక్టర్ అమ్మాయి కావాలి. ఆసక్తికలిగినవారు సంప్రదించండి. డైరెక్ట్ పేరెంట్ ✆: 9705135074.


★

విశ్వ బ్రాహ్మణ/42/విడోయర్/25000/- Hydలో 80 లక్షల సొంత ఇల్లు గల వరునికి అందమైన వధువు కావలెను. డైరెక్ట్. 9059397210

2వ పెళ్ళి/SC మాల (M.Com, MBA) 54yrs, C.Govt VRS 70,000/- pm స్వంత ఇల్లు, కుల ప్రసక్తి లేని వధువు కావలెను. 9703177245

No Brokers: డైవర్స్‌డ్, 44, BC-D, MA, B.Ed, 30K, ప్రైవేట్ టీచర్, ఇల్లు, పిల్లలు లేని వరునికి పిల్లలు లేని 2వ వధువు కావలెను. కులం, డబ్బు ప్రసక్తి లేదు. WGL. 9392850846.

వరుడు కావలెను



రెడ్డి 2nd మ్యారేజ్ / కుల, మత, ఆస్తి పట్టింపు లేదు/డిగ్రీ, ఎత్తు 5'4" / బిజినెస్‌లు గల అందమైన వధువుకి వరుడు కావలెను. 1/2వ (ఇల్లరికం OK) అన్నికులాల వారికి సంబంధములు కలవు. Ph: 9063774658

కాపు/42yr/ఫెయిర్/కుల పట్టింపు లేదు/Govt ఎంప్లాయ్/90K (PM)/ వెల్ సెటిల్డ్ 2 సొంత ఇల్లులు & ప్రాపర్టీస్ కలిగిన వధువుకి వరుడు కావలెను (1st, 2nd మ్యారేజ్ & ఇల్లరికం OK) సంప్ర : 9640133485

కుల, ఆస్తి పట్టింపు లేదు/విడో/45y/Dept of IT & EC/మంచి జీతం/సొంత ఇల్లు/21 Acr Lands/కోట్ల ప్రాపర్టీ కలిగిన వెల్ సెటిల్ వధువుకు వరుడు కావలెను. 9032670876

వయస్సు 35y/ఎత్తు 5'5" /గవర్నమెంట్ జాబ్/1.5 Laks జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. పిల్లలున్నా OK. Ph: 7893409985

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/ kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ (Christian) B.Tech/ MBA/ Builder/Hyd/1995/5'11"/100Cr *1996/ 5'11"/150Cr *1991/6'/55Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/Business/B.Tech/MBA * 1990/ 5'11"/200Cr *1995/5'7"/1000Cr *1995/ 6"/150Cr *1994/5'10"/100Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business/B.Tech/MBA/*1994/ 5'11"/250Cr *1995/6'/100Cr *1990/6'/ 1000Cr *1989/5'11"/400Cr * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/IIT/BITS/India *1996/ 5'7"/ 15Cr *1998/6'/50L/yr/10Cr *1997/5'10" 35L/yr/ 30Cr *1994/5'9"/ 1Cr/yr/30Cr * Cont: K.C. Reddy-Hyd.Ph: 9849321309

Reddy/MBBS/PG/DM *1994/5'9"/30Cr * 1996/6'/50Cr *1995/5'10"/200Cr *1994/ 5'10"/ 75Cr *1993/5'10"/50Cr *1989/5'9"/30Cr *Cont:K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/MBBS/PG/Doctors-USA *1990/ 6'/50Cr *1995/5'8"/10Cr *1992/5'11" 10Cr *1990/5'10"/400Cr * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/IIT/BITS/MS/H1/USA *1995/ 5'7" /300K/10Cr *1993/5'9"/200K/20Cr *1995/ 6'/200K/20Cr *1991/5'10"/200K *Cont : K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/RICH *1997/ 5'9"/60Cr *1995/5'10"/70Cr *1997/6'/400Cr *1990/5'7"/50Cr *1991/5'11"/140K/200Cr * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309

Reddy/(Aus-PR) Holder *B.Tech/MS/ 1993/100K/10Cr *1994/5'11"/50Cr *1994/ 5'10"/120K/ 50Cr (CANADA) PR *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Divorcee *B.Tech/ Business/ Hyd/1994/5'11"/300Cr *MS/ H1/USA/1995/ 5'9"170K/25Cr *1981/5'8"/500Cr * Cont. K.C. Reddy- Hyd-Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/B.Tech/Most Beautiful/Rich Family/*1999/5'7"/100Cr *1993/ 5'3"/ 500Cr *1997/5'4"/150Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Rich *1995/5'8"/100Cr * 1994 /5'3"/ 200Cr *1998/5'5"/100Cr *1993/5'7"/100Cr *1988 /5'3"/ 200Cr * Cont : K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/B.Tech/Most Beautiful *1995 / 5'5"/100Cr *1996/5'4"/50Cr *1994/ 5'5"/15Cr *1995/5'5"/70Cr * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/Most Beautiful *1991/ 5'7"/10Cr *1997/5'5"/25Cr *1996/5'7"/50 Cr *1999/5'7"/25Cr * Cont : K.C.Reddy- Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/PG/DM *1994/5'6"/100Cr *1995 /5'5"/ 100Cr *1998/5'7"/50Cr * 1993/5'3"/50Cr *1990/5'6"/100Cr * Cont : K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/MBBS/PG *1994/5'5"/50Cr * 1994 /5'10"/ 50Cr *2000/5'6"/100Cr *1993/ 5'2"/20Cr *1997/5'6"/400Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1997/ 5'5"/ 60Cr *1998/5'4"/10Cr *1999/5'6"/ 100Cr *1997/5'5"/10Cr *1996/5'8"/15Cr * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/MBBS/PG/Doctors USA *1997/ 5'6" *1995/5'7"/*1996/5'2" *1996/5'8"/ 40Cr *1992/5'4"/15Cr *1987/5'4"/10Cr * Cont. K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA-Citizen Girls *B.Sc/ 1989/ 5'4" *MS/1999/5'6"/50Cr *1995/ 5'6" *1994/5'2" *MD/1995/5'7"/ * Cont : K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Divorcee *MBBS/MD *1992/ 5'3"/ 9Cr *1994/5'5"/50Cr *1986/5'6"/ 50Cr *1993/5'8"40Cr *B.Tech/ 1985/5'5"/400Cr * Cont: K.C.Reddy-Hyd.Ph: 9849321309

[D-550]

రెడ్డి/విడో / 50y / ఒంగోలు / Govt. Job/ Own House (Rents) Well Settled ఏ బాదరబందీ లేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. Ph: 8519803423

36 yrs/Govt.ఎంప్లాయ్/3,00,000/-(pm)/ వెల్ సెటిల్డ్ / కుల పట్టింపు లేని స్థిరాస్తులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. Any (Profession & ఇల్లరికం OK) సంప్ర : 9133715309

రెడ్డి/48yr/కుల పట్టింపు లేదు/ఫెయిర్/ Govt. ఎంప్లాయ్/3,50,000/- (PM)/వెల్ సెటిల్డ్ & 4 సొంత ఇల్లులు కలిగిన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర : 8374802603

రెడ్డి/కుల పట్టింపు లేదు/రెండవ పెళ్లి/50y/ విడో/ సొంత ఇల్లులు/రెంట్స్/పిల్లలు లేరు/ సొంత ప్రాపర్టీ /ఎలాంటి బాదరబందీ లేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643

వైశ్య/ 50y / విడో / Govt.Job /Cement Factory/Shopping Mall/30 Acres Land/5 Lac Income గల వధువుకి FC/ BC వరుడు కావలెను. Ph: 8374415657

రెడ్డి/విడో/49yrs/5'5"/V.Fair/Govt HM/సొంత ఇల్లు & రెంట్స్/28 ఎకరాల పండ్ల తోటలు/3 L/PM/పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 27, 6' 1", Engineer, 100 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 30, 5' 8", Analyst, 61 L P/A, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 11", SWE, 200 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 29, 5' 11", Hyderabad, Handsome, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE (BITS), MS, 27, 5' 8", SWE, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 5", Wipro, 25 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 26, 5' 6", SWE, Amazon, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (IIM), 27, 5' 7", Sr. Associate, 30 L P/A, Hyd, Fair & Slim Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, ME, MS, 27, 5' 10", Developer, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, 28, 6' 1", Hyderabad, Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 31, 6' 1", PG Doctor, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 9", SWE, Apple, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MBA, 27, 5' 5", L & T, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 5", SWE, 126 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 8", PG Doctor, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5' 4", SWE, 11 L P/A, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

బ్రాహ్మిన్స్/విడో/49y/5'3"/డిగ్రీ/పంచాయతీరాజ్ VRS/ఆంధ్రాలో 3 ఎకరాల కొబ్బరితోటలు గల వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7288012534

హిందూ మాల/ B.Tech/Central Govt. Asst. Manager/SBI Bank/11 Laks P.A/ 5'5"/ 25 సం॥లు/అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9392412324

2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/3,50,000/- PM/కోట్ల ప్రాపర్టీ కలిగిన, బాగా స్థిరపడిన అమ్మాయికి అందమైన వరుడు కావలెను. ఇల్లరికం OK (పిల్లలున్నా OK) Ph: 9381696641

మంచి గుణము, అందము, తెలుపు. ఆస్తి: 20 కోట్లు, రెడ్డి/1997/5'4"/MBA గోల్డ్ మెడలిస్ట్, ఓపెన్ మైండ్ కలిగిన వారైన వరుడు కావలెను. వెరీ వెరీ అర్జెంట్. వాట్సాప్ : 8187053655, 6303293337

SC మాల / B.Tech / Govt. గ్రూప్ - I ఆఫీసర్/ కమర్షియల్ ట్యాక్స్ Dept/70,000/- PM/5'5" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 8897389698

యాదవ/CA / చార్టెడ్ అకౌంటెంట్ / 60,000/-PM/5'4" ఎత్తు/39 సం॥ల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9963757612

క్రిస్టియన్/2వ పెళ్లి/కులప్రసక్తి లేదు/ B.Sc, B.Ed /Govt. స్కూల్ టీచర్/ 60,000/-PM/5'4" ఎత్తు/36 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024

బ్రాహ్మణ /24/5'3"/B.Sc *27/5'4"/ MBA *30/ 5'3"/ B.Sc *27/5'2"/ ఇంటర్/32/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/ పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph : 7842635086

యాదవ/ఏకైక కుమార్తె / B.Tech, IIT / C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/ 65,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9515755529

రజక/B.Tech / Govt. Jr. Asst./ పంచాయతీ రాజ్ Dept./ 45,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652

రజక/B. Sc/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept./ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 7075953400

రెడ్డి/35yr/5'5"/ ఫెయిర్/ కుల పట్టింపులేదు/ PG/ Govt. ఎంప్లాయ్ 85K (PM), వెల్‌సెటిల్డ్ & 2 సొంత ఇల్లులు కలిగిన వధువుకి వరుడు కావలెను (1st & 2nd మ్యారేజ్ & ఇల్లరికం OK). సంప్ర: 9133672661

రెడ్డి 2nd/విడో/32y/ B.Com / సొంత ఇల్లు/ బిజినెస్/ ప్రాపర్టీలు/ వెల్‌సెటిల్డ్ అందమైన వధువుకి 1/2వ వరుడు కావలెను. (ఇల్లరికం OK) (కుల/మత/ఆస్తి ప్రసక్తిలేదు). Ph: 9392332143

SC మాల/23/5'5"/ M.Tech (NIT), డిప్యూటీ మేనేజర్ (Tech) RAILTEL (C. Govt.), 70,000/- PM వెల్‌సెటిల్డ్ వధువుకి తగిన వరుడు కావలెను. Any Software Or Govt. Ph: 8977233346

రెడ్డి/విడో/ కుల, ఆస్తి ప్రసక్తిలేదు/35y/ B.Com / Pvt. Job గల అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం అయినా OK) All Caste Marriages Available. Ph: 8121347478

క్రిస్టియన్ మాల: 1Cr. ఆస్తి/M.Tech/ C.Govt. Asst. మేనేజర్/ SBI/ 80,000/- pm/ 5'4" ఎత్తు / 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406

రజక: / B.Tech / C.Govt. క్లర్క్ & క్యాషియర్/ SBI/ 45,000/- PM/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195


గంగపుత్ర: బెస్త, అగ్నికుల క్షత్రియ /B.Tech, IT/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్ / ఎయిర్‌పోర్ట్/ 60,000/-PM / 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501

SC హిందుమాదిగ: ఏకైక కుమార్తె/M.Sc. Agri/ Govt.AEO/అగ్రికల్చర్ Dept/60,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6305007091

CND IInd Match కాపు: 42/5'4"/MBA సెంట్రల్ Govt Job 10-L P/A, Own House అందమైన వధువుకు వరుడు కావలెను. (No Issues) Ph: 7702195227

కుల పట్టింపు లేదు/21y&23y& 25y&26y& 27y & 29y& 30y&31y&33y&35y&37y& 39y&40y& 41y& 43y& 45y&47y&49y& 50y& ''మా సేవ'' (Since 1998): Ph: 8977385481

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్! 1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్సీ, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ స్త్రీలకు ఫ్రీ. Ph: 7702526428

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర : 8555980066, 9885144375

మాల మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph:7396915712

స్పెషల్లీ డాక్టర్స్ (15 వేల ప్రొఫైల్స్) MBBS, MD, MS, DM, MCH, MDS & డాక్టర్స్‌కి మాత్రమే. 1వ, 2వ, లేటు దేశ, విదేశీ సంబంధాలు అన్నికులములకు కుదుర్చబడును. Ph: 9866411588

Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Balu, Ph: 8522047149 / Blue Trend Matrimonial (P) Ltd.

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd.

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Balu, Ph: 8522047149 / Blue Trend Matrimonial (P) Ltd.

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd.

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Balu, Ph: 8522047149 / Blue Trend Matrimonial (P) Ltd.

దేవి మ్యారేజ్ బ్యూరో: అన్ని కులముల వారికి వివాహములు కుదర్చబడును. మెయిన్‌రోడ్, గొల్లలమామిడాడ, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా. ✆ 88972 39849.

మాల, మాదిగ, హిందూ, క్రిస్టియన్/ Govt. సాఫ్ట్‌వేర్ /గెజిటెడ్/MBBS/PG/ NRI/PVT/ బిజినెస్/1వ/2వ/లేట్/ AP/ TS/ 15 సం॥ Exp. Ph: 8790555273

ధ్రువ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1వ, 2వ, లేటు, విడో, డైవర్సీ వారికి తగిన సంబంధాలు చూపబడును. Age: 18-70 సం.లు. Ph: 7702955854

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి. 9704656103, 9494809254 (Whatsapp)

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: 1800/- for 4 Lines (Chennia + Bengaluru + Delhi + Mumbai) 485/- Extra Line
Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
* Color 25% Extra
గమనిక: ప్రకటనలపై 5% GST అదనం
హైదరాబాద్ : 99122 25453 | వరంగల్ : 99516 02868
మెదక్ : 99122 25456 | నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 | మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 | ఖమ్మం : 99516 02868

బీసీల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తా

- హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ



మాట్లాడుతున్న జాజుల. చిత్రంలో దత్తాత్రేయ

సాక్షి, హైదరాబాద్: ఏ పదవిలో ఉన్నా బీసీల అభ్యున్నతి కోసం సదా తన వంతు తోడ్పాటును అందిస్తానని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం చండీగఢ్‌లోని రాజ్‌భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలోని బీసీల ప్రతినిధి బృందం దత్తాత్రేయను కలిసింది. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ, బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. దేశవ్యాప్తంగా బీసీల కోసం నిరంతరం పాటుపడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఒకే ఎజెండాతో 25 ఏళ్లుగా పోరాడటం గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం జాజుల మాట్లాడుతూ, రాజకీయాలలో అజాత శత్రువు దత్తాత్రేయ అని, అలయ్ బలయ్‌తో తెలుగు ప్రజలను ఏకం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీల సంఘాల నేతలు, పలు కుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణను అడ్డుకోండి'

సాక్షి, న్యూఢిల్లీ: ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని మాజీ కేంద్రమంత్రి పశుపతికుమార్‌కు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం పశుపతి కుమార్‌ను కలిసి చైర్మన్ చెన్నయ్య వినతిపత్రం అందజేశారు. వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. 341 ఆర్టికల్‌కు విరుద్ధంగా వ్యవహరించారని, దీన్ని అడ్డుకోవాలన్నారు. ఈవిషయంపై చర్చించి, సానుకూలంగా వ్యవ హరిస్తామని పశుపతికుమార్ హామీ ఇచ్చారు.

కనువిందు చేస్తున్న కృష్ణమ్మ పరుగు

- మూడు రోజులుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొత్తం గేట్లు ఎత్తివేత
- తరలివచ్చిన పర్యాటకులు.. కిక్కిరిసిన సాగర్ పరిసరాలు

నాగార్జునసాగర్/దోమలపెంట: సాగర్ ప్రాజెక్టు 26 రేడియల్ క్రస్ట్‌గేట్ల ద్వారా కృష్ణమ్మ పరవళ్లు కొనసాగుతున్నాయి. శ్రీశైలం జలాశయం నుంచి 3,36,708 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ వద్ద 16 గేట్లు 10 అడుగులు, 10 గేట్లు 5 అడుగులు ఎత్తి 26 గేట్ల గుండా స్పిల్‌వేదుగా 3,12,756 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. దీనికి అదనంగా విద్యుదుత్పాదనతో 29,029 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణానదిలోకి విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం గరిష్ట స్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.5050 టీఎంసీలు) కాగా,



నాగార్జునసాగర్ వద్ద పర్యాటకుల సందడి

ప్రస్తుతం నీటిమట్టం 588 అడుగులు (306.1010 టీఎంసీలు) ఉంది.

జనసంద్రమైన సాగర్..

కృష్ణమ్మ పరవళ్లను చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు జిల్లాల ప్రజలు శనివారం పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. సాగర్ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. కాగా, ఎగువ నుంచి 4 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నందున సాగర్‌లో లాంచీలను నిలిపివేశారు. అయితే, గతంలో 6 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు కూడా లాంచీలను నడిపారని, ఇప్పుడు ఎందుకు నిలిపారని పర్యాటకులు అధికారులను ప్రశ్నించారు.

తగ్గిన వరద

శ్రీశైలం ఆనకట్ట వద్ద శనివారం ఉదయం 10 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయగా.. జూరాల, సుంకేసు ల నుంచి వరద బాగా తగ్గడంతో రాత్రి నాలుగు గే ట్లు మూసేశారు. ప్రియదర్శిని జూరాల ప్రాజె క్టుకు 1.90 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 20 గేట్లు ఎత్తి 1,40,840 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వా రా 26,908 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 17,916 క్యూసెక్కులు.. మొత్తం 1,85,664 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో శ్రీశైలం జలాశయానికి కొనసాగుతుంది.

అర్చకుల బదిలీలపై వెనకడుగు

- నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్న ప్రభుత్వం
- అధికారులు, ఉద్యోగుల బదిలీలతో సరి
- రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం మంది ఆలయ ఉద్యోగుల బదిలీ



సాక్షి, హైదరాబాద్: దేవాదాయ శాఖ అధీనంలోని ఆలయాల అర్చకులను బదిలీ చేసే ఆలోచనను ప్రభుత్వం తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. ప్రస్తుతానికి ఆలయ ఉద్యోగుల బదిలీలతోనే సరిపెట్టాలని నిర్ణయించింది. అర్చకులను బదిలీ చేసేందుకు వారి నుంచి ఆప్షన్లను సేకరిస్తున్న విషయాన్ని వివరిస్తూ ఇటీవల 'పూజారీ.. ఏదీ దారి' శీర్షికతో 'సాక్షి' ప్రత్యేక కథనాన్ని వెలువరించింది. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. అదే సమయంలో ముందుగా ఆప్షన్ పత్రాలు అందుకున్న భద్రాచలం దేవాలయ అర్చకులు ఇద్దరు హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. ప్రభుత్వ ఆలోచనను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర ఉన్నత స్థాయి వ్యక్తులను కలిసి.. ఈ ఆలోచనను విరమించుకునేలా సహకరించాలని కోరారు. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. అధికారులతో చర్చించిన అనంతరం ప్రభుత్వం అర్చకుల బదిలీలపై ఎట్టకేలకు వెనక్కు తగ్గింది. ప్రతి సంవత్సరం 20 శాతం మంది ఉద్యోగులు, అర్చకులను బదిలీ చేయాలన్నది ప్రతిపాదన. ప్రస్తుతానికి అధికారుల బదిలీలతో సరిపెట్టింది. రెండు సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అధికారుల్లో 40 శాతం మందిని బదిలీ చేస్తూ ఇటీవల దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకేసారి ఇంతపెద్ద మొత్తంలో దేవాదాయ శాఖ అధికారులను బదిలీ చేయటం ఇదే తొలిసారి కావటం విశేషం. కాగా, అర్చకుల బదిలీలకు సంబంధించి ప్రస్తుతం హైకోర్టులో కేసు కొనసాగుతోంది. త్వరలో కోర్టులో కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంది. అందులో ప్రభుత్వ ఆలోచనను వెల్లడించాల్సి ఉంది.

15 నుంచి శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 14న అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఉత్సవాల్లో 15న పవిత్రాల ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం తొమ్మిది నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. కాగా, పవిత్రోత్సవాల్లో 14న అంకురార్పణ కారణంగా సహస్ర దీపాలంకరణ సేవను టీటీడీ రద్దు చేసింది.15న తిరుప్పావడతో పాటు 15 నుంచి 17వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలు రద్దుకానున్నాయి.

ఫైలేరియారహిత రాష్ట్రమే లక్ష్యం

- ఆ రెండు జిల్లాల్లో ఫైలేరియా నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం
- సంగారెడ్డి, మహబూబాబాద్‌లో ఐవర్‌మెక్టిన్, డీఈసీ మాత్రల పంపిణీ
- మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణను ఫైలేరియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. రాష్ట్రం నుంచి ఫైలేరియాను పారదోలేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని, అందులోభాగంగా ప్రస్తుతం సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారం ఢిల్లీ నుంచి కేంద్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆయుష్ శాఖల మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన వర్చువల్ సమావేశంలో మంత్రి రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫైలేరియా, నులిపురుగుల నివారణకు చేపడుతున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు. మహబూబాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఫైలేరియా, నులిపురుగుల కేసులు అధికంగా ఉండటంతో 14 ఆరోగ్య కేంద్రాల పరిధిలో దాదాపు రెండు వేల మందికిపైగా సిబ్బందితో ఐవర్‌మెక్టిన్, డీఈసీ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

క్రీమీలేయర్ వద్దంటే.. కటాఫ్ మార్కుల విధానం తేవాలి

- మీడియాతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ



సాక్షి, న్యూఢిల్లీ: క్రీమీలేయర్ వద్దనే దళిత నాయకులు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ సూచించారు. దళితుల్లో కూడా సంపన్న వర్గాల వారు ఉన్నారని.. వారే రాజకీయంగా, ఆర్థి కంగా ఎదిగారని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షురాలు మాయావతి, లోక్‌జనశక్తి పార్టీ అధినేత రామ్‌విలాస్ పాశ్వాన్‌లు రాజకీయంగా ఎదగడమే కాక, పార్లమెంట్‌ను కబ్జా చేశారని ధ్వజ మెత్తారు. వీరంతా కలిసి క్రీమీలేయర్‌ను అడ్డుకునేందుకు పోరాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఢిల్లీలో శనివారం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. దళితుల్లో సంపన్నవర్గాల వారు వారి కంటే కిందిస్థాయిలో ఉన్న వారిని ఆదరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఫలాలు వారే పొందుతున్నారని మండిప డ్డారు. క్రీమీలేయర్ ఎత్తివేయాలని వంద మంది దళిత ఎంపీలు ప్రధానిని కలవడం, వ్యతిరేకించడం దుర్మార్గమన్నారు. ఇలా క్రీమీలేయర్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని, క్రీమీలేయర్ కావాలని కోరే దళితులను వేరుచేయాలని సూచించారు. వీరికీ వారికి మధ్య కటాఫ్ మార్కులు లాంటి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోదీకి కృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర సహకారం ఉండబట్టే సుప్రీంలో వర్గీకరణపై తీర్పు వచ్చిందని కొందరు చేస్తున్న వ్యాఖ్యల్ని ఖండించారు. ఇప్పుడు వచ్చిన సుప్రీం తీర్పు ప్రధాన మంత్రి మోదీది అయితే.. 2004లో ఇచ్చిన తీర్పు సోనియా గాంధీ, మన్మోహన్ తీర్పు అనుకోవాలా అంటూ ప్రశ్నించారు. వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎవరైనా సుప్రీంను ఆశ్రయించొచ్చని, న్యాయస్థానాలను ఆశ్రయించొద్దని చెప్పడానికి నేనెవర్ని అంటూ ప్రశ్నించారు.

'న్యూయార్క్ సెంట్రల్ పార్క్' హైదరాబాద్‌లో



- రాజీవ్ పార్క్ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం
- సందర్శకులు సిటీ వ్యూ చూసేందుకు ఎత్తైన అబ్జర్వేటరీ డెక్ కూడా..
- స్థల సమీకరణకు అధికారుల కసరత్తు షురూ
- బిలియనీర్ల గృహాలకు 4,100 ఎకరాలు కేటాయింపు
- పార్క్ చుట్టూ అత్యాధునిక నివాస, వాణిజ్య సముదాయాలు
- 'రీ ఇమేజింగ్ హైదరాబాద్'లో బిల్డర్లతో భేటీలో సీఎం వెల్లడి!

న్యూయార్క్ సెంట్రల్ పార్క్ ఇలా..

న్యూయార్క్‌లోని మాన్‌హట్టన్‌లో 843 ఎకరాల్లో సెంట్రల్ పార్క్ ఉంది. అమెరికాలో తొలి ల్యాండ్‌స్కేప్ పార్క్ ఇదే. 2016 అంచనాల ప్రకారం ఏటా సుమారు 4.2 కోట్ల మంది పర్యాటకులు ఈ పార్క్‌ను సందర్శి స్తున్నారు. ఇందులో సినిమా షూటింగ్ స్పాట్లు, అభయారణ్యం, థియేటర్, ఫుడ్ జోన్స్, జూ, కిడ్స్ ప్లే ఏరియా వంటి వినోద కేంద్రాలు ఉన్నాయి. సైక్లింగ్, వాక్‌వేలు, ఇతరత్రా క్రీడా సౌకర్యాలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. సంస్కృతీ సంప్రదాయాలు, చరిత్రను తెలియజేప్పే విభిన్న ఆకృతులతో మాన్యుమెంట్స్ ఉన్నాయి.



సాక్షి, హైదరాబాద్

భాగ్యనగరంలో 'రాజీవ్ పార్క్' ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. పట్టణ ఉద్యానవనంగా పిలిచే న్యూయార్క్ సెంట్రల్ పార్క్ తరహాలో రాజీవ్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ఆయన సంకల్పించారు. దీంతో అనువైన ప్రాంతం, స్థల సమీకరణ కోసం అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. పశ్చిమ హైదరాబాద్‌లో కొలువుదీరనున్న రాజీవ్ పార్క్‌లో సందర్శకులు సిటీ వ్యూ చూసేందుకు వీలుగా ఎత్తయిన అబ్జర్వేటరీ డెక్ కూడా ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. రీ ఇమేజినింగ్ హైదరాబాద్ పేరిట ఇటీవల ఓ హోటల్‌లో సీఎం రేవంత్ నిర్వహించిన సమావేశంలో పలువురు బిల్డర్లతో ఈ అంశాన్ని వెల్లడించినట్లు తెలిసింది.

బిలియనీర్ల కోసం 4,100 ఎకరాలు

➤ రాజీవ్ పార్క్ చుట్టూ బిలియనీర్లు, అల్ట్రా లగ్జరీ ప్రముఖుల నివాస, వాణిజ్య సముదాయాల కోసం 4,100 ఎకరాలను అభివృద్ధి చేయాలని సీఎం నిర్ణయించారు. సాధారణంగా హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ (హెచ్ఎన్ఐ), ప్రవాసులు, బహుళజాతి సంస్థల అధినేతలు, సెలబ్రిటీలు ఎక్కువగా ఉబర్ లగ్జరీ నివాస సముదాయాల్లో ఉండేందుకు ఇష్టపడతారు. ఈ తరహా భవనాల్లో విశాలమైన లాంజ్‌లు, ఇంట్లోనే జిమ్, స్పా, సెలూన్, కట్టుదిట్టమైన భద్రత, ప్రైవేట్ ఔట్‌డోర్ స్పేస్, ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్స్ వంటి అంతర్జాతీయ స్థాయి ఆధునిక వసతులుంటాయి. ప్రభుత్వం తలపెట్టిన రాజీవ్ పార్క్ కార్యరూపంలోకి వస్తే ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉంటాయని స్థిరాస్తి నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సంపన్న వర్గాలు ఎక్కువగా ఈ తరహా ప్రాంతాల్లో నివసించేందుకు ఆసక్తి చూపిస్తుండటంతో విలాసవంతమైన గృహాలు, ఆఫీసు భవనాలు వెలుస్తాయని చెబుతున్నారు.

➤ ఎత్తయిన ప్రదేశం నుంచి సిటీ వ్యూ, సుదూర ప్రాంతాలను చూసేందుకు వీలుగా ఉండే ప్లాట్‌ఫామ్‌ను అబ్జర్వేటరీ డెస్క్ అంటారు. సాధారణంగా హైరైజ్ నివాస, వాణిజ్య సముదాయాలలో ఈ తరహా డెక్‌లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. కనుచూపు మేరలో సిటీ వ్యూ కనిపిస్తూ, ధారాళమైన గాలి, వెలుతురుతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. అబ్జర్వేటరీ డెక్‌లు షాంఘై, దుబాయ్, మలేషియా, టోక్యో వంటి దేశాలలో ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అబ్జర్వేటరీ డెక్ చైనాలోని షాంఘై టవర్‌లో ఉంది. 632 మీటర్ల (2,073 అడుగులు) ఎత్తులో ఉన్న ఈ భవనంలో మొత్తం 128 అంతస్తులుంటాయి. 118వ అంతస్తులో అంటే 562 మీటర్ల (1,841 అడుగులు) ఎత్తులో అబ్జర్వేటరీ డెక్ ఉంది.


చైనాలో అర కిలోమీటర్‌కన్నా ఎత్తైన అబ్జర్వేటరీ డెక్



కొత్త అల్లుడికి 'శత' పిండి వంటల భోజనం

ఆషాఢ మాసం పూర్తయి శ్రావణ మాసం రానేవచ్చింది.. ఎక్కడ చూసినా కొత్త అల్లుళ్ల సందడే సందడి. అల్లుడికి మర్యాదలు చేయడంలో గోదారోళ్ల (గోదావరి జిల్లాలు) తర్వాతే ఎవరైనా అంటారు పెద్దలు. ఈ నానుడికి అద్దం పట్టేలా కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన ఉద్దగిరి వెంకట రామారావు, రమణి దంపతులు కొత్త అల్లుడికి శనివారం 'శత' పిండి వంటల భోజనం స్వయంగా వడ్డించి తమ ప్రేమను చాటుకు న్నా రు. అత్తారింట్లో తమ కుమారుడికి లభించిన మర్యాదలను చూసి కాకినాడకు చెందిన బాదం సతీష్, కుమారి దంపతులు మురిసిపోయారు. – కిర్లంపూడి

మహావృక్షం స్థలం మారింది



ఎందరికో ప్రాణవాయువును ప్రసాదిస్తున్న రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన భారీ రావి చెట్టు స్థలం మారింది. ఇదేంటి మనం ఇల్లు మారినట్లు రావి చెట్టు స్థలం మారిందా అనుకుంటున్నారా..! అనువు మారింది.. అదెలాగో చూద్దాం రండి.. ప్రకాశం జిల్లా ఒంగోలులోని చుండూరి పెట్రోలు బంకు ఆవరణలో బూచేపల్లి నాగలక్ష్మి స్థలంలో రావిచెట్టు ఉంది. అది రెండు శతాబ్దాలుగా స్థానికులకు ఆక్సిజన్ ఇస్తోంది. ఇప్పుడు ఆ స్థలం అవసరాల నిమిత్తం ఆ చెట్టును తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వృథా సుధ సంస్థ దృష్టికి వెళ్లింది. వెంటనే ఆ సంస్థ ప్రతినిధి అశోక్ స్పందించి ఈ చెట్టును కాపాడాలని హైదరాబాద్‌లోని తమ సంస్థ నిర్వాహకులతో మాట్లాడారు. వారి సూచన మేరకు శనివారం తొలగించిన ఈ చెట్టును చీమకుర్తిలో ఆదివారం తిరిగి నాటేలా చర్యలు చేపట్టారు. ఈ మహావృక్షాన్ని స్థలం మార్చి మరీ బతికించేందుకు వారు చేస్తున్న కృషిని ప్రకృతి ప్రేమికులు ప్రశంసిస్తున్నారు. – ఒంగోలు



సిరిసిల్ల బస్టాండ్‌లో కాకుల హల్‌చల్

మగవారిపైనే దాడిచేయడంతో విస్తుపోయిన జనం

సిరిసిల్ల టౌన్: రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో శనివారం రెండు కాకులు హల్‌చల్ చేశాయి. పాతబస్టాండులోని వేపచెట్టుపై ఉండే కాకులు మధ్యాహ్నం సమయంలో అటువైపు వస్తున్న పురుషులపై మాత్రమే దాడి చేశాయి. నాలుగైదు గంటల పాటు కేవలం మగవారి తలలపై తన్నుతూ దాడి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. చివరికి స్థానికులు ఈ తతంగాన్ని పరిశీలించగా చెట్టుపై గూడులో కాకి పిల్లల్ని పెట్టినట్లు తెలిసింది. శత్రువులు రాకుండా చూడటంలో భాగంగానే ఇలా చేసినట్లు స్థానికులు భావిస్తున్నారు. అయితే ఈ విషయం స్థానికంగా చర్చకు దారితీసింది.




రొయ్యల వాహనం చుట్టూ గుమిగూడిన స్థానికులు

రొయ్యల వాహనం బోల్తా

ఎత్తుకెళ్లిన స్థానికులు, వాహనదారులు

కోదాడ రూరల్: హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలో రొయ్యల లోడుతో వెళుతున్న మినీ డీసీఎం వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడింది. శనివారం రాత్రి దోరకుంట గ్రామంలోని చెరువు సమీపంలో వ్యాన్ బోల్తాపడగా రొయ్యలు జాతీయ రహదారిపై చెల్లాచెదురుగా పడ్డాయి. దీంతో స్థానికులతో పాటు హైవేపై వెళ్తున్న వాహనదారులు ఎగబడి రొయ్యలను ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మిగిలిన రొయ్యలను వేరే వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. కోదాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'గోల్డెన్ అవర్'ను మరవద్దు



- డబ్బు పోగొట్టుకున్న గంటల వ్యవధిలో ఫిర్యాదుతో మేలు
- సైబర్ బాధితులకు పోలీసుల సూచన
- రూ.కోట్ల రికవరీలో ఇదే కీలకమంటున్న అధికారులు
- సీఎఫ్‌సీఎఫ్ఆర్ఎంఎస్ పోర్టల్ వినియోగంతో డబ్బు సురక్షితంగా వెనక్కి
- ఓ కేసులో 12 నిమిషాల్లో రూ.కోటి కాపాడిన ఖాకీలు

➜ నాచారంలో ఉండే హర్ష అనే వ్యక్తి ఈ ఏడాది ఏప్రిల్ 27న సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు భయపడి మూడు దఫాల్లో రూ.కోటి 10 లక్షలు వారు చెప్పిన బ్యాంకు ఖాతాలకు పంపారు. తాను మోసపోయినట్టు గ్రహించిన వెంటనే సైబర్ క్రైం హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు సీఎఫ్‌సీఎఫ్ఆర్ఎంఎస్ (సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టం) పోర్టల్‌లో వివరాలు అప్‌డేట్ చేశారు. కేవలం 12 నిమిషాల వ్యవధిలోనే రూ.కోటిని హోల్డ్ చేశారు. పెద్దమొత్తంలో డబ్బులు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా ఆపగలిగారు.

➜ ఈ ఏడాది మే 14న 'మేం మహారాష్ట్ర పోలీస్ శాఖ నుంచి మాట్లాడుతున్నాం .. మీపై పెద్ద మనీలాండరింగ్ కేసు నమోదైంది. వెంటనే మేం చెప్పినట్టు డబ్బులు పంపకపోతే మీపై కేసు నమోదు చేస్తాం..''అని సైబరాబాద్‌లోని ఓ మహిళకు సైబర్ నేరగాడు ఫోన్‌కాల్ చేసి బెదిరించాడు. భయంతో వణికిపోయిన సదరు బాధితురాలు రూ.60 లక్షలు నేరగాళ్ల ఖాతాలో జమ చేసింది. తర్వాత తాను మోసపోయినట్టు గ్రహించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930కు కాల్ చేసింది. క్షణాల్లోనే స్పందించిన టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది బాధితురాలు పోగొట్టుకున్న రూ.60 లక్షలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా కేవలం గంట వ్యవధిలోనే కాపాడటం జరిగింది.

– సాక్షి, హైదరాబాద్

''గోల్డెన్ అవర్..''సాధారణంగా ఈ పదం వైద్యం విషయంలో ఎక్కువగా వింటుంటాం. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటలో రోగికి అందే చికిత్స అనేది వారి ప్రాణాన్ని కాపాడడంలో కీలకం. అదే మాదిరిగా సైబర్‌నేరం జరిగిన తర్వాత కూడా వెనువెంటనే పోలీస్ దృష్టికి తీసుకెళ్లడం వల్ల సొమ్ము సైబర్ నేరగాళ్లకు చేరకుండా కాపాడవచ్చని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు చెబుతున్నారు. డబ్బు పోగొట్టుకున్న తర్వాత వెనువెంటనే సైబర్ క్రైం పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వడంతో తగిన పరిష్కారం దక్కుతుందని వారు సూచిస్తున్నారు. అదేవిధంగా సైబర్ క్రైం పోర్టల్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చని చెబుతున్నారు.

సీఎఫ్‌సీఎఫ్ఆర్ఎంఎస్ అంటే?

➤ సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టంనే సీఎఫ్‌సీఎఫ్ఆర్ఎంఎస్‌గా చెబుతారు. ఇందులో పోలీసులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరోల సిబ్బంది, బ్యాంకులు, ఆర్‌బీఐ, పేమెంట్ వాలెట్లు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తదితర వ్యవస్థలన్నింటికీ ఒక ఉమ్మడి వేదికగా ఈ పోర్టల్ పనిచేస్తుంది. 1930 టోల్ ఫ్రీ నంబర్ నుంచి లేదా సైబర్ క్రైం పోర్టల్‌కు బాధితులు డబ్బు పోగొట్టుకున్నట్టు సమాచారం ఇవ్వగానే ఆ సమాచారాన్ని బ్యాంకు ఖాతా వివరాలు, సమయం, ట్రాన్సాక్షన్ చేసిన విధానం (ఆన్‌లైన్ బ్యాంకింగ్ లేదా క్రెడిట్‌కార్డు లేదా డెబిట్‌కార్డు ద్వారా) ఏ ఖాతా నంబర్‌కు డబ్బులు బదిలీ చేశారు..? ఏ సమయంలో చేశారు..? అన్నీ నమోదు చేయగానే సంబంధిత బ్యాంకు వాళ్లకు ఆ వివరాలు వెళతాయి. వెంటనే ఆ డబ్బు అనుమానాస్పద లావాదేవీ కింద గుర్తించి డబ్బులు హోల్డ్ చేస్తారు.



కంగారు వద్దు..


1930కు డయల్ చేయండి

సైబర్ నేరగాళ్ల చేతిలో వివిధ రూపాల్లో మోసపోతున్న బాధితులు తమ బ్యాంకు ఖాతాల్లోంచి డబ్బులు కట్ కాగానే ఎంతో కంగారు పడుతుంటారు. ఈ కంగారులో వారు వెంటనే బ్యాంకులకు పరుగెత్తుతున్నారు. బ్యాంకు అధికారులు ఈ విషయం పోలీసులకు చెప్పాలనడంతో అక్కడి నుంచి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళుతున్నారు. అక్కడ పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వడం.. పోగొట్టుకున్న డబ్బు మొత్తాన్ని బట్టి ఆ కేసు ఎవరి పరిధిలోకి వస్తుందన్న వివరాలు సేకరించేటప్పటికే ఎంతో సమయం వృథా అవుతోంది. సైబర్ నేరగాళ్ల గురి చూసి మరీ సెలవులు, వారాంతాల్లోనే ఎక్కువ కొల్లగొడుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో అయితే విషయం పోలీసుల వరకు వెళ్లేందుకు చాలా సమయం పడుతుంది. కానీ, ఇన్ని ప్రయాసలు, అనవసర కంగారు పక్కన పెట్టి.. వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ఉత్తమమని సైబర్‌సెక్యూరిటీ బ్యూరో అధికారులు సూచిస్తున్నారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండే సిబ్బంది.. వెనువెంటనేడబ్బును కాపాడేందుకు చర్యలు తీసుకుంటారని వారు చెబుతున్నారు. అదేవిధంగా కొన్ని సార్లు నంబర్ వెంటనే కలవకపోతే నేరుగా సైబర్ క్రైం పోర్టల్ https://cybercrime.gov.inలోనూ ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయడంతోనూ ఫలితం ఉంటుందని పేర్కొంటున్నారు.

ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే.. అంత ఫలితం

సైబర్ నేరగాళ్ల బారినపడకుండా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ మోసపోయినట్టు గుర్తిస్తే.. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలి. లేదా సైబర్ క్రైం పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. వెంటనే సమాచారమివ్వడం వల్ల డబ్బులు బ్యాంకులోనే ఫ్రీజ్ చేయవచ్చు. దీని వల్ల బాధితులు పోగొట్టుకున్న డబ్బును కాపాడేందుకు అవకాశాలు ఎక్కువ ఉంటాయి. వెనువెంటనే సమాచారం ఇచ్చిన బాధితుల సొమ్మును చాలా వరకు టీజీసీఎస్‌బీ కాపాడింది. – శిఖాగోయెల్, డైరెక్టర్, టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

టుడేస్ గ్రాఫిక్..



- ఈ సర్వేలో పాల్గొన్నవారిలో పలువురు తమ వద్ద రెండు మూడు రకాల పెంపుడు జంతువులు ఉన్నాయని చెప్పడం వల్ల మొత్తం సంఖ్య 100% దాటుతోంది.

యూట్యూబ్‌లో నెమలికూర వంటకం

వైరల్ కావడంతో తొలగించిన యూట్యూబర్



తంగళ్లపల్లి (సిరిసిల్ల): జాతీయ పక్షిని చంపడం చట్టరీత్యా నేరం. అయితే ఓ యూట్యూబర్ ఏకంగా 'ట్రెడిషినల్ పికాక్ కర్రీ రెసిపీ' అంటూ తన యూట్యూబ్ చానల్‌లో పోస్టు చేశాడు. దీంతో ఇది వైరల్‌గా మారింది. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కోడం ప్రణయ్‌కుమార్ అనే వ్యక్తి కొన్నాళ్లుగా శ్రీటీవీ అనే యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్నాడు. అయితే శనివారం తన యూట్యూబ్ చానల్‌లో 'నెమలి కూర సంప్రదాయ పద్ధతిలో ఎలా వండాలి' అంటూ పెట్టిన వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన వారందరూ విస్తుపోయారు. అంతేకాకుండా అడవిపంది కూర వండటం గురించిన వీడియో కూడా సదరు యూట్యూబ్ చానల్‌లో దర్శనమివ్వడం గమనార్హం. పోలీసులు, అటవీశాఖ అధికారులు ఈ వీడియోపై నిజానిజాలు తెలుసుకొని సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

రూ.60 లక్షల విలువైన ఎఫెడ్రిన్ స్వాధీనం

సాక్షి, హైదరాబాద్: విదేశాలకు కొరియర్ పేరుతో గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ ఎగుమతి చేస్తున్న ఇద్దరిని డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్) హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని ఓ కొరియర్ సెంటర్ నుంచి న్యూజిలాండ్‌కు ఎఫెడ్రిన్‌ను పంపేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్లు డీఆర్ఐ అధికారులకు విశ్వసనీయ సమాచారం వచ్చింది. ఈ మేరకు సోదాలు నిర్వహించగా రెండు ప్యాకెట్లలో ఉంచిన మూడు కిలోల ఎఫెడ్రిన్ పట్టుబడినట్లు డీఆర్ఐ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన మత్తుపదార్థాల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.60 లక్షలు ఉంటుందని చెప్పారు.

డార్క్ వెబ్‌లో హెరాయిన్ ఆర్డర్.. స్పీడ్ పోస్ట్‌లో డెలివరీ!

- అస్సాం నుంచి ఖమ్మంకు తెప్పించుకున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
- పసిగట్టిన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టెక్నికల్ వింగ్
- డెలివరీ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు



ఖమ్మంలో స్వాధీనం చేసుకున్న స్పీడ్ పోస్ట్ కవర్, అందులో బుక్‌కు అంటించిన టేప్, ఆ టేప్ కింద ప్యాకెట్‌లో హెరాయిన్

ఖమ్మం క్రైం: సాధారణంగా మానవ కొరియర్ల ద్వారా డ్రగ్స్ సరఫరా జరుగుతుంటుందన్న విషయం తెలిసిందే. కానీ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణా, సరఫరాపై ప్రభుత్వం, పోలీసులు ఉక్కుపాదం మోపుతుండటంతో డ్రగ్స్ బానిసలు కొత్తదారులను ఆశ్రయిస్తున్నారు. తాజాగా ఓ యువకుడు డార్క్ వెబ్‌లో ఆర్డర్ పెట్టి స్పీడ్ పోస్ట్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకున్న ఉదంతం ఖమ్మంలో వెలుగుచూసింది.

అస్సాం నుంచి: ఖమ్మం టూటౌన్ ప్రాంతానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మత్తుపదార్థాలకు అలవాటు పడ్డాడు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న అతను అక్కడ పోలీసు నిఘా ఎక్కువగా ఉండటంతో ఖమ్మంకు తెప్పించుకుంటే ఎవరికీ అనుమానం రాదని భావించాడు. ఇందుకోసం హ్యాకర్లు, మాఫియా, విమెన్ ట్రాఫికింగ్, ఆయుధాల స్మగ్లింగ్ చేసేవారు ఉపయోగించే డార్క్ వెబ్ (తమ గుర్తింపు, జాడను ఇతరులకు తెలియనివ్వకుండా ఇంటర్నెట్‌లోని హిడెన్ వెబ్‌సైట్లను ఉపయోగించేందుకు అవకాశం కల్పిస్తుంది) ఎంచుకున్నట్లు సమాచారం. ఆపై తన క్రెడిట్ కార్డు, ఇతర యాప్‌లు వాడకుండా క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేసి హెరాయిన్‌ను అస్సాంలోని సిల్చుకురి నుంచి బుక్ చేసుకున్నాడు.

యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నిఘాతో..: డ్రగ్స్ ఆన్‌లైన్‌లో విక్రయిస్తుండగా కొందరు తెప్పించుకుంటున్నారనే అనుమానంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు చెందిన సాంకేతిక బృందం కొన్నాళ్లుగా నిఘా వేసింది. ఇందులో భాగంగా గత నెల 31న ఖమ్మం యువకుడు డ్రగ్స్ బుక్ చేసుకున్నట్లు పసిగట్టింది. స్పీడ్ పోస్ట్ పార్సిల్ నంబర్‌ను హెరాయిన్ సరఫరాదారు ఖమ్మం యువకుడికి పంపడంతో అస్సాంలో పార్సిల్ మొదలైనప్పటి నుంచి నిఘా వేసింది. ఈ నెల 8న ఖమ్మం చేరుకున్న పార్సిల్‌ను 9న ఆ యువకుడికి డెలివరీ చేస్తుండగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులతోపాటు ఖమ్మం టూటౌన్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ పార్సిల్‌లో మ్యాగజైన్ మాత్రమే ఉండటంతో తొలుత యువకుడు బుకాయించాడు. అనంతరం అధికారులు మ్యాగజైన్‌లోని ఒక్కో పేజీని పరిశీలిస్తుండగా మధ్యలో ఓ కాగితానికి టేప్ వేసి ప్లాస్టిక్ కవర్‌లో ఉంచిన 2 గ్రాముల హెరాయిన్ బయటపడింది. దీంతో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకొని యువకుడిని అదుపులోకి తీసుకున్న అధికారులు.. దాన్ని సరఫరా చేసిందెవరు? రాష్ట్రంలో ఇంకా ఎవరెవరు తెప్పించుకున్నారనే కోణంలో ప్రశ్నించారు. యువకుడి కెరీర్ దృష్ట్యా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తుపదార్థాల విక్రయం జరిగినట్లు తెలిస్తే 87126 71111 లేదా 1908 నంబర్లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు.

15న ఎస్ఎస్ఎల్‌వీ డీ-3 ప్రయోగం

నింగిలోకి ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్



సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి ఈ నెల 15న ఉదయం 9.17 గంటలకు స్మాల్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ డీ3) ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకుగాను షార్ కేంద్రంలో మొదటి ప్రయోగ వేదికపై రాకెట్ అనుసంధాన పనులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా 175.5 కేజీల బరువు కలిగిన భూ పరిశీలన ఉపగ్రహం (ఈవోఎస్–08) ఉపగ్రహాన్ని భూమికి 475 కి.మీ ఎత్తులోని లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ఉపగ్రహం ఏడాది మాత్రమే సేవలు అందిస్తుందని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఎస్ఎస్ఎల్‌వీ డీ3 రాకెట్ సిరీస్‌లో ఇది మూడో ప్రయోగం కావడం విశేషం.

ఉపగ్రహంతో ఉపయోగాలివీ..

- ఈవోఎస్–08 ఉపగ్రహంలో ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్, గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్–రిఫ్లెక్టోమెట్రీ, ఎస్ఐసీ యూవీ డోసీమీటర్ అనే 3 రకాల పేలోడ్స్‌ను అమర్చి పంపుతున్నారు. భూపరిశీలనలో ఈ ఉపగ్రహం ఎనిమిదవది.
- ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ అనే పేలోడ్ ద్వారా ఆధారిత నిఘా, విపత్తుల పర్యవేక్షణ, పర్యావరణ పర్యవేక్షణ, అగ్ని వంటి అనువర్తనాల కోసం పగలు రాత్రి రెండింటిలోనూ మిడ్–వేవ్, లాంగ్–వేవ్ బ్యాండ్‌ల సహాయంతో ఛాయాచిత్రాలను అందిస్తుందని ఇస్రో తెలిపింది.
- గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్–రిఫ్లెక్టోమెట్రీ పేలోడ్‌తో అగ్నిపర్వత కార్యకలాపాల పరిశీలన, పారిశ్రామిక, పవర్ ప్లాంట్ విపత్తు పర్యవేక్షణ, సముద్ర ఉపరితల గాలి విశ్లేషణ, నేల తేమ అంచనా, హిమాలయాల్లో క్రియో స్పియర్ అధ్యయనాలు, వరదలను ముందుగా గుర్తించడం, లోతట్టు జలాలను గుర్తించడం కోసం అధ్యయనం చేస్తారు.
- ఎస్ఐసీ యూవీ డోసీమీటర్ పేలోడ్ ద్వారా గగన్‌యాన్ మిషన్‌లోని క్రూ మాడ్యూల్ వీక్షణ రిపోర్ట్ వద్ద యూవీ కిరణాన్ని పర్యవేక్షిస్తుంది. గామా రేడియేషన్ కోసం అధిక మోతాదు అలారం సెన్సార్‌గా పనిచేస్తుంది. ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించాలనే దానిపై సమీక్ష నిర్వహించినట్లుగా సమాచారం. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఢిల్లీలో వున్నారని ఆయన అక్కడి నుంచి వచ్చాక బుధవారం ప్రయోగ తేదీని అధికారికంగా ప్రకటిస్తారని షార్ వర్గాలు తెలిపాయి.

క్రయోజనిక్ ఇంజన్ ట్రయల్ రన్ విజయవంతం

సాక్షి, చెన్నై: తిరునల్వేలి జిల్లా మహేంద్రగిరిలోని ఇస్రో కేంద్రంలో క్రయోజనిక్ రాకెట్ ఇంజన్ ట్రయల్ రన్ శనివారం విజయవంతమైంది. ఇస్రో శాటిలైట్ ప్రయోగాలకు క్రయోజనిక్, వికాశ్, పీఎస్4 వంటి ఇంజన్లను మహేంద్రగిరిలో తయారు చేస్తున్నారు. గగన్‌యాన్ కోసం సీఈ20 క్రయోజనిక్ ఇంజన్ ఇక్కడ సిద్ధమవుతోంది. దీని ట్రయల్ రన్ శనివారం నిర్వహించారు. మహేంద్రగిరి ఇస్రో డైరెక్టర్ భాగ్యరాజ్ ఈ ట్రయల్ రన్‌ను పరిశీలించగా, తిరువనంతపురం నుంచి శాస్త్రవేత్త నారాయణన్, గగన్‌యాన్ డైరెక్టర్ మోహన్ వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు.

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G., Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.